ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
2-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 245 పేజీలు: 10+4 వెల: 6.50

అమెరికా అధ్యక్ష ఎన్నికలకు 'మహా మంగళ'వారం

5లో

రూ.2 కోట్లకు సర్పంచ్ కుర్చీ వేలం!

## రేపటి నుంచి 13 దాకా స్కూళ్లకు సెలవులు

### ఉత్తర్వులు జారీ

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని దసరా సెలవుల తేదీలను ఒక రోజుకు ముందుకు మార్చారు. తొలుత అక్టోబరు 4 నుంచి 13 వరకు సెలవులను ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్థనలు రాగా ఈ సెలవులను అక్టోబరు 3 నుంచి 13 వరకు మార్చారు. 14న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు.




## దసరాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** దసరాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. నగరాల నుంచి స్వగ్రామాలకు వచ్చి,వెళ్లే వారి కోసం ఏపీఎస్ ఆర్టీసీ అదనంగా 6100 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. హైదరాబాద్ బెంగుళూరు చెన్నై తదితర నగరాల నుంచి మన రాష్ట్రానికి వచ్చేవాళ్లు, రాష్ట్రంలో ఓ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లే వారి రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకుంది. పండుగకు వచ్చేవారి >>2


మంగళవారం మెట్ల మార్గంద్వారా తిరుమలకు బయలుదేరిన డి.సిఎం పవన్

## గట్టి భద్రత నడుమ.. కొండమెట్లెక్కుతూ అలసిన పవన్

### 'జై శ్రీరామ్'నినాదాలతో కొనసాగించిన నడక

**తిరుమల,అక్టోబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే దుమారంపై ప్రాయశ్చిత్తదీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దీక్ష విరమణకు తిరుమలకు చేరుకున్నారు. ఆయన పర్యటన ముందుగా ఖరారుకావడంతో అనుకున్న ప్రకారమే మంగళవారం సాయంత్రం తిరుపతి అలిపిరి వద్దకు చేరుకున్నారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో అభిమానులు, జనసేనపార్టీ నేతలు, కూటమి పార్టీల నేతలు,కార్యకర్తలు అభిమానుల నడుమ అలిపిరిపాదాల మండపంవద్ద పూజలు చేసి కొబ్బ >>2

# అర్హులకు పూర్తి సాయం

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రజలకు అందిన పరిహారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎక్స్(ట్విట్లరు)వేదికగా ఆయన తెలిపిన సమాచారంలో ఇప్పటివరకు అందిన సాయం, లబ్ధిదారుల సమస్యలు ఫిర్యాదులపై అధికారులు తమకు వివరించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వరద సహాయం అందించాల్సిన రూ.602 కోట్ల పరిహారంపంపిణీకి గాను రూ.588.59 కోట్లు లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేసాం. ఇందులో రైతులకు పంట నష్టపరిహారం కింద జరిపే చెల్లింపులు రూ.301 కోట్లు కాగా మిగిలిన మొత్తం ఇళ్లు, షాపులు మునిగి ఆస్తులు నష్టపోయిన వారికి పరిహారంగా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం బాధితుల అకౌంట్లకు నగదు డీబీటీ పద్ధతిలో అందించగా అందులో 97శాతం మంది లబ్ధిదారుల అకౌంట్లకు



### వరదసాయం ఇంకా అందని వారికి కూడా జమ చేస్తాం

### రైతులకు పంట పరిహారం కింద రూ.301 కోట్లు చెల్లింపులు: సిఎం చంద్రబాబు

పరిహారం జమ అయ్యిందని అధికారులు వివరించారు. అయితే 22,185 మంది లబ్ధిదారులకు సంబంధించి బ్యాంక్ అకౌంట్ల లోపాలు, సాంకేతిక సమస్యల కారణంగా నగదు జమ అవ్వలేదని అధికారులు వివరించారు. బ్యాంక్ అకౌంట్‌తో అధార్ లింక్ అవ్వకపోవడం ఆదార్ అకౌంట్ మ్యాచ్ అవ్వకపోవడం, అకౌంట్ యాక్టివ్ గాలేకపోవడం, అకౌంట్ క్లోజ్ అవ్వడం, అకౌంట్ తప్పుగా నమోదు అవ్వడం ఇతర >>2



2లో

## భగ్గుమన్న స్కూలు బస్సు

16 మంది విద్యార్థులు సహా 25 మంది సజీవదహనం, థాయలాండ్‌లో దుర్ఘటన



## ఇక కొత్త మద్యం విధానం

### దరఖాస్తుల స్వీకరణ ఆరంభం

గౌడ, శెట్టిబలిజ, ఈడిగ వంటి కులాలకు 336 దుకాణాలు రిజర్వు,

తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి అలిపిరి వరకు, బస్టాండు లీలామహల్ సర్కిల్, నంది సర్కిల్, విష్ణు నివాసం, శ్రీనివాసం ప్రాంతాల్లో మద్యం దుకాణాలు నిషిధం

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. రెండేళ్ల కాల పరిమితితో ఈ ఏడాది అక్టోబరు 12 నుంచి 2026 వరకు ఈ విధానం అమల్లో ఉంటుంది. మొత్తం 3396 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి మంగళవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.నేటి ఉదయం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించింది. ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చు. ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా పెట్టుకోవచ్చు. ఒక్కో దానికి రూ.2 లక్షలు చొప్పున నాన్ రిఫండబుల్ రుసుము చెల్లించాలి. డెబిట్ క్రెడిట్ కార్డుల ద్వారా లేదా బ్యాంకు చలానా ద్వారా దరఖాస్తు రుసుము చెల్లించాలి. డీడీ >>2

## 14 రాష్ట్రాలకు వరదసాయం

# రూ.5858.60 కోట్లు

ఎపికి రూ.1036 కోట్లు

తెలంగాణకు రూ.416.80కోట్లు

2లో

## ఏమతానికి చెందిన అక్రమ కట్టడమైనా తొలగించాల్సిందే!

### సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** రోడ్లు, జలాశయాలు, రైలు ట్రాక్‌లు ఆక్రమించిన ఏ మతసంబంధ కట్టడాలనైనా తొలగించాల్సిందేనని, ప్రజల సంరక్షణ మాత్రమే అత్యున్నత అంశమని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. నేరగాళ్ల ఇళ్లపై బుల్డోజర్ చర్యలను సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ బిఆర్‌గవాయి, జస్టిస్ కెవివిశ్వనాథన్ నేతృత్వంలోని బెంచ్ విచారించింది. భారత్ సెక్యులర్ దేశమని ఆక్రమణల తొలగింపు బుల్డోజర్‌తో చర్యలు మతాలతో సంబంధం లేకుండా అందరికీ ఒక్కటేనని వెల్లడించింది. యుపి, గుజరాత్,మధ్యప్రదేశ్ తరపున సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఏదైనా నేరంలో ఉండటమే వ్యక్తి ఇంటిపై బుల్డోజర్‌చర్యలు తీసుకోడానికి ఆధారమా అని బెంచ్‌ప్రశ్నించింది. దీనిపై మెహతా స్పందిస్తూ కచ్చితంగా కాదని, అత్యాచారం, ఉగ్రవాదం వంటి నేరాల్లో నిందితులయినా సంబంధంలేదని, ఒక్కరోజు ముందు నోటీసు జారీచేసి ఇంట గోడపై అంటించినా పరిగణనలోనికి తీసుకోమని ఇది ముందే జరిగి ఉంటేనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవర్గానికి సంబంధించిన కొన్ని ఘటనల ఆధారంగా న్యాయస్థానం మార్గదర్శకాలున్నాయని ఆందోళన కలుగుతున్నదని ఆయన అన్నారు. వెంటనే బెంచ్ స్పందిస్తూ మనది సెక్యులర్‌దేశం అని మామమార్గదర్శకాలు జాతిమతాలతో సంబంధంలేకుండా అందరికీ వర్తిస్తాయన్నారు. ఇక ఆక్రమణల విషయానికి వస్తే మేం ఇప్పటికే చెప్పాం. ఏదైనా మతసంబంధమైన నిర్మాణం రోడ్డు, ఫుట్‌పాత్, జలాశయం, రైలు పట్టాపై ఉంటే అది ప్రజలకు అడ్డంకి కాదా. అక్రమ నిర్మాణాల పరంగా అందరికీ ఒకటే చట్టం అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ఇక యూన్ విలేకరి సీనియర్ న్యాయవాది బృందా గ్రోవర్ ఇళ్ల లభనయతపైనా వాదనలు వినిపించారు. సొలిసిటర్‌జనరల్‌మెహతా అభ్యంతరం చెపుతూ ఈ అంశాన్ని అంతర్జాతీయకరణ చేయాల్సిన అవసరం లేదని, దేశ న్యాయస్థానాలకు తగినంత శక్తిసామర్థ్యాలున్నాయన్నారు. అంతర్జాతీయ ఏజెన్సీల జోక్యం అవసరం లేదన్నారు. పిటిషనర్ల తరపున న్యాయవాది సియుసింగ్ వాదిస్తూ బుల్డోజర్ చర్యలను నేరాలపై పోరాడేందుకు ఉపయోగించకూడదని అభ్యర్థించారు. పంచాయతీలకు, పురపాలక కార్పొరేషన్‌లకు విభిన్నమైన చట్టాలున్నాయని న్యాయస్థానం పేర్కొంది. వీటికి ఆన్‌లైన్ పోర్టల్స్ ఉండాలని నిర్ధారించింది. వాటిలో డిజిటైజ్‌చేసిన రికార్డులు అందుబాటులోకి తీసుకురావాలని సుప్రీం ఆదేశించింది.



## జెకె మూడో విడతలో 65.48% పోలింగ్

### ఓటింగ్‌లో అత్యధికంగా వాల్మీకి సమాజ్, గూర్ఖా ఓటర్లు

**శ్రీనగర్, అక్టోబరు 1:** జమ్ముకాశ్మీర్‌లో మూడో విడత జరిగిన 40 నియోజకవర్గాల పోలింగ్‌లో 65.48 శాతం ఓటింగ్ నమోదయినట్లు ఎన్నికల అధికారులుప్రకటించారు. అత్యధికంగా ఉధంపూర్‌జిల్లాలో నమోదు అయింది. ఈ జిల్లాలో సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్‌ముగిసే సమయానికి 72.91శాతం ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే అతి తక్కువగా బారాముల్లా జిల్లాలో 55.73 శాతం పోలింగ నమోదయింది. బండిపోర్‌జిల్లాలో 63.33 శాతం, బారాముల్లాలో 55.73శాతం, జమ్ములో 66.79శాతం, కతువాలో 70.53శాతం, కుప్వారాలో 62.76శాతం, సాంబాలో 72.41శాతం, ఉధంపూర్‌లో 72.91శాతం పోలింగ్ నమోదయినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రకటించారు. పదేళ్ల తర్వాత జమ్ముకాశ్మీర్‌ప్రజలకు రాష్ట్రంలో తమకు నచ్చిన నేతను ఎన్నుకునేందు అవకాశం వచ్చిందని రాజకీయ పార్టీలనేతలు పేర్కొన్నారు. మూడో విడత పోలింగ్‌లో 24 స్థానాలు శీతాకాల అసెంబ్లీజరిగే జమ్ము డివిజన్ లోనే జరిగాయి. మరో 16 స్థానాలు కాశ్మీర్‌ప్రాంతంలో ఉన్నాయి. ఈసారి ఎన్నికల్లోప్రత్యేకతలు కూడా ఉన్నాయి. పాకిస్తాన్‌నుంచి వలసవచ్చి స్థిరపడిన శరణార్థులు వాల్మీకి సమాజ్, గోర్ఖా కమ్యూనిటీకి చెందినో టర్లుకూడా భారీ సంఖ్యలో పోలింగ్‌లోపాల్గొన్నారు. పోలింగ్‌ప్రారంభించిన తొలివేళల్లోనే వీరంతా కేంద్రాలవద్ద బారులు తీరారు.

ఈ ఓటర్లు గతంలోజరిగిన బ్లాక్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, జిల్లా అభివృద్ధి మండలి ఎన్నికల్లో కూడా ఓటుహక్కు వినియోగించు కున్నారు. సుమారు 400 కంపెనీల పారామి లిటరీ దళాలు బందోబస్తు నిర్వహించాయి. లోక్ సభ ఎన్నికల్లో నమోదయిన ఓటింగ్‌శాతం కంటే మూడో విడత జరిగిన అసెంబ్లీ ఎన్నికల శాతం పెరిగినట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు.

## జమైకా అభివృద్ధికి భారత్ బాసట

### జమైకా ప్రధాని ఆండ్రూ హాల్నెస్‌తో ప్రధాని మోడీ భేటీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** జమైకా అభివృద్ధిలో భారత్ విశ్వసనీయ భాగస్వామిగా కొనసాగుతున్నదని అభివృద్ధి ప్రయాణంలో జమైకాకు తోడుగా నిలిచిందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. జమైకా ప్రధానమంత్రి ఆండ్రూ హాల్నెస్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ రెండుదేశాల ప్రజలమధ్య ప్రత్యక్ష సంబంధాలుండాలని ఆయన కోరారు. సుదీర్ఘకాలంగా జమైకా ప్రధాని హాల్నెస్ భారత్‌కు మంచి మిత్రుడని అనేక పర్యాయాలు కలిసామని భారత్‌తో సత్సంబంధాలను కొనసాగించేందుకు హాల్నెస్ ఎప్పుడూ చొరవచూపించారన్నారు. ద్వైపాక్షిక సంబందాలను మరింతగా బలోపేతంచేసుకనేందుకు రెండుదేశాలు సమిష్టి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలే పునాదులుగా రెండుదేశాలమధ్య సంబంధాలు పెంపొందినట్లు తెలిపారు. సంస్కృతి, క్రికెట్, కామన్‌వెల్త్, కారికామ్ అంటే కరీబియన్ కమ్యూనిటీ నాలుగు సీల అధారంగా జరిగాయని అన్నారు. జమైకా, భారత్‌లలో ద్వైపాక్షిక వాణిజ్యంకూడా పెరుగుతున్నదన్నారు. జమైకాలో భారత్ ఐటిఇసి, ఐసిసిఆర్ ఉపకారవేతనాలతో వృత్తినైపుణ్యం పెంపొందించేందుకు కృషిచేసిందన్నారు. విభిన్నరంగాల్లో పరస్పరసహకారంపై ఇరువురునేతలు చర్చలుజరిపారు. ఇక డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా, చిన్నతరహా పరిశ్రమలు, బయో ఇంధనం, ఇన్నొవేషన్, విద్య, వ్యవసాయ రంగాల్లో రెండుదేశాలమధ్య అవగాహన కుదిరింది. జమైకా మిలిటరీకి శిక్షణ ఇచ్చేందుకు భారత్ అంగీకరించింది. నేరాల కట్టడి, డ్రగ్ ట్రాఫికింగ్, ఉగ్రవాదంపై రెండుదేశాలు సంయుక్త కార్యాచరణ అమలుచేస్తాయన్నారు. జమైకాలో ఉన్న 70వేలమంది ప్రజలు ఇపుడు ఆదేశాన్ని తమ సొంత ఇల్లులా భావిస్తున్నారన్నారు. ప్రవాస భారతీయులపట్ల జమైకాప్రధాని చేపట్టిన చర్యలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జమైకా దేశంలోకూడా భారతీయ సంస్కృతి ప్రతిబింబిస్తోందని, యోగా, బాలివుడ్, జానపద సంగీతం వంటివి అమలులో ఉన్నాయని, అలాగే జమైకా రెగ్గే, నృత్య విభాగాలు కూడా భారత్‌లో ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు రావాలన్న భారత్ వాదనతో జమైకా కూడా ఏకీభవిస్తోంది. ఢిల్లీలోజమైకా హైకమిషన్ ఉన్న రోడ్డును ఇకపై జమైకా మార్గ్ అని నామకరణంచేస్తామని, రెండుదేశాల మైత్రికి జమైకామార్గ్ నిదర్శనంగా ఉంటుందన్నారు. రెండుదేశాల మధ్యసత్సంబంధాలు పెరిగేందుకు క్రీడలు దోహదంచేస్తాయని, అందువల్ల క్రీడాలింక్‌ను కూడా పెంచుతామన్నారు. జమైకా క్రికెట్ దిగ్గజాలు కర్ట్నీ వాల్ష్, క్రిస్‌గేల్ వంటి క్రికెట్ యోధులను ఈసందర్భంగా ప్రస్తావించారు. ఉసేన్‌బోల్ట్ తరహా వేగంతో నేటి ద్వైపాక్షిక భేటీ జరిగిందని అన్నారు. భారత్ అందించిన ఆతిథ్యం, గౌరవానికి జమైకా ప్రధాని హాల్నెస్ కృతజ్ఞతలు తెలిపారు. రెండుశతాబ్దాలుగా జమైకా దేశ ఆరోగ్యం, విద్య ఐటి వాణిజ్యరంగాల్లో భారతీయులు ఇతోధిక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.



1845లోనే భారతీయులు మాదేశానికి వచ్చారని, ప్రతి ఏటా మే 10వ తేదీ ప్రవాసులను గౌరవించే దుకుగాను భారతీయ సాంస్కృతిక దినంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాక్సిన్ మైత్రికింద కరోనా కాలంలో భారత్ ఎంతోసాయం చేసిందన్నారు. తదనంతరం జమైకా, భారత్‌ల మధ్య నాలుగు ఒప్పందాలుజరిగాయి. ఎన్పీసీఐ ద్వారా యుపిఐ చెల్లింపులకోసం జమైకా ఈ గౌవ్ జమైకా లిమిటెడ్‌తో ఒప్పందం జరిగింది. అలాగే డిజిటల్‌పబ్లిక్ ఇన్‌ఫ్రా వనరులు పరస్పరం పంచుకోవడంపైనా ఒప్పందం జరిగింది. రెండు దేశాల మధ్య సాంస్కృతిక వారసత్వం పరస్పర మార్పిడిపైనా క్రీడలు, యువజ వ్యవహారాల్లో పరస్పరం సహకరించుకునేందుకు రెండుదేశాల మధ్య ఒప్పందం జరిగింది. ఇరుదేశాలప్రధానుల సమక్షం లో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, జమైకా మంత్రి డానా మోరిస్ డిక్సన్, కామినా జాన్సన్ స్మిత్‌లు ఈ ఒప్పందాలపై సంతకాలు చేసారు.

## కేంద్ర పథకాలను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

**సచివాలయం,అక్టోబరు 1,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు జరుగుతున్న పలు కేంద్ర ప్రాయోజిక పథకాలను మరింత వేగవంతం చేసి యుద్ధప్రాతిపదికన ముందుకు తీసుకెళ్ళడం ద్వారా కేంద్రం నుంచి మరిన్ని పథకాలు,నిధులు రాబట్టేందుకు కృషి చేయాలని ప్రభుత ్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులకు స్పష్టంచేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్ పై వైద్య ఆరోగ్య,వ్యవసాయ, సహకార,ఉద్యానవన మత్స్య,మున్సిపల్ పరిపాలన,గృహనిర్మాణ,ఆర్థిక శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ పలు సెంట్రల్ సెక్టార్ స్కీములను నిర్ధేశిత గడువు ప్రకారం సకాలంలో పూర్తి చేయడం ద్వారా రాష్ట్రానికి మరిన్ని కేంద్ర



ప్రాయోజిత పథకాలను,నిధులను రాబట్టేందుకు కృషిచేయాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టి రాష్ట్రంలో అమలుకాని ఇతర ప్రయోజిత పథకాలేమైనా ఉంటే వాటిని కూడా రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా తగు పరిశీలన చేయాలని ఢిల్లీ ఏపి భవన్ రెసిడెంట్ కమీషనర్ లవ్ అగర్వాల్‌ను మరియు సంబంధిత శాఖల కార్యదర్శులకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సూచించారు. రాష్ట్ర జిడిపిలో మూడవవంతు ఆక్వా రంగం నుండే వస్తుందని కావున ఆక్వా రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా రంగంలో మంజూరైన వివిధ సెంట్రల్ స్పాన్సర్డ్ సీ ్కమ్‌లను వేగవంతంగా పూర్తిచేయడంతో పాటు మరిన్ని నిధులు,పథకాలను రాష్ట్రానికి తెచ్చేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆశాఖ అధికారులను ఆదేశించారు. ఢిల్లీ నుంచి ఏపి భవన్ రెసిడెంట్ కమీషనర్ లవ్ అగర్వాల వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ సిఎస్ఎస్ పథకాలకు సంబంధించి నిర్వహించిన పనులకు సకాలంలో యూసిలు సమర్పించగలిగితే కేంద్రం నుంచి తదుపరి నిధులు మంజూరు చేయించుకునేందుకు తగు అవకాశం ఉంటుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి కేంద్ర ప్రాయోజిత పథకాలపై చర్చించగా ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద వివిధ ప్రభుత్వ వైద్య శాలల్లో పడకల పెంపు క్రిటికల్ కేర్ బ్లాకులు వంటి వైద్యపరమైన మౌలిక సదుపాయాలను మెరుగపర్చేందుకు ఐదేళ్ళ కాలానికి రూ.367కోట్లు మంజూరు కాగా వాటి కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి మాతృవందన యోజన కింద గర్భిణీ స్త్రీలకు రూ.5వేలు చెల్లించే పథకం అమలు జరుగుతోందని వాటికి నిధులు విడుదలైతే ఎక్కువమందికి లబ్ధి చేకూరుతుందన్నారు. కృషోతన్నతి యోజన కింద 7ఉప పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. వ్యవసాయ మార్కె టింగ్ మరియు సహకార శాఖలకు సంబంధించి వివిధ ప్రాథమిక వ్యవసాయం సహకార పరపతి సంఘాలు కంప్యూటరీకరణ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా చేపట్టిందని రాష్ట్రంలో ఆప్రక్రియ వేగవంతంగా సాగుతోందని శాఖ కమీషనర్ బాబు ఏ వర్చువల్‌గా పాల్గొని వివరించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి జానకీ,

## ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాడులు

**టెహ్రాన్, అక్టోబరు 1:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. హెజ్‌బొల్లా, హమాస్‌లను తుదముట్టించే లక్ష్యంతో దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయిల్ చేసిన దాడులతో ఆసంస్థఅగ్రనేతలందరూ హతమవడం ఈసంస్థల తో పాటు వాటికి మద్దతిస్తున్న ఇరాన్‌కుసైతం మింగుడుపడలేదు. ఆత్మరక్షణార్థం ఇరాన్ అగ్రనేత అయతుల్లా ఖొమైనీ సురక్షితప్రాంతంలోకి కూడా వెళ్లిపోయారు. ఇందుకు ప్రతీకారం తప్పదని, మూల్యంభారీగానే చెల్లించుకోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. తన హెచ్చరికలకు తగినట్లుగానే ఇజ్రాయిల్‌పై ప్రత్యక్షయుద్ధానికి దిగింది. ఒక్కసారిగా భారీ సంఖ్యలో ఇరాన్ రాకెట్లను ప్రయోగించింది. దీనితో ప్రజలంతా కూడా బాంబుషెల్టర్లలోకి తరలివెళ్లడం ప్రారంభించారు. తమదేశంపై ఇరాన్ దాడులు చేస్తున్నదని ఇజ్రాయిల్ రక్షణశక్తి ఐడిఎఫ్ ప్రకటించింది వెంటనే డ్రోన్ రక్షణ కవచాన్ని అమలులో పెట్టింది.



నేషనల్ డిఫెన్స్‌కాలేజి కోర్సు సభ్యులు మంగళవారం రాష్ట్రపతి ముర్మును కలుసుకున్న దృశ్యం

## 14 రాష్ట్రాలకు వరదసాయం రూ.5858.60 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశంలోని వరదపీడిత రాష్ట్రాలుగా ఉన్న 14 రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ వరద సాయం నిధులు విడుదలచేసింది. 14 రాష్ట్రాలకు మొత్తం 5858.60 కోట్ల నిధులు విడుదలచేసింది. ప్రకృతి ఉపద్రవాల నివారణ సంస్థ (ఎన్‌డిఆర్‌ఎఫ్), ఎస్టీ ఆర్‌ఎఫ్‌ల ఈ గ్రాంటు విడుదలయింది. ఎస్‌డిఆర్‌ఎఫ్‌నుంచి ఎన్‌డిఆర్‌ఎఫ్‌కు కేంద్ర వాటాగా ఈనిధులు విడుదల చేసింది. మహారాష్ట్రకు 1492 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు 1036 కోట్లు, అస్సాంకు 716 కోట్లు, బీహార్‌కు 655.60 కోట్లు, గుజరాత్‌కు 600 కోట్లు, 189.20 కోట్లు హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేసింది. కేరళకు 145.60 కోట్లు, మణిపూర్‌కు 50 కోట్లు, మిజోరామ్‌కు 21.60 కోట్లు, నాగాలాండ్‌కు 19.20 కోట్లు, సిక్కింకు 23.60 కోట్లు, తెలంగాణకు 416.80 కోట్లు త్రిపురకు 25 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు 468 కోట్లు వరదసాయం అందించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. వివిధ మంత్రిత్వశాఖల అధికారులతోకూడిన కేంద్ర బృందాలు వరద పీడిత రాష్ట్రాల్లో పర్యటించి నివేదికలు ఇచ్చాయి. వరదలకు గురయిన పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలకు మరోసారి కేంద్ర బృందాన్ని పంపించాలని కేంద్రం నిర్ణయించింది. ఈసాయానికి తోడు అదనంగా ఎన్డీఆర్‌ఎఫ్‌నుంచి కూడా సాయం అందుతుందని అంచనా. ఈ ఏడాది 21 రాష్ట్రాలకు ఇప్పటివరకూ కేంద్రం నుంచి 14,958 కోట్లు వి డుదల చేసినట్లు హోంశాఖప్రకటించింది. 9044.80 కోట్లు ఎస్‌డిఆర్‌ఎఫ్‌కు విడుదలచేసింది. ఎన్డీఆర్‌ఎఫ్‌నుంచి 4528.66 కోట్లు 15రాష్ట్రాలకు విడుదలచేయగా ఎస్డీఎంఎఫ్‌కింద 11 రాష్ట్రాలకు 1385.45 కోట్లు విడుదలచేసినట్లుప్రకటించింది. ఆర్థికసాయంతోపాటు కేంద్రం రవాణా తోడ్పాటు, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను వరదపీడిత రాష్ట్రాలకు పంపించింది. అలాగే వైమానికదళాల మద్దతును కూడా అందించింది. ఇదిలా ఉంటే తెలంగాణకు వరదనష్టం కింద పదివేల కోట్లరూపాయలు సాయం అందించాలని అక్కడి ప్రభుత్వం కేంద్రానికి నివేదిక ఇచ్చింది. అయితే ప్రస్తుతం విడుదలచేసిన నిధుల్లో తెలంగాణకు కేవలం 416.80 కోట్లు నిధులు విడుదలచేయడంపై అధికార పార్టీ (కాంగ్రెస్) తీవ్ర అసం తృప్తి వ్యక్తం అవుతోంది. అభివృద్ధిపనులు మరింత వేగవంతంచేసేందుకు కేంద్రం వరద సాయం నిధులను పెంచాలని మంత్రులు, ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు.



మాజీ స్పీకర్ బాలయోగి జయంతి సందర్భంగా పార్లమెంటు భవనంలోని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్పీకర్ ఓంబిర్లా

## వాంగ్‌చుక్ నిర్బంధాన్ని ఖండించిన రాహుల్



**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** సోనమ్ వాంగ్‌చుక్, ఆయన మద్దతుదారులను పోలీసులు నిర్బం ధించిన విషయంపై కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. "సోనమ్ వాంగ్‌చుక్‌తో పాటుగా వందలమంది లదఖ్ ప్రాంతీయులు పర్యావరణ, రాజ్యాంగ హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నారు. వారిని నిర్బంధించటం అనేది అంగీకరించదగిన విషయం కాదు. ఎంతోమంది వృద్ధపౌరులు లదఖ్ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారు. ఢిల్లీ సరిహద్దు ప్రాంతంలో వారిని నిర్బంధించ వలసిన అవసరం ఏమిటి? రైతుల విషయంలో మోదీ చేపట్టిన చక్రవ్యూహం తరహాలోనే ఇది కూడా పటాపంచలవుతుంది. లదఖ్ మాటలను మీరు వినాలి" అని రాహుల్ తెలిపారు. సోనమ్ వాంగ్‌చుక్‌ను, ఆయన మద్దతుదారులను సోమవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నామని, ఆ ప్రాంతంలో 163 సెక్షన్ విధించామని పోలీసులు వెల్లడించారు. "వెయ్యిమంది పోలీసులు నన్ను, నాతో పాటు వృద్ధులు, ఆర్మీ రిటైర్డ్ వ్యక్తులతో సహా మరో 150 మంది మద్దతుదారులను పాదయాత్ర చేస్తుండగా నిర్బంధించారు. లదఖ్ భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలీదు. మహాత్మాగాంధీ సమాధి దగ్గర శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్నాం. మనదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్య మాత... హేరామ్! అంటూ సోషల్ మీడియా ద్వారా సోనమ్ వాంగ్‌చుక్ తెలిపారు.

## కేజ్రీవాల్ విడుదల వెనుక బిజెపి హస్తం: రాబర్ట్ వాద్రా



**న్యూఢిల్లీ, అక్టోబరు1:** ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ విడుదల వెనుక బిజెపి హస్తం ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ అల్లుడు, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా ఘాటైన విమర్శలు చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌కు విజయం లభించకుండా చేసే లక్ష్యంతోనే బిజెపి పక్కా వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు. డేరా సచ్ఛా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్‌సింగ్ కేసులోనూ ఇలాగే జరిగిందని, ఇదంతా బిజెపి కుట్ర అని మండిపడ్డారు. గుర్మీత్ సింగ్ ఇద్దరు మహిళలపై అత్యాచారానికి పూనుకున్నాడని ఋజువు కావటంతో ఆయనకు 2017లో సిబిఐ కోర్టు 20 ఏళ్లపాటు జైలుశిక్ష విధించింది. రోహ్‌తక్‌లోని సునారియా జైల్లో ప్రస్తుతం ఆయన ఉన్నారు. ఎన్నికలకు ముందే ఆయన 20రోజుల పెరోల్‌కు అభ్యర్థించారు. పెరోల్‌కు ఆమోదం లభించటం అన్నది వివాదాస్పదాంశంగా మారింది. ఆయన పలుకేసుల్లో నిందితుడు. రాష్ట్రంలో ఆయనకు భారీ సంఖ్యలో అనుచరగణం ఉంది. గుర్మీత్ సింగ్ లాగానే తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు కూడా సరిగ్గా ఎన్నికల ప్రచార సమయంలోనే బెయిల్ లభించటం వెనుక బిజెపి హస్తం ఉన్నట్టుగా అనిపిస్తుందని రాబర్ట్ వాద్రా పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చేందుకు వీరిద్దరు మాత్రమే అనే అపోహలో బిజెపి భావిస్తుంది అని ఎద్దేవా చేశారు. "నాకు సంబంధించినంత వరకూ హర్యానా యువతకు ఉద్యోగావకాశం కల్పించగలను. కాని బిజెపి నా సహచరులను బెదిరించటంతో వారు వెనక్కు వెళ్లారు. అసలు ఇక్కడ పని చేసేందుకే చాలా కష్టంగా ఉంది. నా ఆర్థికసాయం కోసం బిజెపి ప్రయత్నిస్తోంది. హర్యానాలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్న నమ్మకం నాకు ఉంది" అని రాబర్ట్ వాద్రా తెలిపారు. విమర్శల వెల్లువల్లో రాజకీయపార్టీలు ఆర్భాటంగా ఎన్నికల ప్రచార ప్రయత్నాలు మొదలుపె ట్టిన నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆప్ విడివిడిగానే ఎన్నికల బరిలో తలపడనున్నాయి. అక్టోబర్ 5న హర్యానా ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 8న ఫలితాలు రానున్నాయి.

# ఇక కొత్త మద్యం విధానం

>> తీసుకుని నేరుగా ఎక్సైజ్ స్టేషన్లలో అం దించాలి. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో లాటరీ తీసి, లైసెన్సులు కేటాయిం చనున్నారు. ఈ నెల 11వ తేదీన ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ నెల 12 వ తేదీ నుంచి లైసెన్సు దారు లు కొత్త దుకాణాలు ప్రారంభించవచ్చు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నడుపుతున్న ప్రభుత్వ మద్యందు కాణాల విధానం గడువు సోమవారంతో ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో కొత్త విధానం అమల్లోకి వచ్చేంత వరకూ ప్రస్తుతమున్న ప్రభుత్వ దుకాణాలు యధాతథంగా కొనసాగనున్నాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా ఐదు వేర్వేరు ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంత జనాభాను బట్టి మొత్తం నాలుగు శ్లాబుల్లో లైసెన్సు రుసుములు ఖరారు చేశారు. తొలి ఏడాది పది వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.50 లక్షలు, ఐదు లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.85 లక్షలుగా లైసెన్సు రుసుమును నిర్ణయించారు. రెండో ఏడాది ఈ రుసుముపై పది శాతం చొప్పున పెంచి వసూలు చేస్తారు. ఏటా ఆరు విడతల్లో లైసెన్సు రుసుము చెల్లించాలి. దీన్ని రిటైల్ ఎక్సైజ్ సుంకంగా పేర్కొన్నారు. రిటైల్ వ్యాపారం చేసే లైసెన్సుదారుకు 20 శాతం మేర మార్జిన్ ఉం టుంది. నగరపాలక సంస్థల్లో మినహా మిగతా చోట్ల మద్యం దుకాణాలను మోడల్ స్టోర్స్‌కు అప్‌గ్రేడ్ చేసుకునేందుకు నూతన విధానంలో అవకాశం కల్పించారు. ఇందుకు ఏడాదికి రూ.5లక్షలు చొప్పున అదనంగా లైసెన్సు రుసు ము చెల్లించాలి. ప్రస్తుతం నోటిఫై చేసిన 3396 మద్యం దుకాణాలకు అదనంగా 12 ప్రీమియం స్టోర్లు ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించారు. ఈ స్టోర్లకు ఐదేళ్ల కాలపరిమితి ఉంటుంది. లైసెన్సు రుసుము ఏడాదికి రూ.కోటి. వీటికి సంబంధించిన విధివిధానాలు విడిగా ఖరారు చేస్తారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గీత కార్మికుల విభాగంలోకి వచ్చే 6 కులాలకు 340 దుకాణాలు కేటాయిం చనున్నారు. వాటిలో గౌడ, శెట్టిబలిజ వంటి కులాలకు 336 ఉత్తరాంధ్రలో మాత్రమే ఎక్కువగా ఉన్న సొండి కులానికి చెందిన వారికి శ్రీకాకుళం జిల్లాల్లో 2, విశాఖ జిల్లాల్లో ఒకటి, విజయనగరం జిల్లాలో ఒకటి చొప్పున నాలుగు దుకాణాలు రిజర్వు చేశారు. ఈ రిజర్వుడు దుకాణాలకు సంబంధించిన పాలసీ రెండు, మూడు రోజుల్లో రానుంది. తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి అలిపిరి వరకూ వయా బస్టాండు లీలామహల్ సర్కిల్ నంది సర్కిల్, విష్ణు నివా సం, శ్రీనివాసం ప్రాంతాల్లో మద్యం దుకాణాల ఏర్పాటుకు వీల్లేదు. లీలామహల్ నందిసర్కిల్, అలిపిరి ఎస్‌వీఆర్‌ఆర్ ఆసుపత్రి స్విమ్స్ వరకూ మద్యందుకాణాల ఏర్పాటుకు అనుమతించలేదు.

# అర్హులకు పూర్తి సాయం

>> వివరాలు సరిగా లేకపోవడంతో పరిహారం సొమ్ము లబ్ధిదారుల అకౌంట్లలో జమకాలేదని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు బ్యాంకు కు వెళ్లి కెవైసీ పూర్తి చేసుకోవాలని కోరామని రెండు మూడు రోజుల్లో ఆ ప్రక్రియ పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. బ్యాంకు అకౌంట్లకు మరో సారి డబ్బులు బదిలీ చేశా మని ఈ రోజు సాంకేతిక సమస్య పరిష్కరించుకున్న వారి అకౌంట్లలో డబ్బులు జమ అయ్యాయని వివరిం చారు. సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ పరిహారం అందజేయాలని ఏ ఒక్కరూ అసంతృప్తితో ఉండడానికి వీల్లేదని అధికారులకు సీఎం సూచించారు. అర్హులెవరికీ సాయం అందకుండా ఉండేందుకు అవకాశం ఉండకూడదు అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటికీ కొంతమందది పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని వాటిని పరిశీలించి అర్హత ఉంటే ప్రభుత్వ నుండి సాయం అందజేస్తున్నామని అధికారులు తెలిపారు. అర్హులుగా ఎంపికై ఎవరికైతే డబ్బులు వారి అకౌంట్లలో పడలేదో వారుసచివాలయ సిబ్బంది ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని ప్రజలను కోరుతున్నా మని అధికారులు తెలిపారు. వచ్చే శుక్రవారం నాటికి అన్ని సాంకేతిక సమస్యలు పరిష్కరించి పూర్తి స్థాయిలో పరిహారం పంపిణీ పూర్తిచెయ్యాలని సీఎం అధికారులను ఆదేశిం చారు.

వాహనాలకు బీమా చెల్లింపు రుణాల రీషెడ్యూల్ అర్బన్ కంపెనీ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ వంటి అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# భగ్గుమన్న స్కూలు బస్సు

**బ్యాంకాక్, అక్టోబరు 1:** స్కూలు విద్యార్థులు, టీచర్లతో వెళుతున్న ఒక బస్సు అగ్నిప్రమాదానికి లోనుకావడంతో 25 మంది స్పాట్‌లోనే చనిపోయారు. థాయ్‌బస్సులోజరిగిన ఈప్రమాదంతో అధికారులు వెంటనే అప్రమత్తం అయ్యారు. ప్రధాన మంత్రి పోతోంగ్టర్న్ షినవత్రా మాట్లాడుతూ మృతులసంఖ్య పెరిగే అవకాశం ఉందని, బాధితుల కుటుంబాలక తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రవాణా మంత్రి సూరియా జంగ్రన్‌గ్రేంగ్‌కిట్ మాట్లాడుతూ ఇప్పటికప్పుడు 25 మంది చనిపోయినట్లు తేలింది. మరికొందరు లోపలే ఉండిపోయి ఉండవచ్చని వారినిసైతం వెలికితీసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 44 మంది బస్సులో ఉన్నారు. 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ముగ్గురుట ఈచర్లు, 16 మంది విద్యార్థులు బయటికి రాగలిగినట్లు రవాణా మంత్రి తెలిపారు. ఇప్పటికీ కొంతమంది ఆచూకీ గల్లంతయిందని వారిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. ఉథాయ్‌థాని ప్రావిన్స్‌నుంచి బయలుదేరిన బస్సు టైరు పేలిపోయి హైవేపైనే అగ్నిప్రమాదానికి గురయింది. ఉత్తర బ్యాంకాక్ సబర్బన్‌ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. టైరుపేలడంతోపాటు వాహనం అక్కడే హైవేపై ఉన్న ఒక అడ్డంకిని ఢీకొట్టింది. కంప్రెస్డ్‌గ్యాస్‌తో ఈ బసువ్స నడుస్తోందని, ఈ ప్రమాదంలో ఇంధన ట్యాంక్‌గ్యాస్‌తో నింపి ఉండటంతో వెంటనే మంటలు వ్యాపించాయన్నారు. బస్సును మంటలు చుట్టుముట్టాయని దట్టమైన నల్లనిపొగ ఆప్రాంతం మొత్తం అలుముకుందని తెలిపారు. సహాకక సిబ్బంది ఆప్రాంతానికి చేరుకున్నారు. బస్సును ముందు శీతలీకరించేందుకు దండిగా జలఫిరంగులు ప్రయోగించారు. థాయిలాండ్‌లో రోడ్డుభద్రత అనేది అధ్వాన్నంగా ఉంటుంది. భద్రతలేని వాహనాలు, సుశిక్షితులైన డ్రైవర్లు లేకపోవడం వంటివి సాలీనా మరణాలను పెంచుకుంటూ పోతోంది.

## నిలిచిన కానిస్టేబుళ్ల నియామక పరీక్షలు తిరిగి ప్రారంభం: హోంమంత్రి అనిత

### హర్షం ప్రకటించిన మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదిన్నర కితం నిలిచిపోయిన కానిస్టేబుళ్ళ నియామక పరీక్షలు ప్రక్రియను తిరిగి ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత వంగలపూడి తెలిపారు.ఆమె మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సామర్థ్య పరీక్షలు 5 నెలల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఇందుకు సంబంధించిన వెబ్ సైట్‌లో పూర్తి వివరాలు పొందుపర్చినట్లు తెలిపారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా నియా మక ప్రక్రియ వాయిదాపడినట్లు తెలిపారు.ఇతర కారణాలతో ఈ ఎన్నికల అనంతరం ఎంపిక ప్రక్రమలో ఆలస్యం జరిగిందన్నారు.ఈ ప్రకటన పట్ల రాష్ట్ర మావన వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేసారు.వేర్వేరు కారణాల వలన పోలీసు కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియ ఆగిపోయిం దన్నారు. పలువురు కానిస్టేబుళ్ళ నియామక ప్రక్రియను ప్రారంభించాలంటూ వినతి పత్రాలను తనకు అందించారన్నారు. వాటిని హోంమంత్రికి పంపించామన్నారు, దానిపై హోంమంత్రి స్పందించి కానిస్టేబుళ్ళ నియామక పరీక్షలు ప్రక్రియను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉం దన్నారు.త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవు తుందన్నారు.ఇక కానిస్టేబుళ్ళ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు హోంమంత్రి ప్రకటన శుభవార్తగా మారింది.

## వారం - వర్జ్యం

తేది : 02-10-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య రా.12.19
ఉత్తర, మ.12.22,
వర్జ్యం రా.9.52-11.41
దు.ఉ.11.42-12.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది. కోర్టుకేసులు పరిష్కారమవుతాయి.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు. మిత్రులతో ఏర్పడినమాట పట్టింపులు తీరుతాయి.

**తుల:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. నమ్మిన వ్యక్తులే సమస్యలు సృష్టించవచ్చు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంతవరకు తీరుతాయి. ఆకస్మిక బదిలీలు ఉంటాయి.

**ధనుస్సు:** నూతన వ్యవహారాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మకరం:** ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు, పదోన్నతులు పొందుతారు.

**కుంభం :** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం:** ఆరోగ్య, కుటుంబ సమస్యల నుండి కొంతవరకు బయటపడతారు. పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 783587
2nd Prize Rs.7000/- 13582
3rd Prize Rs.3500/-
02324 05862 12150 25621 55259
59895 71463 90152 92961 96876
4th Prize Rs.200/-
0631 1000 1137 1528 2832
4527 5968 7160 7881 9715
5th Prize Rs.100/-
0364 1840 2925 5007 6686
7692 8578 8713 9656 9818
6th Prize Rs.50/-
0090 1487 3262 5284 7073 8451
0178 1527 3331 5417 7118 8482
0184 1591 3383 5587 7226 8615
0327 1653 3585 5636 7257 8628
0397 1881 3831 5684 7410 8723
0574 2010 3897 5710 7428 8740
0741 2212 3989 5723 7499 9002
0796 2253 4213 5850 7587 9115
0804 2258 4293 5920 7658 9154
0957 2351 4447 5988 7685 9189
1161 2376 4591 6080 7916 9204
1172 2542 4652 6198 7946 9214
1240 2599 4854 6352 7987 9228
1275 2699 4897 6411 8078 9430
1401 2756 5053 6707 8219 9639
1437 2914 5091 6721 8300
1448 3085 5111 7028 8315

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 501471
2nd Prize Rs.7000/- 40903
3rd Prize Rs.3500/-
23157 33045 35793 51361 66304
77858 80905 86135 90833 96787
4th Prize Rs.200/-
0164 1435 2066 3516 5389
6040 9124 9201 9679 9895
5th Prize Rs.100/-
1068 1653 2091 3655 4361
5876 6078 7592 9214 9685
6th Prize Rs.50/-
0064 1869 2807 4416 6936 8346
0095 1946 2949 4477 7039 8384
0173 2170 3119 4889 7094 8487
0264 2208 3128 4934 7218 8494
0271 2254 3193 4938 7353 8626
0364 2255 3445 5082 7394 8666
0552 2286 3526 5087 7448 8708
0591 2377 3539 5125 7465 8984
0614 2383 3626 5235 7506 9101
0711 2398 3723 5737 7785 9361
0735 2464 3799 6120 7846 9436
0858 2501 3862 6133 7922 9504
1103 2506 3903 6230 8020 9703
1406 2522 4029 6390 8055 9706
1553 2561 4269 6509 8090 9844
1665 2622 4286 6590 8258
1788 2647 4347 6725 8275

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 323673
2nd Prize Rs.7000/- 97370
3rd Prize Rs.3500/-
21264 25228 34041 35644 42980
43835 48268 50868 71833 79428
4th Prize Rs.200/-
2611 3047 3779 4093 5209
6018 6882 8174 8772 9932
5th Prize Rs.100/-
0500 0796 2059 2126 3295
6486 6800 7818 8534 9750
6th Prize Rs.50/-
0051 1853 2856 4122 5507 7981
0323 1878 2860 4142 5513 8119
0328 1893 3023 4206 5793 8339
0345 1904 3169 4274 5922 8365
0438 1912 3233 4303 5982 8390
0667 1913 3240 4375 5989 8401
0671 1929 3260 4525 6283 8444
0953 2012 3269 4643 6919 8677
0987 2022 3299 4748 6986 8802
1114 2052 3321 4782 7064 8853
1123 2088 3372 4917 7313 8943
1362 2099 3398 4937 7373 9266
1478 2240 3489 4954 7417 9325
1507 2424 3653 5096 7445 9533
1579 2498 3725 5211 7675 9770
1616 2509 3733 5319 7851
1760 2727 3997 5371 7921

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 375536
2nd Prize Rs.7000/- 74315
3rd Prize Rs.3500/-
00024 09239 13461 19532 28376
28850 47766 72557 89203 96430
4th Prize Rs.200/-
0065 3368 4670 4964 5816
5996 6956 7348 9687 9745
5th Prize Rs.100/-
0084 1014 1701 3047 3326
5127 5678 6393 8499 9808
6th Prize Rs.50/-
0002 2690 3666 5063 6211 8701
0179 2835 3687 5119 6242 8840
0213 2888 3702 5325 6807 8862
0245 2896 3740 5345 6858 8953
0276 2944 3749 5413 6908 8988
0284 3159 3816 5475 6918 9028
0455 3173 3875 5556 7001 9050
0936 3189 3885 5652 7210 9069
1742 3248 4058 5850 7274 9171
1799 3299 4121 5860 7374 9198
1961 3328 4163 5878 7656 9713
1976 3401 4566 6041 7718 9779
2070 3402 4589 6061 7893 9791
2119 3497 4635 6078 7950 9892
2346 3521 4671 6099 7986 9949
2488 3660 4937 6122 8014
2546 3661 5062 6209 8490

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 561647
2nd Prize Rs.7000/- 65117
3rd Prize Rs.3500/-
04639 08807 12519 29356 31078
41598 42956 45602 80444 81426
4th Prize Rs.200/-
0525 1054 1544 3435 3828
3942 4304 4368 7766 8424
5th Prize Rs.100/-
2385 3234 3247 5307 6171
6255 6745 6841 7490 7991
6th Prize Rs.50/-
0011 2201 3736 4946 6582 8455
0105 2328 3742 4990 6683 8638
0347 2396 3767 5019 6968 8726
0471 2683 3836 5175 7034 8822
0590 2805 4002 5178 7081 8848
0742 2814 4036 5458 7277 8984
0771 2886 4103 5510 7351 9327
0871 2923 4161 5662 7500 9565
1063 2970 4231 5678 7532 9596
1081 3008 4287 5790 7839 9730
1243 3014 4364 6132 7885 9806
1326 3081 4473 6291 8036 9819
1473 3084 4487 6354 8083 9895
1599 3126 4588 6380 8277 9950
1772 3266 4775 6488 8342 9955
2042 3499 4813 6523 8362
2082 3577 4849 6546 8442

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 993915
2nd Prize Rs.7000/- 51907
3rd Prize Rs.3500/-
00930 10904 18976 19192 42994
57529 73746 76030 76447 88911
4th Prize Rs.200/-
1076 2779 2932 4455 4572
4723 5407 6338 7170 9051
5th Prize Rs.100/-
0109 0553 2930 3104 4171
5217 7610 8137 8513 9969
6th Prize Rs.50/-
0167 1249 3364 4767 6314 8211
0184 1418 3372 5120 6520 8263
0189 1515 3699 5161 6556 8499
0196 1741 3753 5168 6574 8511
0312 1813 3888 5332 6661 8660
0349 1842 4001 5409 6792 8903
0361 1988 4020 5513 6829 9124
0381 2045 4086 5519 6836 9169
0680 2065 4227 5604 6977 9238
0817 2383 4340 5631 7001 9262
0853 2403 4371 5750 7092 9321
0908 2672 4431 5808 7220 9380
0914 2733 4486 5842 7260 9480
0981 2996 4488 6051 7518 9516
1013 3206 4669 6089 7705 9628
1117 3309 4741 6172 8032
1156 3316 4748 6197 8139

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 859728
2nd Prize Rs.7000/- 65458
3rd Prize Rs.3500/-
07817 13198 24019 25144 36783
45407 48474 69691 81576 91542
4th Prize Rs.200/-
0257 1511 2762 3885 4382
5331 5723 6241 7482 8659
5th Prize Rs.100/-
0568 2164 2788 3012 4113
4172 5235 5350 5587 8771
6th Prize Rs.50/-
0059 2078 3902 5563 7311 9370
0091 2149 3944 5650 7453 9376
0093 2265 3969 5743 7603 9393
0155 2521 4119 5810 7609 9424
0178 2761 4151 6213 7659 9432
0272 2975 4152 6332 7675 9454
0575 3087 4163 6334 7686 9554
1004 3182 4275 6462 7923 9561
1049 3348 4420 6854 8343 9592
1188 3443 4435 6898 8581 9646
1286 3501 4440 6932 8741 9729
1328 3523 4445 6943 8819 9799
1595 3548 4930 7111 8827 9848
1620 3565 5199 7134 9014 9895
1902 3699 5421 7253 9193 9954
1922 3709 5437 7275 9293
1929 3847 5484 7300 9343

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 774254
2nd Prize Rs.7000/- 23912
3rd Prize Rs.3500/-
08641 28495 45154 49017 49787
52449 66294 73911 80532 85220
4th Prize Rs.200/-
0940 2210 3358 4469 5298
6968 7476 7952 9463 9839
5th Prize Rs.100/-
0968 1275 2360 3738 3769
5162 5191 7053 7799 9328
6th Prize Rs.50/-
0008 1660 3532 5595 6645 8193
0065 1704 3554 5713 6902 8229
0067 1850 3620 5750 6908 8303
0270 1967 3707 5802 7095 8514
0396 1971 3897 5808 7175 8600
0527 2029 3983 5824 7201 8794
0588 2044 4018 5897 7281 8834
0596 2119 4365 5917 7353 8850
0779 2134 4399 6024 7357 9008
0862 2161 4822 6069 7370 9307
0999 2262 4901 6238 7450 9377
1161 2298 5028 6239 7504 9413
1173 2466 5126 6286 7542 9673
1176 2474 5181 6376 7804 9810
1208 2553 5259 6472 7938 9913
1262 2757 5352 6547 7978
1597 2770 5569 6639 8033

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 862761
2nd Prize Rs.7000/- 47995
3rd Prize Rs.3500/-
08275 24364 24927 31170 57353
66379 76081 82311 88733 94739
4th Prize Rs.200/-
0024 0093 0168 1488 1489
3580 5054 5670 6652 8453
5th Prize Rs.100/-
0600 1714 2284 2377 2556
5279 7032 7053 7256 9258
6th Prize Rs.50/-
0033 1862 3926 6007 7116 8823
0055 1870 3940 6029 7228 8862
0435 2062 3963 6092 7397 8966
0471 2090 4599 6211 7621 8984
0563 2160 4743 6388 7628 8987
0673 2236 4761 6521 7774 9291
0917 2587 4858 6571 7777 9394
0956 2607 4860 6618 7892 9411
1007 2732 5005 6705 8029 9560
1008 2873 5014 6732 8171 9580
1087 3014 5252 6789 8278 9646
1145 3185 5311 6804 8446 9743
1304 3195 5366 6837 8625 9757
1401 3430 5407 6976 8674 9842
1476 3829 5478 7012 8704 9854
1821 3881 5731 7018 8760
1854 3924 5858 7021 8804

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 457349
2nd Prize Rs.7000/- 01093
3rd Prize Rs.3500/-
09241 32848 43439 51997 57137
59654 77503 78313 81731 91934
4th Prize Rs.200/-
3005 5198 5636 6404 6962
6993 8192 8769 9015 9985
5th Prize Rs.100/-
1062 1704 2846 3958 4459
4922 6098 7976 8568 9316
6th Prize Rs.50/-
0007 1555 2576 4789 6685 8710
0178 1643 2620 4809 6823 8766
0232 1662 2647 4865 6858 9137
0262 1696 2686 5042 6876 9240
0368 1711 3093 5253 6960 9391
0630 1788 3178 5258 7084 9416
0733 1809 3191 5262 7173 9440
0873 1889 3278 5280 7421 9441
0904 2087 3540 5290 7431 9514
1040 2227 3608 5782 7781 9610
1060 2275 3634 5803 7893 9663
1155 2389 3637 5895 7940 9787
1218 2394 3843 5905 7981 9828
1257 2397 4243 6041 8207 9895
1383 2406 4300 6093 8355 9981
1417 2469 4333 6491 8363
1501 2488 4694 6545 8402

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 863220
2nd Prize Rs.7000/- 74364
3rd Prize Rs.3500/-
17232 28370 39457 41406 41776
63533 63831 74918 85715 96669
4th Prize Rs.200/-
0564 0592 1068 1426 1864
1893 6443 8682 9233 9999
5th Prize Rs.100/-
2599 3912 4626 4699 5391
5407 5851 7138 7947 9864
6th Prize Rs.50/-
0036 1627 3312 5514 7217 8799
0071 1846 3588 5557 7237 8997
0510 1879 3755 5643 7290 9094
0784 2009 3918 5707 7440 9118
0831 2010 3996 5734 7482 9159
0881 2076 4093 5906 7540 9260
0883 2266 4591 6220 7660 9263
0982 2471 4680 6817 7770 9426
1021 2526 4683 6846 7935 9462
1080 2671 4836 6919 8296 9492
1085 2807 4989 6966 8415 9579
1159 2858 5081 6989 8417 9781
1249 2933 5286 7037 8516 9853
1262 3039 5309 7043 8593 9927
1420 3043 5320 7088 8686 9981
1526 3083 5375 7156 8707
1602 3229 5462 7158 8724

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 449233
2nd Prize Rs.7000/- 73653
3rd Prize Rs.3500/-
16355 27395 27964 38594 49503
51362 51936 62665 84805 95274
4th Prize Rs.200/-
1163 2966 2994 4791 5780
5833 6274 6907 8825 9516
5th Prize Rs.100/-
0932 1683 2899 2914 2996
4040 7397 7842 9326 9688
6th Prize Rs.50/-
0254 1679 3407 5162 7565 8832
0370 1695 3604 5395 7655 8928
0434 1702 3952 5661 7857 8960
0475 1722 4023 5698 7943 9025
0541 1870 4253 5709 7954 9084
0545 1920 4503 6050 8006 9138
0564 2165 4523 6100 8008 9206
0584 2220 4528 6269 8078 9288
0599 2363 4705 6502 8079 9318
0709 2409 4804 6695 8245 9338
0713 2473 4817 6804 8310 9436
0788 2799 4873 6891 8341 9575
0839 2801 4914 6989 8433 9680
0990 2848 5066 7122 8531 9725
1057 2862 5089 7125 8571 9766
1445 2922 5131 7289 8651
1673 3029 5132 7497 8699

## ఐపీఎస్‌ల ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబాయి నటి కాదంబరీ జత్వాని కేసులో ఐపీఎస్‌లు,ఏసీపీ,సీఐ ముందస్తు బెయిల్ పిటిషన్‌లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్లు తరపు వాదనలు ముగి సాయి.తదుపరి విచారణను ఉన్నత న్యాయ స్థానం ఈ నెల3కు వాయిదా వేసింది.అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఎల్లుండి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు విన్పిస్తారు.ఇక ఇదే కేసులో తన రిమాండ్‌ను రద్దు చేయాలని కోరుతూ వైకాంగ్రెస్ పార్టీ నేత కుక్కల విద్యాసాగర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ హైకోర్టు నేడు నిర్వహించింది.తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.

# కొండమెట్లెక్కుతూ అలసిన పవన్

>> రికాయ కొట్టారు. అక్కడ నుండి కాలినడకన తిరుమలకు పయనమయ్యారు. భక్తుల రద్దీ, అభిమానుల సందడి దృష్ట్యా డిసిఎం పవన్ నడకమార్గంలో కొండకు వద్దని పోలీసు అధికారులు సూచించినా ఆయన తన విశ్వాసం, మొక్కుబడి అంటూ కాలినడకన మెట్లెక్కారు. పవన్‌కల్యాణ్ వెంట ఆయన స్నేహితుడు, ఆర్ట్‌డైరెక్టర్ ఆనంద్‌సాయి. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి డాక్టర్ పసుపులేటిహరిప్రసాద్, తిరుపత ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, రాజారెడ్డి,కూటమి నేతలు ఉన్నారు. నుదుటిన సింధూర తిలకం ధరించిన పవన్ ఆద్యంతం భక్తినామస్మరణ చేసుకంటూ అలిపిరి నడకమార్గంలో మెట్లెక్కారు. మార్గంలో పూర్తిగా పోలీసు భద్రత కల్పించారు. అడపాదడపా భక్తులు పవన్‌ను కలిసేందుకు ప్రయత్నించినా ఆయన తదేకంగా దైవనామస్మరణతోనే రాకసాగించారు. మెట్లెక్కి వచ్చిన ఆయన అలసి మధ్యలో మోకాళ్ళపర్వతం వద్ద సేదదీరారు. అక్కడ మెట్లపై కూర్చుని గోవిందా...జై శ్రీరామ్ నినాదలు చేశారు. అక్కడే ఓ భక్తుడు డిసిఎం చేతికి ఆంజనేయస్వామి జెండా అందించారు. జెండా చేతబట్టుకుని మళ్ళీ నడకను ప్రారంభించారు. రాత్రి 8గంటలకు తిరుమలలోని పద్మావతి అతిధిగృహం సమీపంలోని గాయత్రినిలయంలో ఆయన బసచేశారు. ఇక్కడ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ భాస్కర్, తిరుమల డిఎస్పీ విజయశేఖర్ పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. రాత్రికి విశ్రాంతి గృహంలోనే బసచేసి, నేడు ఉదయం ఆయన వెంకన్నను దర్శించకుని దీక్ష విరమిస్తారు. అనంతరం తిరుమలలోనే ఉండి అన్నదానం భవనం తనిఖీ చేస్తారు. నెయ్యినిల్వ ట్యాంకర్లు, లడ్డూపోటు, లడ్డూవితరణ శాలను కూడా పరిశీలించనున్నారు. మూడురోజులు తిరుమలలోనే ఉంటున్న డిసిఎం పవన్ గురువారం సాయంత్రం తిరుపతికి దిగి వారాహిసభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తిరుమలలో గెస్ట్ హౌస్‌వద్ద, పరి సరాల్లో, ఆలయం వద్ద కూడా పోలీసు భద్రత పటిష్టంగా ఏర్పాటుచేశారు. అభిమానులు కూడా పరి మితంగానే అనుమతించనున్నారు.

# దసరాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

>> కోసం ఈ నెల 4 నుంచి 11 వరకు 3040 బస్సులు, తిరుగు ప్రయాణమయ్యే వారికి ఈ నెల 12 నుంచి 20 వరకు 3060 బస్సులు నడపనున్నారు. హైదరాబాద్ నుంచి 990 బెంగళూరు నుంచి 6బస్సులు రాష్ట్రానికి రాకపోకలు సాగించనున్నాయి. విజయవాడ నుంచి 400 ,విశాక నుంచి 320 రాజమహేంద్రవరం నుంచి 260 ఇతర జిల్లాల నుంచి 730 ప్రత్యేక బస్సులను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నడిపేలా ఏర్పాట్లు చేశారు.



విద్యార్థుల ప్రదర్శనతో బాపూ చిత్రం

# అబ్బుర పరిచిన బాపూ ముఖచిత్రం

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 1 ప్రభాతవార్త** విద్యార్థులంతా కూర్చొని ప్రదర్శించిన బాపూ ముఖచిత్రం అబ్బుర పరిచింది. బుధ వారం గాంధీ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం మండలంలోని కొండ ములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సి పాల్ పి శ్రీధర్ ఆద్వర్యంలో 600 మంది విద్యా ర్థులు 200అడుగులు పొడవు, 120అడుగుల వెడల్పుతో బాపూ చిత్ర ం వచ్చేలా కూర్చొని ప్రదర్శన చేశారు. విద్యార్థుల ప్రదర్శించిన బాపూ చిత్రం అబ్బురపరిచి ఆకట్టు కుంది. విద్యార్థులకు మహనీయుల ప్రాము ఖ్యతను వివరించేలా ఇటువంటి ప్రదర్శనలు చేయించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపా ధ్యాయు లను అభినందిస్తున్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనస్వాగతం

**పత్తికొండ,అక్టోబరు 1,ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడకు తెదేపా నాయకులు, కార్య కర్తలు ఘనస్వాగతం పలికారు. మంగళవారం మద్యాహ్నం 12.35గంటలకు ఓర్వకల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం చంద్రబాబుకు తెదేపా జిల్లా నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఓర్వకల్ ఎయిర్‌పోర్టు నుండి హెలికాప్టర్ ద్వారా పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు మద్యాహ్నం 1.15గంటలకు చేరుకున్నారు. సిఎం చంద్రబాబుకు తెదేపా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుతో పాటు పలువురు తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పుచ్చకాయల మాడ గ్రామంలో తలారి గంగమ్మ ఇంట్లో కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడుతూ వారి కుటుంబ స్థితి గతులను తెలుసుకున్నారు. అలాగే చింతగింజల వెంకటేష్ ఇంట్లో వారికి వృద్దాప్య పెన్షన్‌ను అందించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో రూ.2.83కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి పైలాన్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. తదనంతరం గ్రామంలో కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజావేదికలో గ్రామస్తులతో ముఖాముఖీ కార్యక్రమం సిఎం చంద్రబాబు పాల్గొన్నారు.

# నామని సుజనాదేవికి ఎక్స్‌రే ప్రధాన అవార్డు



నామని సుజనాదేవి

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** కరీంనగర్‌కు చెందిన నామని సుజనాదేవి కవిత ఆమెకు ఎక్స్‌రరే ప్రధాన అవార్డు లబించినది. విజేతకు పది వేల నగదు, జ్ఞాపిక అందించి సత్కరించడం జరుగుతుంది. 43 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ జాతీయ కవితల పోటీల్లో మరో పది ఉత్తమ కవితలుగా ఎంపిక అయినాయి. ఉత్తమ కవితా పురస్కారాలు అందుకుంటున్నవారు.. కె అప్పల రాజు వాడూ నేనూ కవితకు చొక్కర తాతారావు భూగోళమంత దు:ఖాన్ని మోస్తూ ఎన్ లహరి అంతులేని వేదన, డాక్టర్ రాధశ్రీ నాకు దేవుడు కనిపించాడు. రేపాక రఘునందన్ మా ఊరి గొడుగై వెంకు సనాతని అందాక సెలవు, పొత్తూరి సీతారామరాజు నాన్నకు , నాకూ మధ్య ఓ స్పర్శ, కమలేష్ నాగలి సామి నెల్లుట్ల రమాదేవి అశ్రువర్ణం, జగన్నాదం రామమోహన్ మా లెక్కక్కడ కవితకు. ఈ అవార్డు ఎంపికకు న్యాయనిర్ణేతగా ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ మంగారి రాజేందర్ వ్యవహరించారు. త్వరలో విజయవాడ లో జరిగే ప్రేత్యేకసభ లో వీరికి బహుమతి ప్రదానం జరుగుతుంది.

# రాష్ట్ర వ్యాప్తంగా 33 సిసిఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**విజయవాడ,అక్టోబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా 13జిల్లాల్లో 33 సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్ళు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి.ఈ కేంద్రాల్లో క్వింటాకు గరిష్టంగా రూ.7,521 మద్దతు ధరను చెల్లిస్తున్నారు.ఎంపిక చేసిన జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేసారు. జిన్నింగ్ మిల్లులులేని చోట మార్కెట్ యార్డ్‌ల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది.వీటిల్లో రైతులకు సదుపాయాలు ఇతర ఏర్పాట్లుతో సీసీఐతో పాటు మార్కెటింగ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు ఒక కార్యచరణ ప్రణాళికను సిద్దం చేసారు. మండలాల వారిగా వ్యవసాయశాఖ ఇచ్చిన సగటు దిగుబడల అంచనాల ఆధారంగా సీసీఐ కొనుగోళ్ళను చేస్తోంది.కొనుగోలుచేసిన ఏడు రోజుల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమవుతుంది.రాష్ట్రంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం 3.89లక్షలు హెకార్టులుగా ఉంది. క్వింటాకు మద్దతు ధర రూ.7,521గా ఉంది.గత సీజన్‌లో పత్తికి మద్దతు ధర రూ.7,020గా ఉంది.

మద్దతు ధరకు అమ్ము కోవాలంటే పత్తిరైతు తప్పని సరిగా రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

ఈ- పంట ఆధారంగా సాగు,విస్తీర్ణ, దిగుబడి అంశాలు ఆన్‌లైన్‌లో ఉండాయి.సేవా కేంద్రం ఇచ్చిన నమోదు పత్రం ఆధారంగా రైతు కోరుకున్న కొనుగోలు కేంద్రానికి వెళ్ళి తన సరుకు అమ్ముకోవచ్చు.

# బ్రహ్మోత్సవాల్లో ప్రతి భక్తుడికి భద్రత !

- 5,145మంది పోలీసులతో తిరుమల, తిరుపతిలో పటిష్టనిఘా
- 2,700సిసికెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ
- తిరుమలలో డిజిపి ద్వారకాతిరుమలరావు

**తిరుమల,అక్టోబర్ 01ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో మరో మూడురోజుల్లో మొదలుకానున్న ఏడు కొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రతి భక్తుడికి పటిష్టమైన భద్రత కల్పిస్తామని, 5,145మంది పోలీసుఅధికారులు, పోలీసులతో తిరు మల, తిరుపతిలో పూర్తిస్థాయిలో నిఘా ఉంచామని రాష్ట్ర పోలీసుబాస్ డిజిపి సిహెచ్.ద్వారకతిరుమలరావు వెల్లడిం చారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు సామాన్యభక్తులకు ఇబ్బంది కలగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. ఈ దఫా తిరుమలలో 2,700 అధునాతన సిసికెమెరాలతో నిరంతరం అనుమానిత వ్యక్తుల కదలిలపై నిఘా ఉంచుతామన్నారు. తిరుమల కొండపై జిఎన్‌సి టోల్‌గేట్ చేరుకున్నప్పటినుండి ఎక్కడకు వెళ్ళినా...ఉన్నా ప్రతి ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఈనెల 4వతేదీనుండి 12వతేదీ వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల భద్రతపై, భక్తులకు కల్పించే సౌకర్యాలు, పోలీసుశాఖ పరంగా తీసుకున్న భద్రత ఏర్పాట్లపై మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రాష్ట్ర డిజిపి ద్వారకతిరుమలరావు, అనంతపురం రేంజి డిఐజి షిమోషిభాజ్‌పేయి. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ ఎస్.శ్రీధర్, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్‌తో కలసి తిరుమల ఆలయ మాఢవీధులు, ఆలయం,గ్యాలరీలు తనిఖీ చేశారు. అనంతరం భక్తులకు భద్రతపరంగా తీసుకుంటున్న చర్యలు, బ్రహ్మోత్సవాలు మొదటిరోజు 04వతేదీ శుక్రవారం తిరుమలకు వస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖులకు భద్రత అంశాలపై గోకులం విశ్రాంతి భవనంలో మీడియాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ తిరుమలలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సమయంలో తొమ్మిది రోజులు 3,881మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. వీరేగాక అదనంగా 8వతేదీ మంగళవారం గరుడసేవరోజు అదనంగా 1,300మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గరుడసేవ రోజు తిరుమలకు ద్విచక్రవా హనాలు అనుమతించడం లేదన్నారు. తిరుమలలో 24 పార్కింగ్ స్థలాలను గుర్తించామని, 8వేల వాహనాలను పార్కింగ్ చేయడానికి వీలుగా పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేయడం జరిగిం దన్నారు. బ్రహ్మోత్సవాల్లో నేరాల నియంత్రణకు అనుభవజ్ఞులైన క్రైమ్ పార్టీ పోలీసులు, అధికారులను నియమిం చామన్నారు. క్రైమ్ పోలీసులతో సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచి, అసత్యప్రచారాలు, తప్పుడు వదంతులు ప్రసారం కాకుండా చర్యలు తీసు కుంటున్నట్లు డిజిపి తెలిపారు. తిరు మలలో భక్తుల సౌకర్యార్థం సబ్‌కంట్రోల్ రూమ్‌లు మరిన్ని అందుబాటులో ఉంటాయన్నారు. నాలుగు మాఢవీధుల్లో భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడం, వెలుపలకు రావడం సమయాల్లో తొక్కిసలాట జరగకుండా రోప్ పార్టీలతో పోలీసులతో పటిష్ట చర్యలు ప్రణాళికా బద్దంగా ఉంటాయన్నారు. ఇన్నర్‌రింగురోడ్డునుండి గ్యాలరీల్లోకి భక్తులను క్షుణ్ణంగా తనిఖీచేసిన తరువాత అనుమ తించడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మతిస్థిమితంలేని వాళ్ళకు తప్పని సరగా జియో ట్యాగింగ్ వేస్తామన్నారు. భక్తుల భద్రత ధ్యేయంగా ఈ సారి పోలీసులు ప్రత్యేకంగా పటిష్టంగా విదులు నిర్వహిస్తారని ద్వారకతిరుమలరావు తెలిపారు.



# నేడు బందరులో సిఎం చంద్రబాబు పర్యటన

**విజయవాడ అక్టోబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్టణం(బందరు)కుఈ నెల 2వ తేదీన సీఎం చంద్రబాబు వస్తున్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మచిలీపట్నం నగరానికి విచ్చేయుచున్న నేపథ్యంలో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఆబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి ఆర్ గంగాధర్ రావులతో కలిసిమంగళవారం వేకువ జామున నుండి నగరంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. తొలుత మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలతో కలిసి నేషనల్ డిగ్రీ కళాశాలలో హెలిపాడ్ ఏర్పాట్లు కళాశాల బయట రహదారి వెంబడి చెత్తాచెదారాలను తదుపరి డంపింగ్ యార్డ్‌ను మూడు స్తంభాల సెంటర్ , కోనేరు సెంటర్ మీదుగా లేడీస్ క్లబ్ టిటిడి కళ్యాణ మండపం, రైతు బజారు సుందరయ్య నగర్ ముస్తా ఖాన్ పేట తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రాకపోవల గురించి మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ఎస్పీతో చర్చించారు. కళాశాలలో గడ్డి మొక్కలను తొలగించాలని హెలిప్యాడ్ కళాశాల ఆవరణ అంతా ఎత్తు పల్లాలులేకుండా చదును చేయాలని కళాశాల బయట రహదారి మార్గంలో గుంతలు లేకుండా సరిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మునిసిపల్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మంత్రి కలెక్టర్ ఎస్పీ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ చంద్రశేఖరరావు అదనపు ఎస్పీ బివిడి ప్రసాద్ డిఎస్పీ సుభాని మచిలీపట్నం పెడన ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు గోపాల్ రావు వెంకటేశ్వరరావు, కళాశాల కరస్పాండెంట్ పి కుంటుంబరావు, ఘన వ్యర్థాల నిపుణులు ఉదయ్ సింగ్ జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీచైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మున్సిపల్ మాజీ చైర్మన్ బాబా ప్రసాద్ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# హోం, రక్షణ శాఖల పార్లమెంటరీ కమిటీల్లో సభ్యునిగా విజయవాడ ఎంపి



కేశినేని శివనాథ్

**విజయవాడ అక్టో బరు 1 ప్రభాత వార్త ప్రతినిధి:** పార్ల మెంటరీ స్థాయీ సంఘా లను పునర్ వ్యవస్థీకరిస్తూ 24 కొత్త కమిటీలను ఏర్పాటు చేసినట్లు లోక్ సభ సెక్రటరీ జనరల్ తెలిపారు. ఈ వివరాలను లోక్ సభ సెక్రటరీ జనరల్ ఇటీవల పి.సి. మోడీ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వివిధ కమిటీల్లో తెలుగు రాష్ట్రాల నుంచి స్థానం దక్కించుకున్నారు. అందులో ముఖ్యంగా విజయవాడ లోక్ సభ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ హోం శాఖ రక్షణ శాఖ కమిటీల్లో సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని గెజిట్ ద్వారా తెలియచేశారు.

# దసరా సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 1,ప్రభాతవార్త:** ఈ నెల 2వ తేదీ నుండి దసరా శరన్నవరాత్రులు జరగనున్న సందర్భంగా భక్తుల సౌకర్యార్ధం ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు పేర్కొ న్నారు. హైదరాబాద్ నుండి చెన్నై వెళ్ళే భారీ వాహనాలు హైదరాబాద్, నార్కెట్ పల్లి,నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగు రాళ్ళ, అద్దంకి,మేదరమెట్ల మీదుగా చెన్నైకు చేరుకోవాలని తెలిపారు. తేలిక వాహనాలు హైదరాబాద్,ఇబ్రహీంపట్నం రింగ్,గొల్లపూడి వై జంక్షన్,స్వాతి జంక్షన్, కనకదుర్గ ఫ్లై ఓవర్,పిఎన్‌బిఎస్ ఇన్‌గేట్, కృష్ణలంక హైవే,వారధి జంక్షన్,కనకదుర్గమ్మ వారధి,తాడేపల్లి మీదుగా చెన్నైకు వెళ్ళాలని తెలిపారు. చెన్నై నుండి హైదరాబాద్‌కు వెళ్ళే భారీ వాహనలు మేదరమెట్ల,అద్దంకి, పిడుగురాళ్ళ,మిర్యాలగూడ,నల్గొండ,నార్కట్‌ప ల్లి,హైదరాబాద్‌కు చేరుకోవాలన్నారు. తేలిక పాటి వాహనాలు చెన్నై,గుంటూరు, తాడేపల్లి, కనకదుర్గ వారధి,కృష్ణలంక హైవే,కనకదుర్గ ఫ్లై ఓవర్,స్వాతి జంక్షన్,గొల్లపూడి వై జంక్షన్,ఇబ్రహీంపట్నం రింగ్ మీదుగా హైదరాబాద్ చేరుకోవాలని పేర్కొన్నారు. హైదరాబాదు నుండి విశాఖకు వెళ్ళే భారీ వాహనాలు హైదరాబాద్,ఇబ్రహీంపట్నం రింగ్,జి.కొండూరు,మైలవరం,నూజివీడు,హన ుమాన్ జంక్షన్ , ఏలూరు, విశాఖపట్నం చేరుకోవాలన్నారు. హైదరాబాద్ నుండి విశాఖకు వెళ్ళే తేలికపాటి వాహనాలు హైదరాబాద్,ఇబ్రహీంపట్నం రిగ్,గొల్లపూడి వై జంక్షన్,అట్‌కిన్‌సన్ హైస్కూలు రోడ్, ఊర్మిళానగర్, కబేళా సెంటర్,సివిఆర్ ఫ్లై ఓవర్,వైవి రావ్ ఎస్టేట్ సర్కిల్,పైపుల రోడ్,కండ్రిక జంక్షన్,ఓఆర్ఆర్ బొడ్డపాడు ఆర్‌యుబి,ఔటర్ రింగ్ రోడ్,ముస్తాబాద,బీబీ గూడెం,చిన్న అవుటపల్లి,16వ నెంబరు జాతీయ రహదారి మీదుగా విశాఖకు చేరుకోవాలని తెలిపారు. విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు వెళ్ళే భారీ వాహనాలు వాహనాలు ఏలూరు,హనుమాన్‌జంక్షన్, నూజివీడు,మైలవరం,జి.కొండూరు,ఇబ్రహీంప ట్నం రింగ్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళాలని తెలిపారు. విశాఖ నుండి హైదరాబాద్‌కు వెళ్ళే తేలికపాటి వాహనాలు విశాఖపట్నం,ఏలూరు, హను మాన్‌జంక్షన్,గన్నవరం,చైతన్య టెక్నోస్కూలు కటింగ్,కోనయ్య చెరువు,బీబీ గూడెం, ముస్తాబాద,నున్న ఆర్‌యుబి సర్వీస్ రోడ్,కండ్రిక జంక్షన్,పైపుల రోడ్,వైవిరావ్ ఎస్టేట్,పాముల కాలువ ఓఆర్ఆర్ ఆర్‌యుబి సర్వీస్ రోడ్,షబాద్ ఆర్‌యుబి సర్వీస్ రోడ్,గొల్లపూడి వై జంక్షన్,ఇబ్రహీంపట్నం రింగ్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకోవాలని తెలిపారు. విశాఖ నుండి చెన్నై వెళ్ళే భారీ వాహనాలు విశాఖపట్నం,హనుమాన్‌జంక్షన్ బైపాస్,గుడివా,పామర్రు,అవనిగడ్డ,పెనుమూ డి వంతెన ,రేపల్లె,బాపట్ల,చీరాల, త్రోవగుంట,ఒంగోలు మీదుగా చెన్నైకు వెళ్ళాల న్నారు. తేలికపాటి వాహనాలు విశాఖపట్నం, గన్నవరం నిడమానూరు,రామవరప్పాడు రింగ్,మహానాడు జంక్షన్,బెంజి సర్కిల్ పాత ఫ్లై ఓవర్,స్క్రూ బ్రిడ్జి,వారధి జంక్షన్,కనకదుర్గ వారధి జంక్షన్,తాడేపల్లి మీదుగా చెన్నై వెళ్ళాలని తెలిపారు. ఒకవేళ రామవరప్పాడు రింగ్ వద్ద భారీ ట్రాఫిక్ ఉంటే అక్కడి నుండి ఎనికేపాడు పావని కటింగ్,తాడిగడప 100 అడుగుల రోడ్,తాడిగడప సెంటర్,ఎంజి రోడ్,బెంజి సర్కిల్,స్క్రూ బ్రిడ్జి,వారధి జంక్షన్,కనకదుర్గ వారధి జంక్షన్,తాడేపల్లి మీదుగా చెన్నై వైపుకు మళ్ళించబడతాయని ఆయన స్పష్టం చేశారు. చెన్నై నుండి విశాఖ వెళ్ళాల్సిన భారీ వాహనాలు చెన్నై,ఒంగోలు ,త్రోవగుంట,చీరాల,బాపట్ల,రేపల్లె,పెనుమూడి వంతెన,అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్‌జంక్షన్ బైపాస్,ఏలూరు మీదుగా విశాఖపట్నంకు చేరుకోవాలని తెలిపారు. తేలికపాటి వాహనాలు చెన్నై, విశాఖపట్నం, గుంటూరు,కనకదుర్గ వారధి, వారధి జంక్షన్,స్క్రూబ్రిడ్జి,బెంజి సర్కిల్ న్యూ ఫ్లై ఓవర్,మహానాడు జంక్షన్, రామవరప్పాడు రింగ్,నిడమానూరు,గన్నవరం మీదుగా విశాఖకు చేరుకోవాలని పేర్కొన్నారు. గుంటూరు నుండి విశాఖకు వెళ్ళే భారీ వాహనాలు గుంటూరు,బుడంపాడు, తెనాలి, వేమూరు,కొల్లూరు,వెల్లటూరు జంక్షన్, పెనుమూడి వారధి,అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ బైపాస్, ఏలూరు మీదుగా విశాఖకు వెళ్ళాలని సూచించారు. గుంటూరు నుండి విశాఖకు వెళ్ళాల్సిన తేలికపాటి వాహనాలుగుంటూరు, కనకదుర్గ వారధి,వారధి జంక్షన్,స్క్రూబ్రిడ్జి, బెంజి సర్కిల్ కొత్త ఫ్లై ఓవర్,మహానాడు జంక్షన్,రామవరప్పాడు రింగ్,నిడమానూరు, గన్నవరం మీదుగా విశాఖకు వెళ్ళాలని తెలిపారు. విశాఖపట్నం నుండి గుంటూరుకు విశాఖపట్నం, ఏలూరు,హనుమాన్ జంక్షన్ బైపాస్, గుడివాడ, పామర్రు, గుడివాడ,పెను మూడి వారధి,వెల్లటూరు, కొల్లూరు, వేమూరు, తెనాలి,బుడంపాడు మీదుగా గుంటూరుకు చేరు కోవాలని తెలిపారు. విశాఖ నుండి గుంటూ రుకు వెళ్ళాల్సిన తేలికపాటి వాహ నాలు విశాఖపట్నం, గన్నవరం, ఎనికేపాడు, రామవరప్పాడు రింగ్,మహానాడు జంక్షన్, బెంజి సర్కిల్ కొత్త ఫ్లై ఓవర్,స్క్రూ బ్రిడ్జి, వారధి జంక్షన్,కనకదుర్గ వారధి, మంగళగిరి విశాఖకు వెళ్ళాలని సూచించారు. హైదరాబాదుచెన్నై వెళ్ళే భారీ వాహనాలు హైదరాబాద్, నార్కట్‌పల్లి, నల్గొండ,మిర్యాల గూడ,నడికుడి,పిడుగురాళ్ళ,అద్దంకి,మేదరమె ట్ల చెన్నైకు చేరుకోవాలని తెలిపారు.

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/ bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

SCAN ME

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-10-24) అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL8091069, 8676853. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL8687816, 8810228. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7390338, 8568993, 8618908, 8713348, 8767072, 8766065, 8794681, 8813934, 8835607. శృంగవరపు - కోట; PBW6SGL8435762, 8643852, 8755711, 8823005. తణుకు - వెలుపురు రోడ్; P6I4SGL8825681. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL8678371, 8678529, 8766040, 8778159. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7757945, 8409605, 8584993, 8643536, 8643305, 8656209, 8676567, 8676807, 8693596, 8805550, 8808864. వైజాగ్ - మధురవాడ; PI93SGL8701150, 8752931. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL8657524, 8674089, 8754322, 8766703, 8809840, 8838835, 8838641, 8838979, 8834919, 8839665. (14-10-24) అమలాపురం - మైన్ రోడ్; PGC2SGL8627765, 8675177. అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL8514025, 8532586, 8551528, 8572076, 8579655, 8658277, 8671369, 8808183. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PE01SGL8544391, 8550441, 8619103, 8682888, 8699067, 8707769, 8775759, 8790752, 8807278. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL8184632, 8566730, 8644511, 8665889, 8694732, 8806215. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL8217376, 8217207, 8571133, 8567892, 8601079, 8606330, 8624773, 8628293, 8629805, 8625047, 8658436, 8658168, 8660576, 8672500, 8688981, 8722381, 8741627, 8749958, 8749478, 8749677, 8768241, 8780464, 8791292, 8813633, 8825706, 8826053, 8836996, 8835880, 8840383, 8840156, 8835968, 8834886. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL8527581, 8593423, 8619438, 8674813, 8695131, 8712872, 8763908, 8808915, 8808319. వైజాగ్-పాత గాజువాక; PB47SGL8577679, 8671528, 8723920, 8766592, 8767027, 8812990, 8805372, 8826549, 8834292, 8834508, 8835509, 8837255, వైజాగ్ - పెద్దవాల్తేర్; PI56SGL8555792, 8608241, 8617131, 8624291, 8629060, 8643631, 8656381, 8729542, 8729905, 8729777, 8729685, 8736658, 8765222, 8809835. (15-10-24) కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL8527531, 8814125, 8834548. గుడివాడ; P563SGL6282590, 8606708, 8602416, 8615138, 8615512, 8615763, 8626569, 8642941, 8662338, 8707442, 8764225, 8826416. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL8712863, 8773510. సుళ్ళూర్‌పేట-పాండు రంగ స్ట్రీట్; PBW7SGL8528398, 8565821, 8570590, 8616563, 8623980, 8714023, 8737061, 8765997, 8796725, 8808339, 8806199, 8822480. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL8565857, 8571955, 8581240, 8665096, 8686232, 8688655, 8728042. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL8544281, 8550728, 8644994, 8678526, 8740590, 8754336, 8756485, 8806585, 8827626, 8827371, 8828047. విజయవాడ-మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL8606261, 8709291, 8768063, 8768362, 8807145. వైజాగ్ - బీజీఎల్; P408SGL8525874, 8532826, 8529020, 8543377, 8540063, 8545496, 8541648, 8540605, 8545350, 8550809, 8552883, 8580110, 8603789, 8613758, 8617494, 8616454, 8652234, 8652584, 8688012, 8688289, 8707143, 8723441, 8735924, 8751186, 8762107, 8793594, 8811892, 8826729, 8827783, 8827787, 8838586, 8842160, 8841757, 8839004, 8838709. వైజాగ్-డాబాగార్డెన్స్; PI55SGL8549627, 8583525, 8589912, 8666171, 8666456, 8780310. వైజాగ్-పెందుర్తి; PI92SGL8424505, 8543309, 8539729, 8571543, 8582512, 8614303, 8641667, 8654281, 8668481, 8661469, 8677436, 8683954, 8685777, 8683303, 8689863, 8694489, 8713183, 8715869, 8736991, 8737473, 8751959, 8757022, 8748018, 8749931, 8767483, 8766934, 8761789, 8805075, 8818933, 8838772, 8838639, 8834748, 8837349. విఝియనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL8566110, 8811843. (16-10-24) చీరాల-సంత బజార్; P6R9SGL8531896, 8570665, 8662335, 8662483, 8677094, 8676695, 8677209, 8676883, 8780222, 8787989. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL8551170, 8706475, 8808032. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL8279550, 8585433, 8619258, 8695597, 8809121, 8810691. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL8534005, 8615241, 8615026, 8628185, 8717142, 8715154, 8753742, 8769631, 8769495, 8765731, 8781246, 8827376, 8841442. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225849, 8225183. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL8554283, 8725425, 8808226, 8808440, 8836965. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 8672343, 8672577, 8775349. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; P525SGL8069632, 8604142, 8750915, 8789997, 8838298. జయవాడ-భవానీపురం; PMB1SGL8539497, 8571622, 8780380. విజయవాడ-గురునానక్ కాలోనీ; PGH4SGL8543427, 8551106, 8639051, 8735257, 8837308. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL8617357, 8645893, 8663306, 8701758, 8778968. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL8552240, 8555684, 8694979, 8712181, 8713849, 8725850, 8812125. (17-10-24) జంగారెడ్డిగూడెం-ఏలూరు మైన్ రోడ్; PU29SGL8540561, 8571854, 8641064, 8644548, 8665382, 8711194, 8723891, 8726832, 8749941, 8795284, 8795131, 8794899, 8807785, 8838880, 8835322, 8835502. కర్నూల్ - గాంధీ నగర్; P482SGL8628324, 8628217, 8628062, 8661719, 8766389, 8810454. నెల్లూరు; P468SGL8320471, 8551164. పీలేరు - కడప రోడ్; PEG3SGL8584141, 8583771, 8584259, 8612465, 8644923, 8658935, 8671842, 8775721, 8776197, 8792107, 8835673, 8834726, 8835537. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL8149793, 8542413, 8569935, 8565952, 8592814, 8619253, 8638820, 8699998, 8714181, 8742379, 8755709, 8826277, 8839626. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL8690485, 8684926, 8688306, 8755391. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL8227042, 8526158, 8603191, 8684493. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL8187871, 8189864, 8191930, 8212183, 8607439, 8724957, 8735594, 8736717, 8750090, 8766023, 8764182, 8774274. వైజాగ్-కూర్మన్నపాలెం; PI57SGL8552057, 8605752, 8672120, 8688163, 8725736, 8738048, 8735591, 8748125, 8794690, 8805850, 8823695. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL8616483, 8642082, 8645001, 8748151. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL8528528, 8531754, 8601574, 8618583, 8696160, 8700973, 8790333, 8792697. ఝియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL8574233, 8574572, 8605544, 8599992, 8619147, 8628652, 8695519, 8742837, 8792616, 8810903. (18-10-24): గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8822247. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL8664143, 8666332, 8663896, 8823839, 8838227, 8839238. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL7470243, 8539551, 8565218, 8591314. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL8533828, 8537572, 8551789, 8591684, 8591080, 8601382, 8668260, 8673078, 8673716, 8677682, 8683913, 8684584, 8684720, 8683554, 8697939, 8698143, 8694586, 8836941, 8837703, 8839173. తుని - సినిమా రోడ్; PBW9SGL8590772, 8592550, 8667496, 8667936, 8708551, 8740894, 8814647. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL8651986, 8790298. (21-10-24) నరసారావుపేట్-అరుండేల్‌పేట్; P6W7SGL8614217, 8612255, 8614757, 8614870, 8614423, 8645855, 8642744, 8672055, 8675877, 8677215, 8688893, 8697720, 8697226, 8714879, 8736518, 8752607, 8752058. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8687406, 8722970. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL8297692, 8618168, 8734610. (22-10-24): GUDUR; గూడూర్; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటేబుల్ మార్కెట్; PBV9SGL8738556, 8752402. గుంటూర్ - కొత్తపేట; P73FSGL8812630. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL8738693. తిరుపతి; P442SGL8223622, 8538995, 8538740, 8542480, 8542321, 8542029, 8538870, 8557111, 8707061, 8707649, 8778854. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL8600408, 8825785.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు
సాధించలేడు.
గొప్పపనులు చేపట్టలేడు.

-ఉడ్రోవిల్సన్

# గాంధీయిజం టు బ్రాందీయిజం!

కరంచంద్ నేడుండీనా ఈ నిషా బంద్ కాకుండేనా అన్నాడు ఆనాడు ఒక కవి. నిజానికి మద్యనిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం.అఖిల భారత కాంగ్రెస్ సమావేశాల్లో ఎన్నోసార్లు ఈ మేరకు తీర్మానాలు కూడా చేశారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలోనే మొట్ట మొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం. ఆనాడు తాగుబోతులంటేనే ఏమాత్రం గౌరవ భావాలు ఉండకపోయేవి. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరిస్తున్నట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమంది లోకి రావడానికి ఏమనుకుంటారోననే సిగ్గు, బిడియం ఉండేది. తాగుబోతుల విషయంలో ఆనాటి ప్రభుత్వాలు, నేతలు ఎంతో కఠినంగా వ్యవహరించేవారు. దొంగసారా, మద్యం అమ్మకందార్లపై పాలకులు ఎంతో దృఢవైఖరి అవలంబించేవారు. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. ఆదాయం కోసం ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి,ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. గాంధీవారసులమని చెప్పుకునే పెద్దలే ఇందుకు పాల్పడడం దురదృష్టకరం. ఏమి చేసి అయినా మద్యం ద్వారా ఆదాయాన్ని ఎంత వీలైతే అంత పెంచుకోవాలనే ధ్యేయంగా విధానాలు, అమలులో కూడా వెసులుబాటు కల్పించగలుగుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి బయటపడని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామం రాష్ట్రంలో దుర్భిని పెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపుల విధానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత వాడవాడకు కుగ్రామాల్లో సైతం మద్యం అమ్మకాలు ఊపందుకున్నాయి. రికార్డులపరంగా సారాను నిషేధించారు. కానీ అమలు చేసే త్రికరణశుద్ధి పాలకులకు లేకపోవడంతో సారా, గుడంబా విస్తరించిపోతున్నది. పొరుగునున్న రాష్ట్రాల నుంచి దొంగసారా పెద్దఎత్తున తరలివస్తున్నది. నాటుసారా, గుడంబా తయారీ ఒక కుటీర పరిశ్రమగా మారిపోయింది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలను పగులకొట్టి కేసులు పెడుతున్నారు. కేసులన్నా, దాడులన్నా అసలు ఎక్సైజ్ అధికారులంటే భయభక్తులు లేకుండాపోయాయి. ఒకనాడు సారా వ్యాపారులపై ఉక్కుపాదం మోపి గడగడలాడించిన ఎక్సైజ్ అధికారులు వానపాముల్లా కాలం గడుపుతున్నారు. అందుకే ఈ అక్రమ సారా వ్యాపారాన్ని ఎలాగో ఆపలేమని కొందరు మద్యం వ్యాపారులు మద్యం పేరుతో చీప్ లిక్కర్‌ను తయారు చేసి నాటు సారా తాగే వారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే రంగు కలిపిన నాటుసారా రెక్టిపై స్పిరిట్‌లో నీళ్లు కలిపి రంగుపొడి చల్లి సీసాల్లో నింపితే చీప్ లిక్కర్ అవుతుంది. తగిన పరిమాణంలో నీళ్లు కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లినా, ఖాళీ సీసాలు శుభ్రంగా కడగకపోయినా, కలుషిత నీరు కలిపినా చీప్ లిక్కర్ కాస్త విషతుల్యం అవుతుంది. దీనికితోడు కిక్ బాగా ఉండాలని కొందరు వ్యాపారులు రసాయనికాలు చివరకు పెస్టిసైడ్స్ కలుపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో అమ్ముతున్న మద్యంలో చీప్ లిక్కర్‌దే అగ్రస్థానంలో ఉంది. చిప్ లిక్కర్ తాగి లక్షలాది మంది నిరుపేదలు ఆస్పత్రుల పాలవుతున్నారు. మరికొందరు కృంగికృశించి మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరికి ఊపిరితిత్తుల వ్యాధులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా సోకుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా మద్యం తాగి మరణించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఎన్నో వేలాది కుటుంబాలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చిదిమేస్తున్నది. 2012-22 వరకు దేశవ్యాప్తంగా మద్యం, సారా కల్తీ మూలంగా పన్నెండువేల మందికిపైగా మరణించినట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. మొన్న తమిళనాడులో కళ్లకుర్చిజిల్లా కర్ణాపురానికి చెందిన దంపతులు ఇరువురు కల్తీ సారా తాగి చనిపోయారు. ఈ దుర్ఘటన జరిగినా అక్కడి ప్రభుత్వం ఏ మాత్రం అప్రమత్తం కాలేదు. పైగా ఆ భార్యభర్తలు చనిపోయింది కల్తీసారా వల్లకాదని సాక్షాత్తు ఆ జిల్లా కలెక్టరే ప్రకటించారు. దాంతో మృతుల అంత్యక్రియలో పాల్గొన్న కర్ణాపురం గ్రామస్తులు అదే సారాను తాగారు. ఆరోగ్యం విషమించి యాభై మందికిపైగా మృతి చెందారు. ఆ తర్వాత ప్రభుత్వం అప్రమత్తమై కలెక్టర్‌ను బదలీ చేయడం లాంటి చర్యలేవో తీసుకుంది. గత యేడాది ఉత్తర తమిళనాడులో కల్తీసారా భూతం ఇరవైరెండు మందిని బలిగొన్నది. ఇక మద్యంమత్తులో జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. దేశంలో జరుగుతున్న వేలాది రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యంమత్తులోనే ఉన్నారనే విషయం అధికారుల దర్యాప్తులోనే బయటపడుతున్నది. ఇక మహిళలపై జరుగుతున్న నేరాల్లో కూడా నిందితులు మద్యంమత్తులో ఉన్నవారేననే విషయం అందరికి తెలిసిందే. ఇప్పటికైనా ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని మట్టుబెట్టేందుకు పాలకులు నడుం కట్టాలి. అప్పుడే మహాత్ముడిని మరిచిపోలేదంటూ యేటా తామెంతో ఘనంగా నిర్వహిస్తున్న గాంధీ జయంతి, వర్ధంతులకు ఒక అర్థం ఉంటుంది.

నిన్నటి తప్పుల గురించి కాని, రేపు రాబోయే కష్టం గురించి కాని దిగులుపడడమే అతి గొప్ప కాలహరణం.



మహాత్మాగాంధీ

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## బతుకమ్మను గౌరవించాలి

తెలంగాణాలో బతుకమ్మ పండుగ ఎంతో పవిత్రమైనది శ్రేష్టమైనది. ఇది ఎన్నో తరాలుగా మహిళలు అత్యంత పవిత్రంగా చేసుకునే పండుగ. నాడు ఈ పండుగ ఎంతో గొప్ప సాంప్రదాయకంగా ఉండేది. కానీ ఈ పండుగను కలుషితం చేస్తున్నారు. దాండియా, గర్బా డిజెలంటూ మన తెలంగాణా ఆచారాలను మంట గొలుపుతున్నారు. ముఖ్యంగా నేటితరం యువతులు డిజెలుపెట్టుకుని కుప్పి గంతులు వేస్తూదాన్ని బతుకమ్మలకు అనువయిస్తున్నారు. ఇది విషసంస్కృతి, అసలు పండుగ అంటే ఆనాటి సంప్రదాయ దుస్తులు ధరించి నాటి తరానికి చెందిన పాటలను పాడుతూ దానికి అనుకూలంగా నృత్యం చేస్తారు. అదే అసలైన బతుకమ్మ పండుగ. మన తెలంగాణా ఆచారాలను పాటించడం ద్వారా తరువాత తరానికి దీనిని అందించే అవకాశం ఉంటుంది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## పేదల ఆకలి పట్టని రేషన్ డిపోలు

ఆంధ్రప్రదేశ్ ప్రజాపంపిణీవ్యవస్థ ద్వారా అర్హులైన పేదలకు ఉచిత బియ్యంతోపాటురాయితీపై కందిపప్పు, పంచదారను కూడా సరఫరాచేయాల్సి ఉండగా గత నాలుగైదు నెలలుగా కార్డుదారులకు కేవలం ఒక్క బియ్యం మాత్రమే సరఫరా చేస్తూ కొన్ని ప్రాంతాల్లో అరకొరగా పంచదార ఇస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో రేషన్ డిపోలు, గోదాముల్లో తనిఖీలు చేపట్టినప్పుడు పేదలకు ఇచ్చేపంచదార,అంగన్వాడీలకు ఇచ్చేకందిపప్పు, నూనె ప్యాకెట్లు బరువు తక్కువగాఉన్నట్లు గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా కందిపప్పు, పంచదార,నూనె ఇతర ప్యాకెట్ల పంపిణీ నిలిపివేయాలని మంత్రి అధికారుల్ని ఆదేశించారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ఆన్‌లైన్ గేమ్స్‌పై నిషేధం విధించాలి

రాష్ట్రంలో ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్,బెట్టింగ్‌లపై నిషేధం ఉన్నప్పటికీ చాలా మంది విరివిగా ఆడుతున్నారు. విపిఎన్ సాయంతో లొకేషన్ మారుస్తూ వినియోగిస్తున్నారు. ఈ ఆన్‌లైన్ గేమ్స్ వల్ల యువత డబ్బును కోల్పోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. దీనిపై ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలి.

-ఎం.ముత్యం రెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

## మానవత్వం చూపాలి

ప్రతీ సంవత్సరం ఆనవాయితీగా అక్టోబరు రెండవతేదీన మహాత్మాగాంధీ ఫొటోలకు విగ్రహాలకు పూల దండలతో అలంకరించి ఎవరికీ తోచింది వారు కాసేపు మాట్లాడి మమ అనిపిస్తున్నారే కాని ఆ మహానుభావుడి ఉన్నత ఆశయాలైన సత్యం, అహింసలకు ఏనాడో తిలోదకాలు ఇచ్చేశాము. ఆడది అర్ధరాత్రి ఏ అవరోధం లేకుండా బయట తిరగగలగినప్పుడే మనకు సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్టని మన జాతిపిత అన్న మాటలు వాస్తవ రూపం దాల్చాయా అని మనంప్రశ్నించుకుంటే ఏ సమాధానం దొరుకుతుందో తెలియంది కాదు. గాంధీని మహాత్ముడని రవీంద్రనాథ్ ఠాగూర్ చేత కీర్తింపబడినా, ఫాదర్ ఆఫ్‌ది నేషన్ అని నేతాజి చేత పొగడబడినా వాటి విలువలను మనం ఎంత వరకు కాపాడుకుంటున్నామో ప్రశ్నించుకోవాలి. మానవత్వం ప్రదర్శించని వారు మహాత్ముని వారసులనిపించుకోరు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## వీరు నాయకులేంటి?

ఏకొద్ది మందో తప్ప లోక్‌సభకు ఎన్నికయిన సభ్యులు, మంత్రులు విద్యావంతులే అయినా వింత పశువుల్లా ప్రవర్తిస్తున్నారు. రెచ్చిపోతున్నారు. రంకెలు వేస్తున్నారు. సంస్కారం లేకుండా, ఎవరేం అనుకుంటారో అనే ఆలోచన చేయకుండా ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు. నాలుకకోయండి డబ్బులిస్తాం చంపేయండి సంతోషిస్తాం అంటూ వారిని తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. ఈ విమర్శలు వినడానికి కర్ణకఠోరంగా ఉంటున్నాయి. మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని, లైంగికంగా వేధించిన వారిని హంతకులను కాపాడుకున్న వారి నోటి నుంచి ఇలాంటి మాటలు కాక మంచి మాటలు ఎలా వస్తాయి?

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఆన్‌లైన్ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలి

సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులను దాఖలు చేయడానికి ఆన్‌లైన్ పోర్టల్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలి. ఇదే విషయంపై జాతీయ సర్వోన్నత న్యాయస్థానం గత యేడాది మార్చిలో స్పందించి ఆర్టీఐ వెబ్‌సైట్లను మూడు నెలల్లో అందుబాటులోకి తీసుకురావాలని కోరినా మన రాష్ట్రంతోపాటు మరొక పది రాష్ట్రాల నుండి ఎటువంటి స్పందన రాలేదు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పును ఆయా రాష్ట్రాలు ఆచరించాలి.

-పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు

# కురుక్షేత్రంలో కమలానికి ఎదురుగాలి!

**ప్రజలు మార్పును కోరుతూ తీర్పు ఇవ్వనున్నారని సర్వేక్షకుల అంచనా. పదేళ్ల పాలనకు చరమగీతంపాడి కొత్త శకాన్ని ప్రారంభిస్తారని ఆశిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, లోక్‌దళ్, జననాయక్, జనతాపార్టీ, ఆమ్ ఆద్మీపార్టీతోపాటు బలమైననేతలు, టిక్కెట్లు రానివారు స్వతంత్రులుగా బరిలోకి దిగడంతో బహుముఖ పోటీలలో ఓట్లు చీలి మెజారిటీకి చేటు చేస్తాయేమోనని ప్రధాన పార్టీలు భీతిల్లుతున్నాయి. అయితే కమలం పార్టీపై పెరుగుతున్న వ్యతిరేకత వల్ల ప్రత్యామ్నాయంగా హస్తం పార్టీకి పట్టం కడతారని సర్వేలు ఘోషిస్తున్నాయి. అక్టోబరు 8న ఫలితాల ప్రకటన వరకు వేచి చూద్దాం.**



పతకమూరు దామోదర్ ప్రసాద్

హర్యానా శాసనసభ 90 స్థానాలకు అక్టోబర్ ఐదున ఎన్నికలు జరగనున్న తరుణంలో వివిధ రాజకీయపార్టీలు తమ సత్తా చాటి ఎక్కువ సీట్లు సాధించడానికి రాజకీయ పార్టీలు తమ శక్తియుక్తులన్నీ కేంద్రీకరించాయి. పలు పార్టీలు ఎన్నికల బరిలో నిలిచినా పోటీ ప్రధానంగా అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్య నువ్వానేనా అనే రీతిలో కేంద్రీకృతమైంది. ప్రధాని నరేంద్రమోడీ హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నాయిబ్ సింగ్ సైనీ పలువురు కేంద్ర మంత్రులు, కమలనేతలు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, హర్యానా మాజీముఖ్యమంత్రి, కాంగ్రెస్ దిగ్గజం భూపేంద్ర హుడా , కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రభృతులు వివిధ నియోజకవర్గాలలో బహిరంగ సభలు, ఎన్నికల ర్యాలీలలో ప్రసంగిస్తూ ఎదుటిపార్టీలపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. కేంద్రంలో, హర్యానాలో గత పదేళ్లుగా అధికారం చలాయిస్తున్న బిజెపి మూడో దఫా కూడా కమలం పార్టీని గెలిపిస్తే అభివృద్ధిని, సంక్షేమాన్ని మరింత వేగవంతం చేస్తామని ప్రధాని మోడీ సహా కమలనాధులు హామీలు గుప్పిస్తున్నారు. ఇటీవల జరిగినలోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని 10 స్థానాలకుగాను, బిజెపి, కాంగ్రెస్ చేరి ఐదు స్థానాలు గెలిచి సమ ఉజ్జీలుగా నిలిచాయి. రాజ్యాంగాన్ని పరిరక్షించి దళితుల హక్కులు కాపాడుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని విశ్వసించి రెండు రిజర్వుడు లోక్‌సభ స్థానాలలో ఆపార్టీనే గెలిపించారు. దళితులు 2014, 2019 ఎన్నికలలో మొత్తం 10ఎంపి స్థానాలు గెలిచిన బిజెపి బలాన్ని సగానికి తగ్గించడంలోరాహుల్, మాజీ సిఎం భూపేంద్ర హుడా, ఎఐసిసి కార్యదర్శి కుమారి శైలజ కృతకృత్యులయ్యారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్‌ల మధ్య ఎన్నికల పొత్తు కోసం జరిగిన ప్రయత్నాలు సీట్ల పేచీ కారణంగా సఫలం కానందున ఎవరికివారు పోటీ చేస్తున్నారు. 27 శాతంగా ఉన్న రైతు వర్గం జాట్‌లు,20 శాతం ఉన్న దళితులు, ఏడు శాతంగా ఉన్న ముస్లింలు, ఇతర బడుగు వర్గాలు ఈసారి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతూ ఉండటం హస్తం పార్టీకికలిసివచ్చే అంశమే.గత పదేళ్లుగా కేంద్రంలో హర్యానాలో అధికారం నెరపిననరేంద్రమోడీ, మనోహర్ లాల్ ప్రభుత్వాల రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. ప్రజలు ఈసారి మార్పు కోరుతున్నారని హస్తం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు. మాజీ ఉపప్రధాని శ్రీదేవీలాల్ మనవళ్లు, మునిమనవళ్ల నేతృత్వంలోని భారత జాతీయ లోక్‌దళ్ మాయావతి బహుజన సమాజ్ పార్టీతో, దుష్యంత్ చౌతాలా నాయకత్వంలోని జననాయక జనతా పార్టీ దళితనేత ఆజాద్ సమతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం వల్ల ఆ మేరకు కాంగ్రెస్‌కు వచ్చే దళిత, జాట్ ఓట్లు చీలి తమకు లబ్ధి చూకూరగలదని కమలనాథులు ఆశిస్తున్నారు. అందుకే కమలం పార్టీ ఈసారి పంజాబీ హిందువులు, దళితులు, పట్టణ అగ్రవర్గాలపై, ఇతర పార్టీలలోని అసంతృప్తి వాదులను దువ్వి వారి మద్దతు పొందడానికి ఎన్నో ప్రలోభాలు చూపిస్తోందనే విమర్శలున్నాయి. హర్యానా దేశ రాజధాని ఢిల్లీని మూడువైపులా ఆవరించి ఉండటం వల్ల గురుగ్రాం, ఫరీదాబాద్ వంటి ఎన్నో ప్రాంతాలు రాజధాని ప్రాంతంలో చేరి పారిశ్రామికంగా అభివృద్ధి చెందినా, స్థిరాస్థి వ్యాపారం పెరిగినా నిరుద్యోగ సమస్య తీవ్రంగానే ఉంది. హరితవిప్లవంలో ప్రధాన రాష్ట్రంగా హర్యానా సేద్యపు రంగంలో, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో గణనీయ పురోగతి సాధించినా ఇటీవలి సంవత్సరాలలో ఎరువులు, పురుగుమందులు, ఇతర సాగు ఖర్చులు పెరగ



డం, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అటుంచి కనీస మద్దతు ధరలు రాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటూ దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలకు దిగడం తెలిసిందే. రైతాంగ ఉధృత ఆందోళనలకు జడిసి కేంద్రప్రభుత్వం మూడు వ్యతిరేకచట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదు. దేశజనాభాలో రెండు శాతం ఉన్న హర్యానా ఇప్పటికీ వ్యవసాయ ప్రధాన రాష్ట్రంగానే ఉంది. పంజాబ్, హర్యానా యువకులు ఎక్కువగా భారత సైన్యంలో చేరి దేశంకోసం యుద్ధాలు జరిగినప్పుడు తమ ప్రాణాలర్పించడం తెలిసిందే. అయితే మోడీ ప్రభుత్వం అగ్నివీర్ పేరుతో తాత్కాలిక నియామకాలు చేసి, ఐదేళ్లు దాటాక వారిని తీసేసి తాత్కాలిక ఉద్యోగాలు ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టడంతో సైన్యంలో పూర్తికాలం పనిచేసే అవకాశం, పింఛన్లు ఇతర సౌకర్యాలు లేకుండా వారి కుటుంబ జీవితాలకు భద్రత లేకుండా చేయడంపై యువతలో తీవ్ర ఆగ్రహం పెల్లుబుకుతోంది.నిరుద్యోగ తీవ్రతవల్ల ఇజ్రాయిల్, రష్యా తదితర దేశాలలో ప్రాణాలొడ్డి కిరాయి సైనికులుగా చేరుతూ ఉండటం ఆందోళనకరమని, ఆస్తులు అమ్మి లక్షలు ఖర్చుచేసి ఉద్యోగాల ఆశతో అమెరికా వెళ్లిన యువతఅక్కడ దుర్భర జీవితం గడపాల్సి వస్తోందని అనేకబహిరంగ సభలలో కేంద్రప్రభుత్వంపై రాహుల్‌గాంధీ చేస్తున్న నిశిత విమర్శలు ప్రజలను ముఖ్యంగా యువతను ఆకట్టుకుంటున్నాయి. కాంగ్రెస్ టికెట్ల కేటాయింపులో తన వర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదని గుర్రుగావున ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, కేంద్రమాజీ మంత్రిని బిజెపిలో చేర్చుకోవాలని దళిత ఓట్ల కోసం కమలనాథులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాంగ్రెస్ దళిత బిడ్డకు అన్యాయం చేసిందని, గతంలో మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్య సింధియాకు కేంద్రమంత్రి పదవిఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చిన కమలం పార్టీ ఈసారి కుమారి శైలజకు మంత్రి పదవి ఇవ్వజూపినా ఆమె తాను తుదివరకు కాంగ్రెస్‌లోనే ఉంటానని ప్రకటించి రాహుల్, భూపేంద్ర హుడాతోబాటు మళ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం కాంగ్రెస్‌కు కలిసివచ్చే అంశం. బిజెపి ఈసారి 22మంది బిసిలు, 17మంది ఎస్సీలు, 16మంది జాట్‌లకు టిక్కెట్లు ఇవ్వగా,కాంగ్రెస్ 20మంది బిసిలకు, అత్యధికంగా 28మంది జాట్‌లకు, 17మంది ఎస్సీలకు టిక్కెట్లుఇచ్చింది. దళితులలో 10శాతం ఉన్న జాతవ్‌లకు బిజెపి 8 స్థానాలు, వాల్మీకులకు నాలుగు, ధనక్‌లకు మూడు, బావారియా బాజీగర్ ఉపకులాలకు చేరో స్థానం కేటాయించి జాగ్రత్తగా వ్యవహరించింది. దళితులు అధికంగా ఉన్న 36 స్థానాల్లో కాంగ్రెస్, బిజెపిలు ఒకే కులం వారికి టిక్కెట్లు ఇచ్చాయి. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పిస్తామని రాహుల్ ప్రకటించగా, కనీస మద్దతు ధర అంటే తెలుసా అని కేంద్రహోంమంత్రి అమిత్ షా నిగ్గదీశారు. వృద్ధులకు, వికలాంగులకు నెలకు రూ.ఆరువేలు పింఛన్ ఇస్తామని,మహిళలకు నెలకు రెండువేల రూపాయలు సాయంగా ఇస్తామని కాంగ్రెస్ హామీఇవ్వగా బిజెపి రూ.2100 ఇస్తామని పోటీ హామీఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామనే కాంగ్రెస్ హామీ యువతను విశేషంగా ఆకర్షిస్తోంది.రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని రెండు ప్రధానపార్టీలు హామీఇచ్చాయి. గ్రామీణ పేదలకు ఐదు లక్షల ఇళ్లు నిర్మిస్తామని, ప్రతి కుటుంబానికి రూ.10లక్షల ఆరోగ్యబీమా, 70యేళ్లు నిండిన వారికి మరో ఐదులక్షల అదనపు ఆరోగ్యబీమా కల్పిస్తామని, పల్లెల్లో కాలేజీలకువెళ్లే యువతకు స్కూటర్లు, మోపెడ్లుఇస్తామని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో ముఠా తగాదాలు, అసమ్మతి వల్ల పరిపాలన సజావుగా జరగక అభివృద్ధి అడుగంటిదని, అలాంటి కాంగ్రెస్‌ను గెలిపిస్తే పెట్టుబడులు, పరిశ్రమలు రావని హర్యానా వృద్ధిచెందదని మోడీ హెచ్చరించారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడానికి ఎన్నోవిదేశీ కంపెనీలు ముందుకొస్తున్నాయని, పారిశ్రామికీకరణ వల్ల పేదలు, రైతులు, యువతకు మేలు జరుగుతుందని అభివృద్ధి భారత్ అనే దార్శనిక దృక్పథంతో ఎన్డీయే ప్రభుత్వం విధానాలు రూపొందిస్తున్నామని ప్రధాని వివరించారు. ప్రజలు మార్పును కోరుతూ తీర్పు ఇవ్వనున్నారని సర్వేక్షకుల అంచనా. పదేళ్ల పాలనకు చరమగీతంపాడి కొత్త శకాన్ని ప్రారంభిస్తారని ఆశిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, లోక్‌దళ్, జననాయక్, జనతాపార్టీ, ఆమ్ ఆద్మీపార్టీతోపాటు బలమైననేతలు, టిక్కెట్లు రానివారు స్వతంత్రులుగా బరిలోకి దిగడంతో బహుముఖపోటీలలో ఓట్లు చీలి మెజారిటీకి చేటు చేస్తాయేమోనని ప్రధాన పార్టీలు భీతిల్లుతున్నాయి. అయితే కమలంపార్టీపై పెరుగుతున్న వ్యతిరేకత వల్ల ప్రత్యామ్నాయంగా హస్తం పార్టీకి పట్టం కడతారని సర్వేలు ఘోషిస్తున్నాయి. అక్టోబరు 8న ఫలితాల ప్రకటన వరకు వేచి చూద్దాం.

# పేదలున్న ధనిక రాష్ట్రం తెలంగాణ!



డాక్టర్ తిరుణహరి శేషు

ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితంగా భారతదేశంలో 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2న ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది. ఎన్నో సందేహాలు అపనమ్మకాల నడుమ ఏర్పాటైనరాష్ట్రం దశాబ్దకాలంగా తన ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లను అధిగమిస్తూ తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటుంది. ముఖ్యంగా జిఎస్‌డిపి,తలసరి ఆదాయం పెరుగుదలలో, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో, పేదరిక నిర్మూలనలో రాష్ట్రం పురోగమిస్తున్న తీరు విమర్శకులను సైతం ఆశ్చర్యపరుస్తుంది. ఇటీవల ప్రధాన మంత్రి ఆర్థికసలహా మండలి దేశంలోని ధనిక పేద రాష్ట్రాల జాబితాను ప్రకటిస్తే ధనికరాష్ట్రాలలో ఢిల్లీతరువాత తెలంగాణ రెండవ ధనిక రాష్ట్రంగా నిలిచింది. మొదటిఐదు ధనిక రాష్ట్రాలలో దక్షిణాది నుండి తెలంగాణతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలుకూడా చోటు దక్కించుకున్నాయి. ఆర్థిక సలహా మండలి ప్రకారంగా రాష్ట్రం ఏర్పడేనాటికి దేశ జిడిపిలో తెలంగాణ రాష్ట్రం 3.8శాతం వాటాను కలిగిఉంటే 2023-24నాటికి తెలంగాణ రాష్ట్రం వాటా 4.9శాతానికి పెరగటంతో దేశ అభివృద్ధికి కీలక భాగస్వామ్యంఅందిస్తున్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ కూడా చేరిపోయింది.రాష్ట్రం ఏర్పాటైన ఈ దశాబ్దకాలంలో రాష్ట్ర ఆదాయం (జిఎస్‌డిపి) ఐదు లక్షల కోట్ల రూపాయల నుండి 14.64 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే తలసరి ఆదాయం కూడా 1,24,104 నుండి 3,47,299 రూపాయలకు పెరిగిందని తెలంగాణ సోషల్ అవుట్‌లుక్- 24 తన నివేదికలో స్పష్టం చేసింది. తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దక్షిణాది రాష్ట్రాలలో మొదటిస్థానంలో దేశంలో మూడోస్థానంలో ఉండటం గమనార్హం. అలాగే తెలంగాణలో పేదరికం 13.18 శాతం నుండి 3.76 శాతాని కి తగ్గిపోయిందని 2023లో నీతి ఆయోగ్ తన రిపోర్టులో వెల్లడిచేసింది. దేశంలో గోవా, కేరళ, తమిళనాడు, సిక్కిం రాష్ట్రాల తర్వాత అతి తక్కువ పేదరికం ఉన్నఐదవ రాష్ట్రంగా తెలంగాణ నిలబడింది. అలాగే సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సంయుక్తంగా ఆరవ స్థానంలో నిలిచాయి. హురూన్ ఇండియా రిచ్‌లిస్ట్-2024 ప్రకారంగా దేశంలో అత్యధిక బిలియనీర్లు ఉన్న ఐదవ రాష్ట్రంగా తెలంగాణ నిలబడింది. జిఎస్‌డిపి, తలసరి ఆదాయం, ఎస్‌డిజి పేదరికం లాంటి ఎకనామిక్ పారామీటర్స్‌లో తెలంగాణ రాష్ట్రం ఈ దశాబ్దకాలంలో గణనీయమైన ప్రగతి సాధించినా ప్రజల జీవితాలలో మాత్రం గుణాత్మకమైన మార్పులు కనిపించక పోవడం ఒక వైపరీత్యంగానే భావించాలి. తెలంగాణ రాష్ట్రంలో సంపద పెరిగినా ఆ పెరిగిన సంపద కిందివర్గాలకు చేరకపోవడం సంపద పంపిణీలో అసమానతలు పెద్ద సమస్యగా మారిందనే చెప్పాలి. రాష్ట్ర ఆదాయంలో 51శాతం వాటా రంగారెడ్డిపై హైదరాబాద్ సంగారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలదే అంటే మిగతా 29జిల్లాలు రాష్ట్ర ఆదాయంలో కేవలం 1,80,241 రూపాయలు మాత్రమే. తలసరి ఆదాయం విషయంలో కూడా జిల్లాల మధ్య పెద్దఎత్తున వ్యత్యాసాలు ఉన్నాయి.పేదరికం విషయంలో కూడా జిల్లాల మధ్య పెద్దఎత్తున అంతరాలు కొనసాగుతున్నాయి.కామారెడ్డి వికారాబాద్ ఆదిలాబాద్ గద్వాల ఆసిఫాబాద్ లాంటి జిల్లాలలో పేదరికం 10శాతం కంటే ఎక్కువగానే ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో పేదరికం గ్రామీణప్రాంతాలలో (7.5)ఎక్కువ నిరుద్యోగం పట్టణప్రాంతాలలో (8శాతం)ఎక్కువగాఉండటం, గ్రామీణ పట్టణ తలసరి ఆదాయాలలో కూడా అంతరాలు ఉండటం వలన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కిందివర్గాల దరికిచేరటం లేదు. రాష్ట్రఆదాయంలో సేవల రంగంవాటా 65.7శాతంగా ఉన్నా ఎక్కువ శాతం ప్రజలు 45.8 శాతం వ్యవసాయరంగంపై ఆధారపడి ఉండటం వలన రాష్ట్రప్రగతి సంపద కింది వర్గాలకు చేరకపోవడం ఆదాయం పంపిణీలో తీవ్ర వ్యత్యాసాలు, సంపద కేంద్రీకరణ వలన తెలంగాణ పేదలు ఉన్న సంపన్న రాష్ట్రంగా కనపడుతుంది. ప్రతినెల 18వేల కోట్ల రూపాయల రాష్ట్ర ఆదాయంలో రాష్ట్రంలోని పేదలపై చేసే ఖర్చుకూడా చాలా తక్కువ అనేవిషయాన్ని గమనించాలి. ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్న ప్రకారంగా రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదిగినా 2028 నాటికి ఏడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశ పెట్టినా రాష్ట్రంలో పెరిగిన సంపద ఆదాయం కింది వర్గాల కు పేద వర్గాలకు చేరనంతకాలం తెలంగాణ పేదలున్న సంపన్న రాష్ట్రంగానే మిగిలిపోతుంది. తెలంగాణ సంక్షేమ రాష్ట్రంగా ఎదగాలా సంపన్న రాష్ట్రంగా మారాలా అనేది పాలకుల చేతుల్లోనే ఉన్నది.

# ప్రభుత్వాల నిర్లక్ష్యాలకు కుదేలవుతున్న ఆర్థికరంగాలు

జోస్యుల వేణుగోపాల్

మానవ తప్పిదమో లేక దైవ సంకల్పమో తెలియదు కానీ నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లోను, భూకంపాలు,సునామీలు, టోర్నడోలు, వాయుగుండాలు,వేడిగాలులు, అగ్నిపర్వతాల్లో మంటలు. మంచు తుఫానులు లాంటి తీవ్రమైన ప్రాణ, ఆర్థిక,నష్టం కలిగించే ప్రకృతి ప్రమాదాలతోపాటు, మానవ సహసమైన నిర్లక్ష్యంతో ఫ్యాక్టరీల్లో అగ్ని ప్రమాదాలు, రహదారి ప్రమాదాలు, ముందు జాగ్రత్త లేని వరద ప్రమాదాలు, కొండ చరియలు విరిగిపడడం లాంటివి జన జీవనాన్ని అతలాకుతలం చేస్తూ, ప్రజల ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితులను దిగజారుస్తున్నాయి. పొరుగుదేశమైన పాకిస్థాన్‌లో ఇటీవల ముంచెత్తిన వరదల్లో రెండువేల మంది దాకా మరణిస్తే డెబ్బై లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇలాగే ప్రపంచవ్యాప్తంగా జరిగే నష్టాలు మన ఊహకే అందని పరిస్థితి. మనదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ప్రాణ నష్టం, ఆస్థి నష్టం గురించి కనీసం అధ్యయనం కూడా చేయడం లేదు. సంవత్సరాలుగా అనేక శ్రమలకోర్చి ప్రజలు సంపాదించుకున్నవీ, ఎంతో ఖర్చుపెట్టి ప్రభుత్వాలు అభివృద్ధి చేసినవి ప్రమాదాల్లో హరించుకుపోతున్నాయి. ఇటీవల తెలుగురాష్ట్రాల్లో జరిగిన వరద నష్టం మరీ దారుణం. ఎంతగా టెక్నాలజీ పెరిగినా ప్రమాద తీవ్రతను ముందుగా అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేసే యంత్రాంగాల నిర్లక్ష్యం ఎందరి బతుకుల్లోనో విషాదాన్ని నింపింది. లక్షల హెక్టార్ల పంట నీటిపాలైంది. సంవత్సరాలుగా కష్టపడిడబ్బు పొదుపు చేసుకుని, చిన్న ఇల్లు ఏర్పాటు చేసుకుని పిల్లలను కొద్దిగా చదివించుకుంటూ పర్వాలేదులే అనుకున్న భరోసా వరదల్లో కొట్టుకుపోయి నేడు జీవితం సున్నా నుంచి మొదలు పెట్టాల్సి రావడం దురదృష్టం. గోదావరి, కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్న తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పుడూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని బతకాల్సిందే. కారణం ప్రభుత్వాలవైపు నుండి ముందస్తు కార్యాచరణశూన్యం. అన్నిట్లోను రాజకీయ కోణాలేతప్ప ప్రజల ప్రాణాలు లెక్కలేదు. వరదల్లో జరిగిన పంట నష్టం రైతుకే కాకుండా రాష్ట్రానికి, దేశానికి కూడా ఆర్థిక నష్టమే. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధితుల కోసం శిబిరాలు,



ప్రభుత్వ భోజన ఏర్పాట్లు వారికి నష్టపరిహారం ఇవ్వాల్సి రావడం ప్రభుత్వ ఖజానాకు పెనుభారమవుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాదాపు వందలకోట్ల రూపాయలు పరిహారం కోసం విరాళాలుగా సేకరించింది. లేకుంటే అంత మొత్తం ప్రభుత్వమే భరించాలంటే అభివృద్ధి కుంటుబడుతుంది కదా! రహదారులు పాడైపోయి రవాణా సౌకర్యం లేక రైల్వేలు, ఆర్.టి.సి సంస్థలే కాకుండా అనేకమంది వ్యాపారస్తులు కోట్లాది రూపాయల నష్టాన్ని మూటగట్టుకున్నారు. ఇక ఈ విపత్తుల వల్ల జరుగుతున్న పర్యావరణ, ప్రాణహాని అంతా ఇంతా కాదు.ఎంతో ఖర్చుపెట్టి ఏర్పాటు చేసుకున్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సబ్ స్టేషన్లు, విద్యుత్ పోల్స్ అన్ని నేల కొరిగి పునరుద్ధరణకు చాలా ఖర్చుఅవుతోంది. ఈ ప్రమాదాల వల్ల ప్రపంచ ఆర్థికవ్యవస్థ మొత్తం అత్యంత దిగువ స్థాయికి చేరుకుంటోంది. దేశంలో ఇంత పెద్ద నష్టం జరిగినప్పుడు కేంద్రప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా వెంటనే రాష్ట్రాలకు ఆర్థికసహాయం అందించాల్సిన అవసరం ఉంది. విపత్తు నష్టాన్ని అంచనావేసేందుకే రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని రోజులు, కేంద్రం ఇంకొన్ని రోజులు సమయం తీసుకొని నష్ట పరిహారాన్ని నీరుగార్చి ప్రజలను పరేషాన్ చేస్తున్నారు. ప్రధానమంత్రి నేతృత్వంలో జాతీయ విపత్తుల నిర్వహణ కమిటీ ఉన్నా వాటికి నిధులున్నా త్వరితగతిన స్పందన కరవు. వరదల్లో కూడా రాజకీయ బురదలంటుకున్న ప్రజలు ఆర్థిక స్వావలంబన కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా హంగు, ఆర్భాటాలకు ఎక్కువ ఖర్చుపెట్టకుండా, కేంద్రప్రభుత్వం మీద ఆధారపడకుండా విపత్తుల నిధులను ఏర్పాటుచేసుకోవాలి.కేవలం దాతలను ఆశ్రయించడం సరైన విధానంకాదు.అనేక ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థల సేవల ఆర్థిక వెన్నుదన్ను ఈ సమయంలో ప్రశంసించదగ్గది.ప్రజలకిచ్చే నష్టపరిహారం కూడా ఎన్నో అవరోధాలు దాటుకుని వారికివచ్చేది జరిగిన నష్టంలో పదోవంతు మాత్రమే.నిష్క్రియాపర్వంతో ముందుచూపు కొరవడి రెవెన్యూలోటుతో ప్రతినెలా అప్పులకువెళ్తున్న కేంద్రరాష్ట్రాల ప్రభుత్వాలు చేసే ఆర్థికసహాయం కోసం ప్రజలు ఆశపడడం కూడా దండగే. రాష్ట్రాల్లో ముఖ్యమంత్రిస్థాయి నుండి గ్రామ స్థాయి చిన్న అధికారి వరకు పాలనపైనే దృష్టి పెట్టి ప్రజల సౌకర్యమే పరమావధిగా అవగాహనతో,సమన్వయంతో పని చేస్తే కొంత ఆర్థిక నష్టాలను నివారించవచ్చు.అలాగే ప్రజలు ప్రభుత్వాలపైన భారంవేసి ప్రమాదకరమైన ప్రాంతాల్లో నివసిస్తూ కూడాఅప్రమత్తంగా ఉండకుండా గడుపుతుంటే ఆర్థిక నష్టాలతోపాటు ప్రాణాలకు కూడా ముప్పుఏర్పడుతుంది.

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com




# అమెరికా అధ్యక్ష ఎన్నికలకు 'మహా మంగళ'వారం

**అనేక దశాబ్దాలుగా అచ్చివచ్చిన రోజు**

**నవంబరు మొదటి సోమవారం తర్వాత రోజునే దేశవ్యాప్తంగా పోలింగ్**

**ఒకే రోజున ఎన్నిక జరగడానికి వీలుగా చట్టం అమలు**

**వాషిగ్టన్, అక్టోబరు 1:** దశాబ్దాల కాలంనుంచి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ప్రతినిధుల సభలకు జరుగుతున్న ఎన్నికలు కేవలం మంగళవారం రోజు మాత్రమే జరుగుతున్నాయి. ఇలా ఎందుకు చేయాల్సి వచ్చిందనడానికి సుదీర్ఘ కథనమే ఉంది. వాస్తవానికి ఎన్నికల తేదీలు రాష్ట్రాలవారీగా కూడా మార్పులుంటాయి. కానీ 1845లో ఒక చట్టాన్ని ఆమోదించి అమెరికా పాలకులు అమలుకు తెచ్చారు. ఒకే రోజు దేశం మొత్తం ఎన్నిక జరిగే విధంగా చట్టాన్ని అమలుకుతెచ్చారు. మొదటగా ఈ చట్టాన్ని అధ్యక్ష ఎన్నికల్లో అమలుచేసారు. ఆ తర్వాత ఇదే చట్టాన్ని ప్రతినిధుల సభ ఎన్నికలకు కూడా అమలుచేసారు.ఇక అప్పటినుంచి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు నవంబరు మాసం మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున మాత్రమే జరుగుతున్నాయి. ఇందుకు సుదీర్ఘ చరిత్ర కూడా లేకపోలేదు. 1845 నాటికి అమెరికా పూర్తిగా వ్యవసాయాధారిత దేశంగా కొనసాగుతోంది. రైతులు ఎక్కువ మంది వ్యవసాయ కార్మికులను పనుల్లోకి చేర్చుకునేవారు. ఎక్కువశాతం వ్యవసాయ పనులు ఉండటంతో నాట్లు వేయడం, కలుపుతీయడం, కోత,నూర్పిడి వంటి వాటితో బిజీగా ఉంటారు. పంటల సంరక్షణ తర్వాత నవంబరునెల మొత్తం వ్యవసాయ పనులు పూర్తి అయిపోతాయి. పైగా వాతావరణం కూడా అందుకు అనువుగా ఉంటుంది. అందువల్లనే నవంబరు మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజులననే అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. మరికొన్ని తేదీల్లో నిర్వహించాలని కూడా చూసారు. ఆదివారం అయితే అందరికీ సెలవు ఉంటుందని పోలింగ్ సంపూర్ణంగా ఉంటుందని భావించారు. అయితే ఆదివారం రోజున క్రైస్తవ భక్తులు ప్రార్థనలకు వెళుతుంటారు అందువల్ల ఓటింగ్‌శాతం అతి తక్కువగా ఉంటుందని ఆరోజును వదిలేసారు. ఇక పోగా బుధవారం అయితే అమెరికాలోని ఎక్కువ ప్రాంతాల్లో మార్కెట్ రోజుగా భావిస్తారు. రైతులంతా తమ వనయవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తెచ్చి విక్రయించుకుంటుంటారు. వీటికితోడు మార్కెట్‌లకు పోవడానికి ఒకరోజు సమయం కూడా అదనంగా పడుతుంది. గ్రామీణప్రాంతాల్లో అయితే సమీప పోలింగ్ కేంద్రం కొన్ని మైళ్ల దూరంలో కూడా ఏర్పాటవుతుంది. ఆటోమొబైల్ రంగం వృద్ధిచెందడానికి ముందున్న రోజుల్లో ఈ సుదూర పోలింగ్‌కేంద్రాలకు వెళ్లడం కూడా కష్టంగానే మారుతుండేది. అందువల్లప్రజలు ఆదివారం లేదా బుధవారాలను ప్రయాణరోజులుగా వినియోగించుకోని పక్షంలో ఎన్నికలరోజు సోమవారం లేదా గురువారాల్లో నిర్వహించకపోవడమే మంచిదన్న ఏకాభిప్రాయాన్ని సాధించారు. ఈ పరిస్థితులన్నింటి దృష్ట్యా మంగళవారం అయితేనే అధ్యక్ష ఎన్నికలకు శ్రేయస్కరమని భావించి అధ్యక్ష ఎన్నికలను అప్పటినుంచి క్రమం తప్పకుండా నవంబరులో వచ్చే మొదటిసోమవారం తర్వాతరోజు అంటే మంగళవారం రోజున నిర్వహించడం అమలులోకి తెచ్చారు. నవంబరు ఒకటో తేదీన నిర్వహించవచ్చన్న భావనను పరిగణనలోనికి తీసుకున్నా అమెరికాలో అత్యధిక శాతం క్రైస్తవులు నవంబరు ఒకటవ తేదీని ఆల్‌సెయింట్స్‌డేగా భావిస్తారు. అలాగే వ్యాపారులు కూడా గత నెల వాణిజ్య చిట్టాపద్దులు లెక్కచూసుకోడానికి ప్రతినెలా ఒకటవ తేదీనే ఎంపికచేసుకుంటారు. అదువల్ల ఒకటవ తేదీ నిర్వహించడం కూడా సరికాదని ఆనాటి అమెరికా పాలకులు నిర్ణయించారు. మంగళవారం రోజు నిర్వహించడానికి కూడా కొందరు కొన్ని అడ్డంకులను ప్రస్తావించారు. ఇపుడు రోజులు మారాయని, రెండుశాతం కంటే తక్కువమంది అమెరికన్లు వ్యవసాయ రంగంలో ఉన్నారని, ఎక్కువమంది ఉద్యోగులు, కార్మికులు ఏడాది పొడవునా మంగళవారంరోజు కూడా పని చేస్తారని దీనివల్ల మంగళవారం పోలింగ్ నిర్వహణకు అడ్డంకులుతప్పవని వాదనలు వచ్చాయి. కొంతమంది అయితే వారాంతానికి ఎన్నికలు నిర్వహించుకోవడం మంచిదని సూచిస్తే మరికొందరు మంగళవారాన్ని మాత్రమే ఎన్నికల రోజుగా నిర్ణయించాలని సమర్థించారు. అంతేకాకుండా మంగళవారాన్ని అమెరికా మొత్తం ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని కూడా సూచించారు. అయితే ఈప్రతిపాదన కార్యరూపంలోకి రాకపోయినా ఇపుడు ఇమెయిల్ ద్వారాను, ముందుగా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాలు పెరగడంవల్ల ఎన్నికల రోజునే ఓటింగ్ వేయాలన్న ఆలోచనకు తక్కువ ప్రాధాన్యతలు వస్తూ ఉన్నాయి. మొత్తంగాచూస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక శాతం నవంబరు మొదటిసోమవారం తర్వాతరోజున అంటే మంగళవారం రోజుననే ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ప్రతినిధుల సభకు ఓటింగ్‌కు కూడా ఈ మంగళవారం చట్టాన్ని అమలుచేసారన్నది కొందరు రాజకీయ పరిశీలకుల అధ్యయనంలో తేలింది.



## కొత్త ఎయిర్ చీఫ్ మార్షల్ బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భారత వాయుసేన అధిపతిగా ఎపిసింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఉన్న ఎయిర్‌చీఫ్ మార్షల్ విఆర్‌చౌదరి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. చౌదరి మూడేళ్లకాలం తర్వాత ఆ పదవి నుంచి వైదొలిగారు. ఎయిర్‌చీఫ్ మార్షల్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ అర్హతలున్న వ్యక్తి అయి ఉండాలి. టెస్ట్‌పైలట్‌గా అనుభవజ్ఞుడుగాను, ఐదువేల గంటలపాటు ఫ్లయింగ్ అనుభవం ఉండి ఉండాలి. ఫిక్స్‌డ్, రోటరి వింగ్ విమానాలను నడిపిన వ్యక్తి అయి ఉండాలి. ఆఫస్ మిగ్27 స్క్వాడ్రన్‌ను టెస్ట్‌పైలట్‌గా కొనసాగించారు. మిగ్ 20 మాస్కోశిక్షణ టీమ్‌కు నేతృత్వం వహించారు. 40 ఏళ్లపాటు ఆయనకు వాయుసేనలో సుదీర్ఘ అనుభవం ఉంది. నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా కూడా పనిచేసారు. అలాగే తేలికపాటి యుద్ధవిమానాలు తేజాస్‌ను ప్రవేశపెట్టేముందు సమగ్ర పరీక్షలు కూడా నిర్వహించారు. కొత్త విమానాలు వస్తే వాటి నిర్వహణ సామర్థ్యం కూడా పరిగణనలోనికి తీసుకుంటారు. కొత్త ఎయిర్‌మార్షల్ చీఫ్‌కు వీటన్నింటిపైనా అనుభవం ఉంది. అంతేకాకుండా సుదీర్ఘ పాలనానుభవంతోనే ఎయిర్‌చీఫ్ మార్షల్‌గా ఎపి సింగ్ ఎంపికయినట్లు తెలుస్తోంది,.

## 'కాంకర్ ది గలిలీ' దాడులకు హెజ్బుల్లా వ్యూహం

**అక్టోబరు 7 తరహా ఘటనలు జరగనీయం : ఇజ్రాయెల్**

**జెరూసలేం, అక్టోబరు 1:** అక్టోబరు 7 తరహా దాడులకు వీలుగా హెజ్‌బొల్లా సన్నాహాలు చేసుకొంటోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హాగారీ మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో గ్రామాల్లోని ఇళ్లను రక్షణ చేసుకొని దాడులు చేయడానికి సిద్ధమైందన్నారు. 'ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని లెబనాన్ గ్రామాలను దాడులకు అనుగుణంగా సైనిక స్థావరాలుగా హెజ్‌బొల్లా మార్చేసింది. ఇక్కడి పథకానికి 'కాంకర్ ద గలిలీ' అని పేరు పెట్టింది. మా సరిహద్దుల్లో మరోసారి అక్టోబరు 7 తరహా ఘటనలు జరగనీయం' అని హగారీ పేర్కొన్నారు. 2006లో ఐక్యరాజ్యసమితి తీర్మానం 1701 ప్రకారం లిటాని నది దక్షిణ భాగంలో హెజ్‌బొల్లా సైనిక మోహరింపులపై నిషేధం ఉందని హగారీ గుర్తు చేశారు. ఈ ప్రాంతం లెబనాన్ దక్షిణ సరిహద్దుకు 30 కిమీ దూరంలో ఉందన్నారు. ఈ తీర్మానం చేసి 18 యేళ్లు దాటినా హెజ్‌బొల్లా దక్షిణ లెబనాన్‌లో ఆయుధాలతో తిరుగుతోందని విమర్శించారు. లెబనాన్ ప్రభుత్వం, ప్రపంచ ఇప్పటి వరకు హెజ్‌బొల్లాను మా సరిహద్దుల నుంచి దూరంగా పంపలేకపోయామని చెప్పారు. తమ కోసం ఆ పని తామే చేయక తప్పని పరిస్థితి నెలకొందన్నారు. సోమవారం లెబనాన్ ప్రధాన మంత్రి నజీబ్ మికాతి మాట్లాడుతూ తాము 1701 తీర్మానాన్ని పూర్తిగా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. లెబనాన్ సైన్యాన్ని మాత్రమే లిటాని నది దక్షిణ భాగంలో మోహరిస్తామన్నారు.

**లెబనాన్‌లో అడుగుపెట్టిన 'డివిజన్ 98'**

ఇజ్రాయెల్ సైన్యంలో అత్యంత శక్తివంతమైన దళాల్లో ఒకటైన 'డివిజన్ 98' పారా ట్రూపర్ కమాండోలు సోమవారం రాత్రి దక్షిణ లెబనాన్‌లోకి అడుగుపెట్టారు.

దీనిని బ్రిగేడియర్ జనరల్ గయ్‌లెవి నాయకత్వం వహిస్తున్నారు. ఈ డివిజన్ హమాస్ గుండెకాయ వంటి 'ఖాన్ యూనిస్'ను ఆధీనంలోకి తెచ్చుకోవడంలో పనిచేసింది. డిసెంబరు 2023 నుంచి మార్చి 2024 వరకు అక్కడి పోరులో పాల్గొంది.

# మీరిప్పుడు డిజిటల్ అరెస్ట్ అయ్యారు!



## రూ.7 కోట్లు చెల్లించండి

## వర్ధమాన్ అధిపతికి సైబర్ టోపీ

**ముంబయి, అక్టోబరు 1:** సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్‌గా ఫోజులిచ్చి వర్చువల్ కోర్టు హాల్‌ను ప్రతిబింబిచే విధంగా మాట్లాడి బోగస్ డాక్యుమెంట్లు చూపించి సాక్షాత్తూ వర్ధమాన్ గ్రూప్ యజమానినే బురిడీ కొట్టించిన సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనలో వర్ధమాన్‌గ్రూప్ అధిపతి ఎస్పీ ఓస్వాల్ ఏడుకోట్ల రూపాయలు మేరకు మోసపోయినట్లు ఆయనే స్వయంగా ఫిర్యాదు చేసాడు. ఆగస్టు 28, 29 తేదీల్లో ఓస్వాల్ గ్రూప్ అధిపతిని డిజిటల్ అరెస్ట్ పేరిట బెదిరింపులకు గురిచేసి ఏడు కోట్లరూపాయలను అనేక ఖాతాలకు బదిలీచేయించుకున్నారు. పోలీసులు ఎట్టకేలకు గుర్తించి ఆ ఖాతాలన్నింటినీ స్తంభింపచేసి సుమారు ఐదుకోట్ల రూపాయల వరకూ రికవరీ చేయగలిగారు. 82యేళ్ల పారిశ్రామికవేత్త మాట్లాడుతూ సైబర్ ఓసగాళ్లు ఎంతగా తనను బెదిరించి సొమ్ములు ఎలా లాగేసుకున్నారో వివరించారు. మీపై మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో ఉందంటూ బెదిరింపులు ప్రారంభించినట్లు తెలిపారు. మొదట గతనెల 28వ తేదీ తనకు ఫోన్‌కాల్ వచ్చిందని మీరు 9నంబరు బటన్ ప్రెస్‌చేయకపోతే మీ ఫోన్ డిస్కనెక్ట్ అవుతుందని బెదిరించారు. తర్వాత 9 ప్రెస్‌చేస్తే ఆవిలవైపు వ్యకినత సిబిఐ కొలాబా ఆఫీసునుంచి మాట్లాడుతున్నట్లు చెప్పాడు. తనపేరిట కెనరాబ్యాంకు ఖాతా ఉందని చెప్పాడని అయితే ఆ ఖాతా తనది కాదని చెప్పినా మీపేరుమీదనే ఉందని ఈ ఖాతాపై కొన్ని ఆర్థిక అవకతవకలు జరిగాయని బెదిరించాడన్నారు. ఆ తర్వాత ఒక విడియోకాల్ కనెక్ట్‌చేసారని, .జెట్ ఎయిర్‌వేస్ ఛైర్మన్ నరేష్ గోయల్‌కేసుతో మీ బ్యాంకు ఖాతా లింక్ అయి ఉందని, మనీ లాండరింగ్‌కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారన్నారు. తనకు నరేష్ గోయల్ తెలియదని, ఆ ఖాతా తనది కాదని చెప్పినా వారు వినిపించుకోలేదని, మీ ఆధార్ వివరాలతో ఖాతా ప్రారంభించారన్నారు. తాను జెట్‌ఎయిర్‌వేస్‌లో ప్రయాణం చేసానని, గుర్తింపుకోసం చూపించి ఉండవచ్చని చెప్పానని ఓస్వాల్ చెప్పారు. తనను డిజిటల్ కస్టడీలో ఉంచినట్లు చెప్పారన్నారు. పూర్తిగా సహకరిస్తే ఈకేసునుంచి రక్షిస్తామని చెప్పారని, ఆదిశగా సహకరించాలని కోరారు. విడియోకాల్‌లో రాహుల్‌గుప్తా అనే వ్యక్తి తాను ప్రధాన విచారణ అధికారిగా చెప్పుకున్నాడని, నిఘాకు సంబంధించిన 70 రూల్స్ చెప్పాడని అంతేకాకుండా ప్రాధాన్యతా క్రమంలో దర్యాప్తు వెంటనే పూర్తిచేయాలని కోరుతూ లేఖ ఇవ్వాలని కోరారన్నారు.

తన బాల్యం, విద్యా, బిజినెస్ వివరాలు అన్నీ తెలుసుకు న్నారని, తన ఆస్తుల వివరాలు కూడా అడిగా రని, మా మేనేజర్‌ను అడిగి చెపుతానన్నారు. జాతీయ రహస్యాల చట్టంపరిధిలో కేసు ఉందని, ఎవ్వరికీ రివీల్ చేయవద్దంటూ బెదిరిం చారని, ఎవరికి చెప్పినా వెంటనే జైలుకుపోతా రన్నారు. సివిల్‌డ్రెస్‌లు వేసుకుని మెడలో ఐడి కార్డులు వేసుకున్నారని, వెనుకవైపు జాతీయ పతాకం కనిపించిందన్నారు. ఒక కోర్టురూమ్‌ను చూపించి చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్ ఈకేసు విచారణ చేస్తారని ఆదేశాలు జారీచేసారన్నారు. వాట్సాప్‌లో ఈ ఉత్తర్వులు పంపించారని, ఆ తర్వాత ఏడు కోట్లు వేరువేరు ఖాతాలకు డిపాజిట్ చేయాలని కోరారు. ఒక బోగస్ వారంట్‌ను కూడా ఓస్వాల్‌కు జారీ చేసారు. ఈడీ మోనోగ్రామ్, ఈడీ స్టాంపులు, ముంబయి పోలీస్ గుర్తులతో నీరాయ్‌కుమార్ సంతకంతో వచ్చిందని, ఇడి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చెప్పుకున్నారని వివరించారు. మొత్తంగా దర్యాప్తు చేసిన ఆర్థికనేరాలు సైబర్ విభాగం మొత్తంగా 5.25కోట్లు రాబట్టగలిగారు. ఈ నేరంలో అంతర్‌రాష్ట్ర ముఠా ఉందని, ఇద్దరు నిందితులు అతను చౌదరి, ఆనంద్‌కుమార్‌లు అస్సాంలోని గువాహతినుంచి అదుపులోకి తీసుకున్నామని, వీరిద్దరు చిరువ్యాపారులన్నారు.

ఆనంద్‌కుమార్ విచారణలో తనకు సొమ్ములు అవసరమని, ఒక గ్యాంగ్ సభ్యులు తన ఖాతాను వినియోగించుకుంటామని, గేమింగ్ బహుమతుల నిధులు వేస్తామని, ఇం దుకు సంబంధించి వాటా వస్తుందని చెప్పారన్నారు. వెంటనే తన ఖాతాకు 9 కోట్ల 20లక్షలు వచ్చాయని, రెండుకోట్లు ఇస్తామ న్నారని ఆశచూపించినట్లు నిందితుల్లో ఒకరు చెప్పారు. మాస్టర్‌మైండ్ బ్యాంకు ఉద్యోగి రుమి కలితా కోసం గాలింపు చేపట్టారు. నిమ్మి భట్టా చార్య, అలోక్‌రంగి, గులామ్ ముర్తజా, జకీర్‌ల కోసం కూడా వేట ప్రారంభించారు. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ మోసం పారిశ్రామికవేత్తకు భారీ మొత్తం టోపీ వేయడం ఇదే మొదటిసారి అని ముంబయి సైబర్ పోలీసులు వివరించారు.



## సోనమ్ వాంగ్‌చుక్‌ను కలిసేందుకు వెళ్లిన ఢిల్లీ సిఎం అతిశీ

**అడ్డుకున్న పోలీసులు**

**న్యూఢిల్లీ, అక్టోబరు1:** పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, ఆయన మద్దతుదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నిర్బంధంలో ఉన్న ఆయనను కలిసేందుకు వెళ్లిన ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీని పోలీసులు అడ్డుకున్నారు. ఈ మేరకు ఆప్ వర్గాలు వెల్లడించాయి. వాంగ్‌చుక్ ప్రారంభించిన యాత్ర లద్దాఖ్ నుంచి ఢిల్లీకి చేరుకునే క్రమంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. సింగు సరిహద్దులో ఢిల్లీ పోలీసులు వాంగ్‌చుక్‌తో సహా 120 మంది మద్దతుదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని వాంగ్‌చుక్ స్వయంగా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆయనను కలిసేందుకు సిఎం అతిశీ బవానా పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. కాగా సోనమ్ వాంగ్‌చుక్, ఇతర మద్దతుదారులు తమ డిమాండ్‌లను నెరవేర్చాలని గత నెల 1న లేహ్‌లో పాదయాత్ర ప్రారంభించారు. హిమాచల్‌ప్రదేశ్‌కు వారి పాదయాత్ర చేరుకున్నాక వాంగ్‌చుక్ తమ పాదయాత్ర ఉద్దేశాన్ని వెల్లడించారు. అయిదేళ్లక్రితం కేంద్రం తమకిచ్చిన వాగ్దానాన్ని గుర్తుచేసేందుకు ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. ఇక వారి డిమాండ్‌లలో ప్రధానమైంది లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చడం. ఇది స్థానిక జనాభా, వారి భూమి, సాంస్కృతిక గుర్తింపును రక్షించేందుకు చట్టాన్ని రూపొందించేకు చట్టాన్ని రూపొందించే అధికారాన్ని ఇస్తుంది. వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్యావరణ, రాజ్యాంగ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌తో పాటు వందలమంది లద్దాఖీలను నిర్బంధించడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ క్రమంలోనే ఆయనను కలిసేందుకు వెళ్లిన అతిశీని అడ్డుకున్నారు.



## లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారత జవాన్లు..

**పరిశీలిస్తామన్న కేంద్రం**

**బీరుట్, అక్టోబరు 1:** ఇజ్రాయెల్, హెచ్‌బొల్లా మధ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్, లెబనాన్ సరిహద్దుల్లో 600 మంది భారతీయ సైనికులను మోహరించినట్లు సెంటర్ ఫర్‌జాయింట్ వార్‌ఫేర్ స్టడీస్ మాజీ డైరెక్టర్ జనరల్ మేనేజర్ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణలో భాగంగా ఇజ్రాయెల్, లెబనాన్ సరిహద్దుల్లో 120 కిలోమీటర్ల బ్లూలైన్ వెంబడి 600 మంది భారతీయ సైనికులను మోహరించారు. మన సైనికుల భద్రత చాలా ముఖ్యమైనది. ఆ ప్రాంతం నుంచి మన సైన్యాన్ని వెనక్కి తీసుకోవడంపై భారత్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదు. కానీ వారి శ్రేయస్సును తెలుసుకునేందుకు వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటుంది. పశ్చిమాసియాలో భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలు బహుముఖంగా ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో మన సంబంధం ప్రత్యేకించి రక్షణ రంగంలో ముఖ్యమైనది. అయితే ఈ వివాదంలో ఇరాన్ భారత్‌కు సంబంధించిన విషయాలను క్లిష్టతరం చేస్తుంది. మా కనెక్టివిటీ ప్రాజెక్టులు ముఖ్యంగా చబహార్ పోర్టుకు ఇరాన్ కీలకం అని ఆయన పేర్కొన్నారు. ఇక, ఈ యుద్ధం కారణంగా చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే అది నేరుగా భారత్ ఆర్థికవృద్ధిని ప్రభావితం చేస్తుందని అశోక్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పరిస్థితి మరింత క్షీణిస్తే గల్ఫ్‌లో పనిచేస్తున్న 9 మిలియన్ల మంది భారతీయుల శ్రేయస్సు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. అదే విధంగా భారత్‌దేశీయ ఉత్పత్తులను రష్యా ఇతర వనరుల నుంచి దిగుమతులను పెంచడంతో సంభావ్య అంతరాలను తగ్గిస్తుందన్నారు. వివాదం ఎదురయ్యే ఏవైనా సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ దౌత్యపరంగా నిమగ్నమై ఉండాలన్నారు.

# సర్పంచ్ కుర్చీకి రూ.2 కోట్లు.. వేలం పాటతో ఎన్నిక!

**చండీగఢ్, అక్టోబరు1:** పంజాబ్‌లో మరికొన్ని రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని స్థానాలు ఏకగ్రీవమైనట్లు ప్రకటనలు వచ్చాయి. అయితే ఈ పోలింగ్ ప్రక్రియతో సంబంధం లేకుండా ఓ గ్రామంలో సర్పంచిని వేలం పాటలో ఎన్నుకోవటం గమనార్హం. ఇందులోఈ పదవి ఏకంగా రూ.2కోట్లు పలకడం తీవ్ర చర్చనీయాంశమైంది. గురుదాస్‌పుర్‌లోని హార్దోవల్ కలన్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఊరి సర్పంచి పదవి కోసం వేలం పాట నిర్వహించారు. రూ.50 లక్షలతో వేలం మొదలవగా స్థానిక బిజెపి నేత ఆత్మాసింగ్ ఏకంగా రూ.2 కోట్లు పాడారు. గ్రామానికి ఎవరు ఎక్కువ నిధులు ఇస్తారో వారినే సర్పంచిగా ఎన్నుకుంటారని సదరు నేత చెబుతున్నారు. వేలం పాటకు గడువు ముగిసింది. ఇప్పటివరకు ఆత్మాసింగ్ మాత్రమే అత్యధిక బిడ్డింగ్ వేయడంతో ఆయననే సర్పంచ్‌గా ఏకగ్రీవం చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వేలం పాట ఎన్నికపై రాజకీయంగా తీవ్ర దుమారం మొదలైంది. ఇది బహిరంగ అవినీతి. ఇలాంటి ఎన్నిక అధికారికం కాదు. దీనిపై దర్యాప్తు చేసి బాధ్యులను జైలుకు పంపాలి అని కాంగ్రెస్ నేత ఒకరు డిమాండ్ చేశారు. ఇది వివాదాస్పదం కావడంతో దీనిపై దర్యాప్తుకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మరోవైపు సర్పంచి ఎన్నికకు ఆత్మాసింగ్ నామినేషన్ దాఖలు చేయడం గమనార్హం.

అయితే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచి పదవికి ఇలా వేలంపాట నిర్వహించడం ఇదే తొలిసారికాదట. ఇటీవల బఠిండాలోని గెహ్రి బత్తార్ గ్రామంలోనూ ఇలాగే వేలం ప్రక్రియ నిర్వహించగా అత్యధికంగా రూ.60 లక్షలు పలికినట్లు వార్తలు వచ్చాయి. అయితే విజేతపై అక్కడ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సమాచారం. పంజాబ్ వ్యాప్తంగా 13,237 సర్పంచి స్థానాలకు అక్టోబర్ 15న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లను సమర్పించేందుకు అక్టోబర్ 4వ తేదీ తుది గడుబు. పోలింగ్ ముగిసిన తర్వాతే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

## న్యాయం కంటే స్వేచ్ఛనే ఎంచుకున్నా: వికీలీక్స్ అసాంజె



**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** అమెరికా సైనిక రహస్యాలను బహిర్గతం చేశాడన్న ఆరోపణలపై జైల్లో ఉన్న వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజె ఈ ఏడాది జూన్‌లో విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తొలిసారి మాట్లాడిన ఆయన తన స్వేచ్ఛను రక్షించేందుకు న్యాయ, చట్టపరమైన ప్రయత్నాలు సరిపోలేదని, అందుకే అమెరికా గూఢచర్య ఆరోపణలపై తన నేరాన్ని అంగీకరించారన్నారు. ఐరోపా పార్లమెంట్ చట్టసభ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన పలు కారణాలతో తాను జైలు నుంచి విడుదల కాలేదని, జర్నలిజం నేరాన్ని అంగీకరించినందునే తనకు స్వేచ్ఛ లభించిందన్నారు. నేను చివరకు అవాస్తవిక న్యాయం కంటే స్వేచ్ఛను ఎంచుకున్నా. జర్నలిజం, విశ్వసనీయ వర్గాల నుంచి సమాచార సేకరణ, వాటిని బహిర్గతం చేశానని అంగీకరించినందునే జైలు జీవితం నుంచి విముక్తి లభించింది. జర్నలిజం నేరం కాదు. స్వేచ్ఛాయుత, సమాచార సమాజానికి మూలస్తంభం. ముఖ్య అంశం ఏమిటంటే తమ విధులను నిర్వర్తిస్తున్నందుకు జర్నలిస్టులను విచారించవద్దు అని ఐరోపా కౌన్సిల్‌లోని న్యాయ, మానవహక్కుల వ్యవహారాల కమిటీ ముందు జూలియన్ అసాంజె చెప్పారు. స్వేచ్ఛా దీపం ఆరిపోకుండా, సత్యాన్వేషణ కొనసాగేలా, కొందరి ప్రయోజనం కోసం ఎందరో గొంతుకలను అణచివేయకుండా చూసేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

2006లో వికీలీక్స్‌ను స్థాపించిన ఆస్ట్రేలియాకు చెందిన అసాంజె దాని ద్వారా అమెరికాకు సంబంధించిన అనేక సైనిక రహస్యాలను బయటపెట్టారు. ఇరాక్, అఫ్ఘన్‌లో అమెరికా సైన్యం దారుణాలు, మానవహక్కుల ఉల్లంఘనకు సంబంధించి కీలక సమాచారాన్ని బయటపెట్టడం సంచలనం రేపింది. దీంతో అమెరికా నుంచి ప్రాణభయం ఉందన్న కారణంతో లండన్‌లోని ఈక్వెడార్ రాయబార కార్యాలయంలో అసాంజె కొన్నేళ్లు ఆశ్రయం పొందారు. ఈక్వెడార్ ఆశ్రయాన్ని విరమించుకున్న తర్వాత బ్రిటన్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం లండన్ జైల్లో ఉన్న ఆయన అమెరికాతో ఒప్పందంలో భాగంగా తన నేరాన్ని అంగీకరించడంతో ఏడాది జూన్‌లో విడుదలయ్యారు.

# ఆ భూములు వెనక్కి ఇచ్చేస్తున్నా

## సిద్దరామయ్య భార్య వెల్లడి



**బెంగళూరు, అక్టోబరు 1:** ముడా కుంభకోణం వ్యవహారం కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతున్న వేళ ఆయన సతీమణి పార్వతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తమ భూములను తిరిగి ముడా సంస్థకు ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి స్పందించారు. రాజకీయ విద్వేషాలు, కుట్రలకు తన భార్య బాధితురాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా ఆమె నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు తెలిపారు. ముడా స్థలాల కేటాయింపులో భాగంగా మాకు వచ్చిన భూములను నా భార్య పార్వతి తిరిగి ఇచ్చేసింది. దీనిపై ప్రతిపక్షాలు తప్పుడు ఫిర్యాదులు సృష్టించి నా కుటుంబాన్ని వివాదంలోకి లాగారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలన్నదే నా సిద్ధాంతం. కానీ నాపై జరుగుతున్న ఈ రాజకీయ కుట్రలు చూసి నా భార్య ఆవేదన చెందింది. అందుకే భూములను తిరిగి ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఇది నాకు ఆశ్చర్యం కలిగించినప్పటికీ ఆమె నిర్ణయాన్ని నేను గౌరవిస్తున్నా. నాలుగు దశాబ్దాల నా రాజకీయాల్లో ఎలాంటి జోక్యం చేసుకోకుండా కుటుంబ బాధ్యతలకే పరిమితమైన నా భార్య ఇప్పుడు ఇలాంటి విద్వేష రాజకీయాలకు గురై మానసిక క్షోభను అనుభవిస్తోంది అని సిద్ధరామయ్య సుదీర్ఘ పోస్టు చేశారు. ముడా వివాదానికి సంబంధించి సిద్ధరామయ్యపై ఇడి కేసు నమోదు చేసిన వేళ ఆయన భార్య సోమవారం ఓ లేఖ విడుదల చేశారు. అవినీతి మరకలేని తన భర్త రాజకీయ జీవితానికి ముప్పు తెస్తున్న ముడాకు చెందిన 14 ఫ్లాట్లు తిరిగి అదే సంస్థకు ఇచ్చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. మా అన్నయ్య పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఈ ప్లాట్లు ఇంత రాద్ధాంతం చేస్తాయని ఊహించలేదు. నా భర్త గౌరవం, ఘనతకు మించి ఈ ఆదస్తులు పెద్దవి కావు. ఇన్నేళ్లు ఆయన అధికారం నుంచి ఏమీ ఆశించని మాకు ఈ ఆస్తులు తృణప్రాయం. అందుకే ఈ స్థలాలను తిరిగి ముడాకు అప్పగిస్తున్నా. ఈ విషయంలో నా భర్త అభిప్రాయం ఏమిటో తెలియదు. నా కుటుంబ సభ్యులతోనూ చర్చించకుండానే నాకు నేనుగా తీసుకున్న నిర్ణయమిది. ఈ ఆరోపణలు వినిపిం చిన రోజే ఈ నిర్ణయం తీసుకున్నా. అవసరమయితే దర్యాప్తుకు సహకరిస్తా. రాజకీయ రంగానికి దూరంగా ఉండే నాలాంటి ఆడవాళ్లను వివాదాల్లోకి లాగొద్దు అని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు, ఈ పరిణామాలపై ముడా కమిషనర్ స్పందించారు. ముడా ఆస్తులను ఎవరైనా వెనక్కి ఇచ్చేస్తే మేం తీసుకుంటాం. దీనిపై మేం చర్చలు జరుపుతున్నాం అనివెల్లడించారు.

# ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు...

## - మండల ప్రత్యేక అధికారులతో ధాన్యం కొనుగోలు సన్నాహక ఏర్పాట్లపై సమీక్షించిన జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి .



**ఏలూరు, ప్రభాతవార్త** : ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సజావుగా, సాఫీగా నిర్వహించేందుకు ఆయా మండలాలకు నియమించిన ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో 2024-25 ఖరీఫ్ పంట కాలములో ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలో భాగంగా మండల ప్రత్యేక అధికారులతో ధాన్యం కొనుగోలు సన్నాహక ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ధాన్యం కొనుగోలులో, ఉంగుటూరు, భీమడోలు, దెందులూరు, పెదపాడు, నిడమర్రు, ముదినేపల్లి, పెదవేగి, పోలవరం, చింతలపూడి, మరియు జంగారెడ్డిగూడెం మండలాలు ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. ఈదృష్ట్యా ఆయా మండల స్థాయి అధికారులతో సమీక్ష జరిపి వారి యొక్క సమస్యలు తెలుసుకొని వారి స్థాయిలో పరిష్కరించాలని అట్లు పరిష్కరంకాని విషయాలను జిల్లా యంత్రాంగము యొక్క దృష్టికి ఆయా మండల ప్రత్యేక అధికారులు తీసుకురావాలన్నారు. మండలస్థాయి కస్టమైజింగ్ ప్రణాళిక ఉండాలన్నారు. ప్రొక్యూర్మెంటు సపోర్టింగ్ సంస్థలు వారు ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేసుకొన్న సిబ్బందికి అవసరమైన శిక్షణ, అందుకు అవసరమైన వసతులు కల్పించేందుకు, తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలు వంటి విషయాలను పరిశీలించాలన్నారు. రైతుల యొక్క కళ్ళాల వద్ద నుండే సేకరించి అట్లు సేకరించిన ధాన్యాన్ని రైతుల సౌలభ్యం కొరకు ర్యాండమైజేషన్ పద్ధతిలో కాకుండా రైతు కోరిన సమీప రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం యొక్క నాణ్యత ప్రమాణాలపై, ప్రభుత్వం రైతులకు కల్పించు సౌకర్యములపై అనగా గోనె సంచుల వినియోగ రుసుము, హమాలలీల ఖర్చు, ధాన్యం సరఫరా, రవాణా ఖర్చు వంటి నిషయముల పై క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ఖచ్చితమైన అవగాహన కల్పించేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో అన్ని విభాగాల మధ్య సమన్వయం, సహకారం వుండాలని స్పష్టంచేశారు.కావున రైతులు వారి పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే, పంట కోసిన తర్వాత, సేకరించుటకు ముందు, ధాన్యమును శుభ్రం చేసి ఆరబెట్టాలనియు మరియు ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మరియు పై విషయములపై రైతులకు గ్రామ సభల ద్వారా మరియు కరపత్రములు/బ్యానర్లు ద్వారా అవగాహన కల్పించుటకు జిల్లా యంత్రాంగం వారు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు నిర్వహణకు సంబంధించి చింతలపూడి, ఉంగుటూరు, జంగారెడ్డిగూడెం మండలాలకు ఆయా ఆర్డిఓలు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారు. నిడమర్రు మండలానికి జెడ్పి సిఇఓ, దెందులూరుకు జిల్లా వ్యవసాయశాఖ అధికారి, పెదపాడుకు మత్స్యశాఖ జెడి, భీమడోలుకు డిఆర్డిఏ పిడి, ముదినేపల్లికి డ్వామా పిడి, పెదవేగికి డిసివో, పోలవరం కు వయోజనవిద్య ఎడి, మండల ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారు. సమావేశంలో జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కె. అద్దయ్య, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి .శ్రీలక్ష్మి , డిఎస్ఓ ఆర్ఎస్.ఎస్ రాజు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా, మత్స్యశాఖ జెడి నాగలింగాచారి, డిసివో శ్రీనివాసరావు, ఉప రవాణా కమీషనరు కరీమ్, వయోజనవిద్య ఎడి ప్రభాకరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# పెగ్గు కరువై.... కునుకు బరువై...

## సుక్క కోసం కటకట....మద్యమో మహానుభావ !

- సిబ్బంది కాల పరిమితి ముగియడంతో తెరుచుకోని వైన్ షాపులు
- ఈ పది రోజులూ పస్తులేనా...!




**తణుకు ( ప్రభాత వార్త) :**
మందు బాబులకు బ్యాడ్ న్యూస్.. మద్యం షాప్ లు మూతపడ్డాయి. నిన్నటితో వైన్ షాపుల్లో కాంట్రాక్టు ఉద్యోగుల కాలపరిమితి ముగియడంతో ఇవాళ నుంచే వైన్ షాప్ సిబ్బంది విధుల్లోకి రాలేదు. మరో పది రోజులు వైన్ షాపులు తెరవాలని కోరినప్పటికీ ప్రభుత్వ విన్నపాన్ని అంగీకరించలేదు. పది రోజుల తర్వాత తమ ఉద్యోగాలు ఉండవని, ప్రైవేట్ వైన్ షాప్స్ వస్తాయి కాబట్టి ఇవాళ నుంచి విధుల్లోకి రాలేదు సిబ్బంది. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా చాలా వరకు మద్యం షాపులు తెరుచుకోలేదు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా 3,240 వైన్ షాపులు మూతబడగా తణుకు సర్కిల్లో 35 ప్రభుత్వ మద్యం దుకాణాలు మూత పడ్డాయి. దీంతో మద్యం కావాలంటే మందుబాబులు బార్లకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. తణుకులో ఆరు బార్లు ఉండగా అధికధరకు కొనుగోలు చేసే స్థోమత లేనివారు లబోదిబో మంటున్నారు. సాధారణంగా వైన్ షాపులు, బార్లలో మద్యం ధరల్లో తేడా ఉండడంతో ఇప్పుడు మద్యం మరింత ప్రియం అయినట్టు అయ్యింది. కాగా, ఈ నెల 12న కొత్త మద్యం పాలసీ ప్రకారం కొత్త మద్యం షాపులు ఓపెన్ కానున్న విషయం విదితమే..

ఇక, ఏపీ నూతన మద్యం పాలసీ నోటిఫికేషన్ జారీచేసింది ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రభుత్వ మద్యం షాపుల విధానానికి




స్వస్తి చెప్పాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. ప్రభుత్వ మద్యం షాపులు మూతపడి ఈ నెల 12వ తేదీ నుండి ప్రైవేటు మద్యం షాపులు అందుబాటు లోకి రానున్నాయి.కొత్త మద్యంషాపులకు నోటిఫికేషన్ జారీ కావడంతో నేటి నుంచి ఈనెల 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు 11వ తేదీ న 3,396 షాపులకు లాటరీ తీస్తారు. దరఖాస్తు రుసుము 2 లక్షల రూపాయలుగా నిర్ణయించింది ఎక్సైజ్ శాఖ. లైసెన్స్ ఫీజులు 50 నుంచి 85 లక్షలు. రెండేళ్లకాల పరిమితితో నూతన మద్యం పాలసీకి ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంకే. మీనా సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. అందుకు అనుగుణంగా మంగళవారం ఉదయం జిల్లాల్లో ఎక్సైజ్ అధికారులు షాపులను నోటిఫై చేస్తూ గెజిట్ లు జారీ చేశారు. ఈ రోజు ఉదయం 11 గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయ్యింది. దరఖాస్తులను ఆన్లైన్, ఆఫ్లైన్ రెండు విధానాల్లోనూ చేసుకునే వెసులుబాటు ఇచ్చింది. ఏది ఏమైనా అంతరాయం లేకుండా మద్యం సరఫరా చేస్తారనుకున్న కొత్త ప్రభుత్వం ఇలా వైన్ షాపులు మూతలు వేయడంతో మందుబాబుల్లో నిరుత్సాహం ఏరులై పారుతుంది.

# స్వచ్ఛ జిల్లాగా ఏలూరు..

## - నగరంలో ఉత్సాహంగా స్వచ్ఛత హీ సేవా సైక్లోథాన్ ర్యాలీ...
## - సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, స్దానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి)...



**ఏలూరు, ప్రభాతవార్త :**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక జ్యూట్ మిల్ సెంటరులోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి నిర్వహించిన సైక్లోథాన్ సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) పాల్గొన్నారు. తొలుత పరిసరాల పరిశుభ్రం కోసం శ్రమదానం కొరకు కొంత సమయాన్ని కేటాయిస్తామని- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ను సాధించి తద్వారా స్వచ్ఛ భారత్ ను సాధించే లక్ష్యంతో కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ నిర్వహించారు. ర్యాలీని జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి జెండా ఊపి ప్రారంభించగా జ్యూట్ మిల్ నుంచి 3 కిలో మీటర్లమేర వట్లూరు లోని సర్. సి.ఆర్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో వందలాది మంది వయస్సుతో నిమిత్తం లేకుండా



సైక్లోథాన్ లో పాల్గొన్నారు. ప్రజలందరిలో పర్యావరణపై అవగాహన బాధ్యత కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. ప్రజలందరూ స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగస్వాములై జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపుదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత, సమిష్టి బాధ్యత అని ఇందులో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుభ్రతపట్ల అవగాహన కల్పించడం తోపాటు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయడం, పారిశుధ్య కార్యక్రమాలకు అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించుకున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ ఈవెంట్స్ ద్వారా 98 శాతం పూర్తిచేసి రాష్ట్రంలో మొదటిగా నిలిచామన్నారు. ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవల్సిన బాధ్యత ఉందన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 17 తేదీ నుంచి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల నిర్వహించుకోవడం జరుగు తుందన్నారు. ప్రజల్లో ఆరోగ్యంతోపాటు పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించడం కోసం ఈరోజు సైకిల్ ర్యాలీని కూడా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 6826 యూనిట్లను షెడ్యూల్ చేసుకొని ఈరోజువరకు 6699 యూనిట్లు కార్యక్రమాలు పూర్తిచేసుకున్నామన్నారు. ఇందులో భాగంగా 839 చెత్త తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలనే లక్ష్యానికి ఇంతవరకు 795 యూనిట్లలో చెత్త తొలగింపు కార్యక్రమం పూర్తయిందన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ ఎస్ఎంఆర్ పెదబాబు, జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు,డిఆర్డిఏ పిడి ఆర్ విజయరాజు, మున్సిపల్ కమీషనరు ఎన్. భానుప్రతాప్, జిల్లా మైనారిటీస్ సంక్షేమాధికారి ఎన్ఎస్ కృపావరం, డిఎస్ డివో శ్రీనివాసరావు, సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు, పశుసంవర్ధకశాఖ జెడి జి. నెహ్రూబాబు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, సహాయ పర్యాటక అధికారి పట్టాభి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. ముక్కంటి, తహశీల్దారు శేషగిరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు పశువైద్యశాలలు

## - ఒక్క పశు వైద్యాధికారి కూడా లేరు - మంత్రిగారి ఇలాఖాలో రైతుల ఆవేదన

ప్రభాతవార్త చాట్రాయి : చాట్రాయి మండలంలో నాలుగు ప్రభుత్వ పశువైద్యశాలలో ఉన్నప్పటికీ ఒక పశు వైద్యాధికారి కూడా లేకపోవడంపై రైతులు పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో చాట్రాయి, చనుబండ, చిత్తపూరు, పోలవరం గ్రామాలలో పశు వైద్యశాలలో ఉన్నాయి.గత నాలుగు సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ ఉన్నతాధికారులు గాని పాలకులు గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో పశు పోషకుల ఇబ్బందులు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తెలుగుదేశం పార్టీ నాయకులు పశువైద్యను నియమించాలని పలుమార్లు ఉన్నతాధికారులకు అర్జీలు కూడా సమర్పించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినప్పటికీ ఏనాడు నాయకులు పశు వైద్యాధికారి నియమించడంపై మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకెళ్లిన దాఖలాలు లేవు. నూజివీడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార



శాఖ మాత్యులు కావడంతో ఈ నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులు పుష్కలంగా ఉంటారని అందరూ భావించారు. కానీ రైతులకు ఉపయోగపడే ప్రధానమైన పశు వైద్యానికే నోచుకోకపోవటంపై పలువురు ఆందోళన చెందుతున్నారు. మెట్ట ప్రాంతమైన చాట్రాయి మండలంలో ఎక్కువమంది పశు పోషణ చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. పశువుల నుండి వచ్చే ఆదాయం మీదే వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నారంటే సందేహం లేదు. చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామాలలో కలిపి ఆవులు, దూడలు 2500పైగా ఉండగా, పాడి గేదలు 25 వేలకు పైగా ఉన్నాయి. ఇక మేకలు 20 వేల వరకు ఉండగా గొర్రెలు 12 వేల వరకు ఉన్నాయి. ఈ విధంగా పాడి సంపద ఎక్కువ ఉన్న ఈ మండలంలో పశు వైద్యాధికారి లేకపోవడంపై పలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు ఎటువంటి అనారోగ్యం వచ్చినా గ్రామాలలో ఉన్న చిన్నపాటి వైద్యులతో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాట్రాయి మండలానికి ఇన్చార్జి పశువైద్యాధికారిని చింతలపూడి నుండి నియమించినప్పటికీ ఇన్ని గ్రామాలకు న్యాయం చేసే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో పశుపోషకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. ఇప్పటికైనా మంత్రి పార్థసారథి స్పందించి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి చాట్రాయి మండలంలో పశువైద్యాధికారులను నియమించాలని పలువురు కోరుతున్నారు.

# అనారోగ్యపీడితులను ఆదుకోవడానికి ప్రభుత్వం పింఛను పెంచింది :కలెక్టర్ నాగరాణి.



పాలకోడేరు(భీమవరం ) అక్టోబర్ 1(ప్రభాతవార్త : పేద వర్గాలు, అనారోగ్య పీడుతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున పింఛన్ల మొత్తాన్ని పెంచి అందజేయడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం పాలకోడేరు మండలం శృంగవృక్షం ఫ్రాన్సోగన మెమోరియల్ లెప్రసీ రిహాబిటేషన్ సెంటర్ నందు సామాజిక పింఛన్లు, పిడిఎస్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను, రేషన్ బియ్యంను అందజేయడం జరిగింది. పింఛన్లు పంపిణీ చేస్తూనే వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదే ప్రాంగణంలో నివసిస్తున్న కుష్టురోగ బాధితుల కుటుంబాలను కలిసి పరామర్శించారు. ప్రభుత్వం అనారోగ్య బాధితులను ఆదుకునేందుకే పెద్ద ఎత్తున పింఛన్లను పెంచి అందజేస్తున్నదని వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఫ్రాన్సోగన మెమోరియల్ లెప్రసీ రిహాబిటేషన్ సెంటర్ సేవలు అనిర్వచనీయమైనవన్నారు. కుష్టు వ్యాధి అంటువ్యాధి కాకపోయినా సమాజం దూరంగా ఉంచడం జరుగుతుందని, ఇటువంటి వారిని చేరదీసి ప్రేమతో అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించడంతోపాటు, వారి ఆలనా, పాలన చూస్తున్న రిహాబిటేషన్ సెంటర్ నిర్వాహకులు ధన్యులు అన్నారు. ఈరోజు ప్రభుత్వ పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి వ్యాధి పీడుతుల పట్ల సమాజం ప్రేమతో మెలగాలని ఈ సందర్భంగా కోరారు. రేషన్ లబ్ధిదారులకు బియ్యంతో పాటు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పంచదారను కూడా అందజేశారు. పిల్లా మరియమ్మ, గ్రదాడ నాగవతమ్మ, కలచాల సంధ్యారాణి లకు రూ.4,000/- లు చొప్పున, పిల్లి నీలవేణి, సిరిగి గంగ, నందురు సూర్యారావు, బైపే సత్యం, కర్రి త్రిమూర్తులు, పంతకాని జార్జి, వర్ధనపు మరియమ్మ లకు రూ.6,000/- లు చొప్పున పింఛన్లను, వారి అర్హతను బట్టి బియ్యమును జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రాన్సోగన మెమోరియల్ లెప్రసీ రిహాబిటేషన్ సెంటర్ ఫాదర్ గాబ్రియేలు తోట, నిర్వాహకురాలు సిస్టర్ లూర్దు మేరీ, అడ్మినిస్ట్రేషన్ సిస్టర్ బ్రెజిత్, డి ఆర్ డి ఏ పిడి ఎమ్.ఎస్.ఎస్ వేణుగోపాల్, డీఎస్ఓ ఎన్.సరోజ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, గ్రామ సర్పంచ్ జంగం సూరిబాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ భాను నాయక్, పాలకోడేరు తాహసిల్దార్ ఎన్.బి విజయలక్ష్మి, డి ఆర్ డి ఏ ఏపీవో పెన్షన్స్ టి.మురళీకృష్ణ,సివిల్ సప్లైస్ డి.టి ఎం.రవి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు 98 శాతం పెన్షన్లు పంపిణీ -తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి

తణుకు (ప్రభాతవార్త) కూటమి ప్రభుత్వం నాలుగో విడత పింఛన్ల పంపిణీని విజయవంతంగా పూర్తి చేసింది.తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో మధ్యాహ్నం లోపే 98% పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలియజేశారు. గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5.45 నిమిషాలకు ఎమ్మెల్యే రాధాకృష్ణ తణుకు పట్టణంలో 14 వ వార్డులో ఎన్టిఆర్ భరోసా పెన్షన్ ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాట తప్పను అని ప్రగల్భాలు పలికిన వైఎస్ జగన్ వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకున్నారని తణుకు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటకు కట్టుబడి పెంచిన పెన్షన్లను అందజేస్తున్న ఘనత చంద్రబాబుదే అని చెప్పుకొచ్చారు. ప్రజల మధ్య పండగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని. పేదల కోసం పరితపిస్తున్న సీఎం చంద్రబాబు అని అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం ప్రస్ఫుటంగా కనబడుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసా చరిత్రలో నిలవబోతున్నదని తెలిపారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు ప్రభుత్వం మనోధైర్యం కల్పిస్తోందన్నారు. 4 వ విడత పెన్షన్ పంపిణీతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. చంద్రబాబు వస్తేనే రాష్ట్రంలో పరిపాలన బావుంటుందని ప్రజలు గ్రహించారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వందకు వంద శాతం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. సంక్షేమం,అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాధాకృష్ణ పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంతో కలిసి తణుకు మండలం కొమరవరం గ్రామంలో, ఇరగవరం మండలం గోటేరు గ్రామంలో అనంతరం అత్తిలి



మండలం కే సముద్రపు గట్టు గ్రామంలో పెన్షన్ లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని 98% పైగా లబ్ధిదారులకు మొదటి రోజులోనే పెన్షన్లు పంపిణి చేసారు ఈ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లు అందజేసిన ప్రభుత్వ అధికారులకు తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వానికి గౌడులు రుణపడి ఉండాలి
## చిట్టి బొమ్మ సతీష్ గౌడ్.



జీలుగుమిల్లి,అక్టోబర్-01, ప్రభాతావార్త : కూటమి ప్రభుత్వానికి గౌడులు రుణపడి ఉండాలని జీలుగుమిల్లి మండల గౌడ్ సంఘం అధ్యక్షులు చిట్టి బొమ్మ సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలిసీ లో గౌడ్ లకు రిజర్వేషన్ ప్రాతిపాధికలో కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గౌడ్ జాతికి పెద్ద పీట వేయడం లో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం జాతి మొత్తానికి ఆనంద దాయకంగా ఉందన్నారు. కల్లు గీత వృత్తిగా చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్న గౌడ్ ప్రజానీకం మొత్తం కూటమి ప్రభుత్వానికి ఋణ పడి ఉండాలన్నారు.

## వివేకానంద పాఠశాలలో దసరా వేడుకలు



పెనుమంట్ర, అక్టోబర్-01, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వివేకానంద పాఠశాలలో మంగళవారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడితే అధర్మం మీద ధర్మం చేసిన యుద్ధానికే ప్రతీక దసరా అని విద్యార్థులకు తెలిపారు. శ్రీరాముడు రావణాసురుడిపై చేసిన ధర్మ యుద్ధమే ఈ దసరా కాబట్టి అందరూ వాళ్ళ జీవితాన్ని ధర్మ మార్గంలోనే గడపాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. రకరకాలైన పిండివంటలు చేసి దుర్గమాతకు పూజలు నిర్వహించారు. బాలికలు నవదుర్గలుగా వేషధారణ చేసి అందరినీ అలరించారు. విద్యార్థుల నృత్యాలతో కేరింతలతో దసరా పండుగ వాతావరణం సందడిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది



జీలుగుమిల్లి, అక్టోబర్-01, ప్రభాతవార్త: మండలంలోని కామయ్యపాలెం, పి అంకంపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గంగాధరం మాట్లాడుతూ రైతులు పంటల సాగులో ఎరువులను తక్కువ మోతాదులో ఉపయోగించాలని తెలిపారు. ఉద్యాన మన అధికారి మణిమాల మాట్లాడుతూ ఉద్యానవల శాఖ ద్వారా డ్రిప్పు, స్ప్రిక్లర్లు రాయితీపై రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. పశు వైద్యాధికారి లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ పాడి రైతులకు పశువు కిసాన్ రైతు కార్డు కొరకు అర్హులైన పాడి రైతులు రైతు సేవా కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు సాగులో ఎలా రాబట్టాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి అంకంపాలెం సర్పంచ్ బుద్ధ జగ్గారావు, ఎంపీటీసీ నాలి శ్రీను, రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెల్లవారుజామునే పింఛన్లు పంపిణీ



పెనుమంట్ర, అక్టోబర్-01, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం నెగ్గిపూడి, వనంపల్లి, వేలంపేట గ్రామాల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు తెల్లవారుజామునే నాలుగో నెల పెన్షన్ కార్యక్రమం మంగళవారం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పింఛను దారుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం కంటే పింఛన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, వీఆర్ఏ కృష్ణ గుమస్తా గోవింద్, అంగన్వాడీ టీచర్ సావిత్రి, పాల నాగవర ప్రసాద్, జిల్లా టీచర్స్ విభాగం అధ్యక్షులు, చిర్ల బాలాజీ రెడ్డి, వెలగల మల్లికార్జున్ రెడ్డి, కడలి వెంకటేశ్వరరావు ఓఎన్జిసి, తోలేటి రాంబాబు (రాష్ట్ర బ్రాహ్మణ సంఘం), కడలి సుబ్రహ్మణ్యం, కడలి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చాట్రాయి ఇంచార్జ్ ఎండిఓగా రాణి



చాట్రాయి, అక్టోబర్ 1, ప్రభాతవార్త : చాట్రాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.రాణి ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించారు. ముసునూరు ఎండిఓ గా పనిచేస్తున్న రాణి కి కాట్రా ఎండిఓ గా అదనపు బాధ్యతలు అప్పగించటంతో మంగళవారం విధులకు హాజరయ్యారు. చాట్రాయి ఎండిఓగా ఇప్పటివరకు పనిచేసిన దుర్గాప్రసాద్ సోమవారం పదవి విరమణ చేయటంతో ఇన్చార్జిని నియమించాల్సి వచ్చింది.

## మద్యం షాపుల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ అమలు చేయాలి
## బండి ప్రసాద్

పెనుమంట్ర, అక్టోబర్-01, ప్రభాతవార్త: ఆచంట తహసిల్దార్ కు బ్యాక్వర్డ్ అండ్ మైనారిటీస్ కమ్యూనిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బామ్ సెఫ్) ఆచంట నియోజకవర్గ కన్వీనర్ బండి ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రికి క్రింది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్స్ నిధులు అమలు చేయాలన్నారు, ఎస్సీ ఎస్టీలకు మద్యం షాపులు కేటాయింపులు లో రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో దళిత గిరిజన బందు ప్రారంభించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు మూడు ఎకరాల భూమి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్



ముత్తాబత్తుల త్రిమూర్తులు, దిగుపాటి విజయ గోపాల్, అర్జాల వెంకటేశ్వరరావు, కట్ట కిరణ్ కుమార్, మానుకొండ శ్రీనివాసరావు, వడ్డలపాటి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.


## తక్షణం ఆశ వర్కర్ లక్ష్మి మంగను విధుల్లోకి తీసుకోవాలి
## ఆర్ లింగరాజు

టి.నర్సాపురం, అక్టోబర్-01, ప్రభాతవార్త: మండల కేంద్రం టి.నర్సాపురం పీహెచ్సీలో ఆశా వర్కర్ కె లక్ష్మీ మంగ ను అక్రమ తొలగింపు నిరసనగా గత ఐదు రోజుల నుండి విధులు బహిష్కరించి ఆశ వర్కర్లు ఆందోళన చేస్తున్నారు. దానిలో భాగంగా మంగళవారం గ్రామంలో ధర్నా శిబిరం నుండి గ్రామంలో ర్యాలీ చేసుకుంటూ అంబేద్కర్ సెంటర్ వద్దకు ర్యాలీగా చేరుకొని అనంతరం మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలతో స్థానిక పిహెచ్సిలో మెడికల్ ఆఫీసర్ ఎంఎల్ హెచ్ పి నాగబాబు ఆశా వర్కర్ను వేధించి అన్యాయంగా తొలగించారని అన్నారు. జిల్లా అధికారులు సైతం వారి వాదనే విని ఏకపక్షంగా తొలగించారన్నారు. ఇటీవల డిఎం అండ్ హెచ్ ఓ ను యూనియన్ మళ్లీ రీఅక్వైరీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ నేటి వరకు విచారణ ప్రారంభంగా పోవడం విచారకరమన్నారు. ఆవేదనతో లక్ష్మీమంగకు మద్దతుగా పిహెచ్సి పరిధిలోని 46 మంది ఆశాలు విధులు బహిష్కరించి ఆమెకు మద్దతుగా నిరసనలలో పాల్గొంటున్నారన్నారు. నిన్నటి నుండి చుట్టుపక్కల మండలాల్లోని ఆశా కార్యకర్తలు వందలాదిమంది టీ నర్సాపురం చేరుకొని ఆశ వర్కర్ కి మద్దతుగా ఆమెకు



న్యాయం చేయాలని నిరసనల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉద్యమం జిల్లా స్థాయికి విస్తరించక ముందే జిల్లా ఆఫీసర్లు తక్షణమే ఆమెకు న్యాయం చేయాలని ఎమ్మెల్ హెచ్ పి నాగబాబును సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక అధికార పార్టీ ప్రతినిధులు ఒత్తిడి చేసి లక్ష్మీ మంగను అన్యాయంగా తొలగించారని అన్నారు. దానికి జిల్లా స్థానిక మెడికల్ అధికారి లొంగిపోయి ఎలాంటి ప్రభుత్వ ప్రోసీజర్ పాటించకుండా లక్ష్మీ మంగకు అన్యాయం చేశారని అన్నారు తక్షణమే ఆయన విధుల్లోకి తీసుకోకుంటే జిల్లా స్థాయి ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు స్థానిక పిహెచ్సి ఆశ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## కె ఎస్ గట్టులో పెన్షన్లు పంపిణి .



అత్తిలి – అక్టోబర్ 1 ( ప్రభాత వార్త ): రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒక్క రోజులోనే అందరికీ అందేలా పనిచేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అత్తిలి మండలం కేఎస్ గట్టు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన అందచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్ని పథకాలను అందిస్తామని అన్నారు.మండల టీడీపీ అధ్యక్షుడు అనాల ఆదినారాయణ రావు, దాసం బాబ్జి, పూతినిడి శ్రీనివాసరావు, కోరిపల్లి హరి , ఎంపీడీవో అమీలు జామ, కడల శ్రీను, కడల సుశీల, చిట్యాల పార్వతి, వేంద్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాన్ టీచింగ్ స్టాఫ్ కు వీడ్కోలు



అత్తిలి – అక్టోబర్ 1 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది హర్షద్ , మాధవరావు , శ్రీనుబాబు బదిలీ ఐన సందర్భంగా వీడ్కోలు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. సిబ్బంది సేవలను ఉపాధ్యాయులు డిఎంజి ప్రసాద్ , జి. శ్రీనివాసరావు , పురుషోత్తం , సుజాతాదేవి , ఆత్మలింగం తదితరులు అభినందించారు.

**పెన్షన్ పంపిణి లో పాల్గొన్న కూటమి నాయకులు .**



అత్తిలి – అక్టోబర్ 1 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి మంగళవారం ఉదయమే పంపిణి ని పూర్తిచేశారు. మొదటి రోజే నూరు శాతం పింఛన్లు పంపిణి చేయాలన్న అధికారుల లక్ష్యానికి అనుగుణంగా పింఛన్లు అందచేశారు. ప్రభుత్వపరంగా సిబ్బంది తో పాటు కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు. మండల తెలుగుదేశం నాయకుడు బోడపాటి సూర్యచంద్రరావు , పుప్పాల అర్జునరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వృధాప్యం లో వున్నవారిని సంతోష పరచాలి

అత్తిలి – అక్టోబర్ 1 ( ప్రభాత వార్త ):బాల్యం లో ఉన్న అవస్థలు అన్నీ మరలా వృద్ధాప్యంలో పునరావృతం అవుతాయని, మానవ ఆధ్యాత్మిక బాంధవ్యం అలవరచుకోని , వృద్ధాప్యం లోకి వచ్చిన తర్వాత, వారికి సరైన రక్షణ ఏర్పాటు చేసి, వారిని సంతోష పరచాలని పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా అనుగ్రహ భాషణ చేశారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా అత్తిలీ గ్రామంలో స్థానిక కార్యకర్తల నేతృత్వంలో ఏర్పాటు చేసిన జ్ఞాన చైతన్య సదస్సు కు విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా ముఖ్య అతిథిగా విచ్చేసి 54 మంది వృద్ధులకు శాలువ కప్పి, ప్రసాదం బహుకరించిరీ. నా మొక్క నా శ్వాస కార్యక్రమంలో 90 మొక్కలను డా . ఉమర్ ఆలీషా పంపిణీ చేశారు. దాడి పాపయ్యమ్మ ని స్వామి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువు కి స్థానిక కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఠం స్థానిక కన్వీనర్ నంద0 తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## తణుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐగా
## సత్తి మణికంఠరెడ్డి



తణుకు (ప్రభాత వార్త). ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ తణుకు సీఐగా సత్తి మణికంఠరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జగ్గయ్యపేట నుంచి బదిలీపై వచ్చిన మణికంఠరెడ్డి మంగళవారం విధుల్లోకి చేరారు. ఆయన స్థానంలో ఇక్కడ పని చేసిన మద్దాల శ్రీనివాసరావు పాలకొల్లు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ మణికంఠరెడ్డికి కింది స్థాయి అధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

## ఎన్ఆర్ఈజీఎస్ గ్రామసభల
## షెడ్యూల్ విడుదల

100 రోజుల ఉపాధి హామీ
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం
ఆంధ్రప్రదేశ్

తణుకు (ప్రభాతవార్త) :మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల ప్రణాళిక ఖరారు చేసుకునే గ్రామసభల షెడ్యూలు విడుదలయ్యింది. ఈమేరకు తణుకు మండలపరిషత్ అభివృద్ధి అధికారి కె కిరణ్ కుమార్ షెడ్యూలు కాపీని పత్రికలకు విడుదల చేశారు. మండలంలోని 9 గ్రామాల్లోనూ ఈనెల రెండవ తేదీ ప్రారంభమై అక్టోబర్ 30వ తేదీతో ఈ సభలో ముగియనున్నాయని తెలిపారు. అన్ని గ్రామాల్లోనూ ప్రాథమిక సభ రెండవ తేదీ నిర్వహిస్తుండగా ముగింపు సభ దువ్వ లో నవంబర్ రెండవ తేదీనా, కొమరంలో అక్టోబర్ 2వ తేదీ, కోణాల లో అక్టోబర్ 29వ తేదీ, మహాలక్ష్మి చెరువులో అక్టోబర్ 28వ తేదీ, మండపాక లో నవంబర్ మూడవ తేదీ, ముద్దాపురంలో అక్టోబర్ 29వ తేదీ, తేతలిలో నవంబర్ రెండవ తేదీ, వేల్పూరు ఎర్రాయి చెరువులో అక్టోబర్ 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సభలకు ఆయా గ్రామాల ప్రజలు సర్పంచ్ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు ఉపాధి హామీ పథకం కూలీలు మెట్లు ఇంజనీరింగ్ సిబ్బంది విలేజ్ సర్వేయర్స్ అగ్రికల్చర్ హార్టికల్చర్ అసిస్టెంట్ లో విలేజ్ ఆర్గనైజేషన్ సభ్యులు లైన్ డిపార్ట్మెంట్స్ వారు విధిగా పాల్గొని గ్రామసభలో లేబర్ బడ్జెట్ తయారు చేయవలసినదిగా ఎంపీడీవో కోరారు.

## వరద బాధితుల సహాయార్థం కొనసాగుతున్న విరాళాల వెల్లువ

భీమవరం అక్టోబర్ 1 ప్రభాతవార్త :ఆచంట మండలం నాలుగు గ్రామాలు నుండి 3,00,232 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కు అందించారు.మంగళవారం జిల్లా కలెక్టరేటు ఛాంబరులో కలెక్టరు చదలవాడ నాగరాణి కి మండల తహశీల్దారు, సిబ్బంది చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం ఎంతో మంది ఉదారంగా ముందుకువచ్చి వస్తువులు, నగదు రూపేణా విరాళాలు అందించి పెద్దమనసు చాటుకున్నారన్నారు. విరాళాలు అందజేసిన గ్రామ ప్రజలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారిని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అభినందించారు.ఆచంట ఛాంబర్ ఆఫ్ కామర్స్ రూ.1,01,116, కరుగోరుమిల్లి గ్రామ ప్రజలు రూ.1,01,116, భీమలాపురం గ్రామ నివాసి చల్లా వెంకట కృష్ణ సుబ్బారాయుడు రూ.21,000/-, వల్లూరు గ్రామ నివాసి అరుమిల్లి రామేశ్వర స్వామి రూ.30,000/-, వల్లూరు గ్రామనివాసి ముప్పాల వెంకట సత్యనారాయణ రూ.20,000, వల్లూరు గ్రామ నివాసి కడారి రామ కృష్ణ రూ.27,000%శ్రీ%- లు ఆరు చెక్కులు కలిపి మొత్తం రూ.3,00,232/- లు ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆచంట ఇంచార్జి తహశీల్దారు డి.సుగుణ సంధ్య, డిప్యూటీ తహశీల్దారు యం.ప్రసాద రాజు, ఆర్ఐ సి.హెచ్.జయలలిత, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

తణుకు ( ప్రభాత వార్త) : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవాల్సిన కోవలసిన బాధ్యత ప్రజలపై ఉందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బొద్దాని నాగరాజు అన్నారు. మంగళవారం తణుకు నరేంద్ర సెంటర్లో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ నల్ల రిబ్బన్లు, ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్లో విలీనం చేయాలని, గనులు కేటాయించాలని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని, తొలగించిన కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు, ప్రతాప్లు మాట్లాడుతూ విశాఖ ఉక్కు స్థాపన కోసం 32 మంది ప్రాణత్యాగం చేశారాని గుర్తు చేశారు. ఏపీలో ఏకైక భారీ పరిశ్రమను మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మోడీ మిత్రులైన అంబాని, ఆదానిలకు దేశ సంపద దోచుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు.కూటమి నేతలు తిరుపతి లడ్డుపై స్పందించినట్టుగా




విశాఖ ఉక్కు, పెరుగుతున్న ధరలుపై ఎందుకు స్పందించడంలేదని విమర్శించారు. విశాఖ ఉక్కు జోలికి వస్తే ఆందోళన ఉధృతం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ – ఏఐటీయూసీ నాయకులు బొద్దాని మురళి, బి.కిశోర్, ఎన్.రాధాకృష్ణ, ఎన్.ఆదినారాయణబాబు, గుబ్బల గోపి, పి.దక్షిణా మూర్తి, గార రంగారావు, కె.అయ్యప్ప, వల్లూరి వెంకటేశ్వర రావు, సీహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ గ్రామసభలు.

ఉండి. అక్టోబర్1. ప్రభాతవార్త.:జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గ్రామ సభలు ఈ నెల రెండో తేదీ నుండి అక్టోబర్ 31 వరకు గ్రామసభలు ఆయా సచివాలయ కార్యాలయం వద్ద జరుగునని మండల ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఒమేగా రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని 19 గ్రామాలలో సచివాలయ కార్యాలయం వద్ద గ్రామసభలు జరుగుతాయని పేర్కొన్నారు. 2025 ,26 ఆర్థిక సంవత్సరానికి సుస్థిర ఆస్తుల ప్రణాళిక రూపొందించి పనులు గుర్తించి ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందన్నారు. ఆయా సచివాలయ కార్యాలయం వద్ద జరిగే గ్రామసభలలో నియోజకవర్గ ఎమ్మెల్యే స్థాయి ప్రజల ప్రతినిధులు నుండి గ్రామస్థాయి అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొనవలసి ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

## హామీలను నెరవేరుస్తాం- ఎంఎల్ఏ చిర్రి బాలరాజు

కుక్కునూరు–ప్రభాతవార్త : ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ట్రైకర్ కార్పొరేషన్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఉప్పేరు గ్రామంలో నిర్వహించిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడి న 100 రోజుల్లో అనేక హామీలు అమలు చేశామని హృద్యాప్య వితంతు వికలాంగుల పెన్షన్ ను 1వ తారీకూనే పంపిణీ చేస్తున్నామని వృద్దులు వితంతులకు గతంలో ఇస్తున్న 3000 లతోపాటు అదనంగా మరో 1000 రూపాయిలు పెంచమన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గోదావరీ వరదలకు కుక్కునూరు వేలేరుపాడు మండలాల్లో తీవ్ర నష్టం జరిగిందని వారికి పంట నష్టరిహారం తొ పాటు ఇండ్ల నష్ట పరిహారం మంజురు చేశామన్నారు. 15 సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోని బూర్గంపాడు కుక్కునూరు రహదారి పనులను చేపట్టామన్నారు. ముంపు ప్రాంతాల ప్రజా సమస్యలను



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మండలములో పర్యటించిన ఎంఎల్ఏ చీర్రి బాలరాజు బోరాగం శ్రీనివాస్ కూటమి నాయకులూ ప్రజలు పూలు జల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు మలిశెట్టి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా ఎమ్మెల్యే

నిడమర్రు ప్రభాతవార్త : తిరుమల తిరుపతిలో ఓం నమో నారాయణాయ మంత్రాన్ని పఠించిన ఉంగుటూరు ఎంఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు గత వైసీపీ ప్రభుత్వం వెంకటేశ్వర స్వామి వారి తిరుపతి లడ్డు మహా ప్రసాదంలో జంతువుల కొవ్వుతో తయారుచేసిన నెయ్యిని వాడి తిరుమల ప్రతిష్టను హిందువులు మనోభావాలకు భంగం కలిగించిన నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పలు ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు జనసేన పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో రెండవ రోజు అనగా మంగళవారం నిర్వహించావల్సిన "ఓం నమో నారాయణాయ" మంత్రా పఠనం కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు ఎంఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తిరుమల తిరుమల దేవస్థానం నందు "ఓం నమో నారాయణాయ" మంత్రాన్ని



పఠించి,శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థిస్తూ జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తం కోరారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

నిడమర్రుప్రభాతవార్త :ఉంగుటూరు నియోజకవర్గం ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామంలో వంద రోజుల పరిపాలన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో మంగళవారం ఇంటింటికి తిరుగుతూ వంద రోజుల్లో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ పాంప్లెట్స్ స్టిక్కర్స్ అతికిస్తూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి.ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కి కూటమి ప్రభుత్వ పెద్దలకు ఆయురారోగ్యాలను దీర్ఘాయుష్యులను శాంతి సమాధానాలను ఆ భగవంతుడు వారికి ఎల్లవేళలా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగుతూ ప్రభుత్వ పాలన చేయాలని ఉంగుటూరు నియోజకవర్గం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం



మాజీ ఎంపిటిసి టి సుబ్బారావు. కే నాగేంద్ర ఎం క్రాంతి. జి నాగరాజు. సచివాలయ స్టాఫ్ పాల్గొన్నారు జై తెలుగుదేశం జై చంద్రబాబు నాయుడు జై పవన్ కళ్యాణ్ జై లోకేష్ బాబు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## గాంధీ తత్వాన్ని భావి తరాలకు అందించే
## గురుతర బాధ్యత విద్యార్థుల దే!




భీమవరం అక్టోబర్ 1ప్రభాతవార్త గాంధీ తత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించే విధంగా నేటి తరం విద్యార్థినీ విద్యార్థులు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి చైర్మన్ సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ డాక్టర్ గాంధీ పిసీ ఖాజా పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మహాత్మా గాంధీ 156వ జయంతి ఉత్సవాల సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గాంధీ పిసి ఖాజా మాట్లాడుతూ గాంధీజీ తన జీవితమంతా మానవసేవే మాధవసేవ అంటూ సామాన్యులను ప్రేమించి తన చివరి దశ వరకు తన జీవితాన్ని స్వచ్ఛత సేవ కే అంకితం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో పాల్గొన్న మేధావులు అందరూ ఉన్నత చదువులు చదివి దేశం కోసం త్యాగం చేశారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవ కు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన విద్యార్థులను కోరారు. రిటైర్డ్ డిఇఓ ఇందుకూరు ప్రసాద్ రాజు మాట్లాడుతూ పెద్దనింద్రకొలనులో ఉన్న గాంధీ క్షేత్రాన్ని ప్రతి విద్యార్థి సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహారాజు, డిఎన్ఆర్ పీజీ కోర్సెస్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఝాన్సీ లక్ష్మి,గాంధీ స్మారక నిధి కార్యదర్శి వై రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

2-10-24 TERA PAGE 8:2-10-24 TERA PAGE 8.qxd 10/1/2024 8:16 PM Page 1



# 'గేమ్ చేంజర్' నుంచి రా మచ్చా మచ్చా.. సాంగ్

ఎట్టకేలకు అభిమానుల నిరీక్షణకు బ్రేక్ పడింది. మెగా ఫ్యాన్స్‌తో పాటు, సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం గేమ్ చేంజర్ నుంచి సెకండ్ సాంగ్ రా మచ్చా మచ్చా.. సాంగ్ రిలీజైంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ చేంజర్. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. రామ్ చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా తెరకెక్కిన ఈ పాటను శంకర్ తనదైన మార్క్ చూపిస్తూ గ్రాండియర్‌గా తెరకెక్కించారు. రామ్ చరణ్ ఎనర్జిటిక్, స్టైలిష్ లుక్‌లో అలరించారు. ఇక గ్రేస్‌తో ఆయన వేసిన హుక్ స్టెప్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. ఈ పాటలో ఏకంగా 1000కిపైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేయడం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృతులను బేస్ చేసుకుని పాటను శంకర్ వినూత్నంగా తెరకెక్కించారు.



ఏపిలో గుసాడి, కొమ్ము కోయ, తప్పెట గుళ్ల వంటి జానపద నృత్యాలతో పాటు వెస్ట్ బెంగాల్‌కు చెందిన చౌ, ఒరిస్సాకు చెందిన గుమ్రా, రానప్ప, పైకా, దురువ వంటి వాటితో పాటు కర్ణాటకకు చెందిన హలారి. ఒక్కలిగ, గొరవర, కుణిత వంటి నృత్య రీతులను కూడా భాగం చేశారు శంకర్. గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో మ్యూజిక్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో పాటు రూపుదిద్దుకుంది. రామ్ చరణ్, కియారా అద్వానీ, గేమ్ ఛేంజర్‌లో అలరించడానికి రెడీఅయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్‌స్క్రీన్‌పై చూడాలనేఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్‌లో క్రిస్మస్ సెలబ్రేషన్స్‌టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గేమ్‌ఛేంజర్ రెడీఅంటోంది.

# 'కన్నప్ప' ఫస్ట్ లుక్ విడుదల

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ వారం ఒక అప్‌డేట్ వస్తూనే ఉందన్న విషయం విదితమే. ఈక్రమంలోనే ఇప్పటి వరకు కన్నప్ప నుంచి రకరకాల పాత్రలు, వాటిని పోషించిన ఆర్టిస్టుల పోస్టర్లతో సందడి చేశారు. ఇక ఇప్పుడు ఈ చిత్రంలో నటించిన బ్రహ్మానందం, సప్తగిరి క్యారెక్టర్లను రివీల్‌చేశారు. బ్రహ్మానందం ఈ చిత్రంలో పిలక పాత్రను, సప్తగిరి గిలక పాత్రను పోషించారు. చేపకు ఈత, పులికి వేట, కోకిలకి పాట..నేర్పిన గుగ్గురువులు.. అడవికే పాఠాలు చెప్పడానికి వస్తే.. అంటూ ఈ గురువులిద్దరు పాత్రలను అందరికీ పరిచయం చేశారు. చూస్తుంటే వీరిద్దరి కామెడీ కన్నప్ప చిత్రానికి స్పెషల్ అట్రాక్షన్ కానున్నట్టుగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, అక్షయ్ కుమార్, తిన్నడు ఉపయోగించే గుర్రం టిక్కి, మారెమ్మ పాత్రకు సంబంధించిన నటి ఐశ్వర్య లుక్‌ను రిలీజ్ చేసిన విషయం విదితమే. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల పై మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.






# 'మట్కా' సెకండ్ లుక్ విడుదల

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హైలీ యాంటిసిపేటెడ్ పీరియడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మట్కా షూటింగ్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం టీమ్ వరుణ్ తేజ్, ఫైటర్స్‌తో కూడిన చాలా కీలకమైన, ఇంటెన్స్ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తోంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న మట్కా వరుణ్ తేజ్‌కి మోస్ట్ హై బడ్జెట్ మూవీ. ప్రొడక్షన్ చివరి దశలో ఉండడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా శరవేగంగా జరుగడంతో మట్కా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం కార్తీక పూర్ణిమకు ముందుగా నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది. సినిమాకి లాంగ్ వీకెండ్ అడ్వాంటేజ్ ఉంటుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో అదరగొట్టిన మేకర్స్ సెకండ్ లుక్ రిలీజ్ చేశారు. వరుణ్ తేజ్ పోస్టర్‌లో రెట్రో అవతార్, సూట్‌లో సిగరెట్ కాలుస్తూ మెట్లపై నడుస్తున్న పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కరుణ కుమార్ పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను రాసారు. 1958, 1982 వరకు 24 సంవత్సరాల పాటు సాగే పీరియడ్ బ్యాక్‌డ్రాప్‌ని ఎంచుకున్నారు. వరుణ్ తేజ్‌ని నాలుగు డిఫరెంట్ అవతార్స్‌లో అద్భుతంగా చూపిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్, వర్కింగ్ స్టిల్స్‌లో వరుణ్ తేజ్ వైవిధ్యమైన లుక్స్ అదరగొట్టాయి. వరుణ్ తేజ్ సరసన మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి జివిప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్.



# 'జీబ్రా' టీజర్ లాంచ్ ఈవెంట్

ట్యాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనుంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. నేచురల్ స్టార్ నాని ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ జీబ్రా ప్రపంచంలోకి ఒక గ్లింప్స్ అందిస్తుంది. టీజర్‌లో బ్లాక్ హార్స్‌గా సత్య దేవ్ ఒక ఎంఎన్‌సిలో పనిచేసే వ్యక్తిగా పరిచమయ్యారు. వైట్ హార్స్‌గా ధనంజయ ఫెరోషియస్ క్యారెక్టర్‌లో కనిపించారు. సునీల్‌ని బ్యాడ్ గాయ్‌గా చూపించారు. సత్యరాజ్ వెరీ మ్యాడ్ మ్యాన్. వైఫై పాస్‌వర్డ్ చివరి ఎపిసోడ్ నవ్వులని పంచింది. టీజర్ డబ్బు, కార్లు, ఓడలు, విమానాలు, ఆవుతో సహా అనేక రకాల ఎలిమెంట్స్‌ని ప్రజెంట్ చేసింది. ఇవన్నీ కథనానికి కీలకంగా ఉంటాయి. ఈశ్వర్ కార్తీక్ కథను వినోదాత్మకంగా ఉంచుతూ డార్క్ బ్యాక్ డ్రాప్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. సత్యదేవ్,



ధనంజయ తమ విభిన్న పాత్రలలో అద్భుతమైన నటనను ప్రదర్శించారు. ప్రియా భవానీ శంకర్, సత్య అక్కల, జెన్నిఫర్ పిసినాటోతో పాటు మిగతా నటీనటులు టీజర్‌లో అలరించారు. రవి బస్రూర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెగేటివ్‌ని ఎంగేజింగ్‌గా ఉంచింది. సినిమాటోగ్రాఫర్ సత్య పొన్మార్ అందించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్. మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లుగా, జీబ్రా అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా అన్ని దక్షిణ భారతీయ భాషలు, హిందీలో థియేటర్లలోకి వస్తుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన రాక్ స్టాక్ మనోజ్ మంచు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఎస్.ఎన్.రెడ్డి నాకు మంచి శ్రేయోభిలాషి. అలాంటి మంచి వ్యక్తికి మంచి జరగాలనే కోరుకుంటాం. ఈ సినిమా కోసం భారీగా ఖర్చు చేసి, అందరూ ఎంతలా కష్టపడ్డారో నాకు తెలుసు. నా ఫేవరెట్ తమ్ముడు సత్యదేవ్ అన్నారు. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ ఈ కథని జంగిల్, రాబిట్, లయన్ ఇలా క్యారెక్టర్స్‌తో చెప్పడం మొదలుపెట్టాడు. జింగిల్ బుక్ తీస్తున్నాడమో నా వాయిస్ కోసం వచ్చాడని అనుకున్నా. తర్వాత అసలు కథ చెప్పాడు. స్టోరీ అదిరిపోయింది. ఇంత అద్భుతమైన స్క్రిప్ట్ ఇచ్చిన ఈశ్వర్‌కి థాంక్ యూ.చాలా హ్యూజ్ కాస్టింగ్ ఉన్న సినిమా ఇది అన్నారు. హీరో డాలీ ధనంజయ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సత్యదేవ్ ఈ కథ వినమని కాల్ చేశారు. ఈశ్వర్ మైసూర్ వచ్చి ఈ కథ చెప్పారు. చాలా నచ్చింది. వెరీ ఇంటెల్జెంట్ అండ్ సింపుల్ రైటింగ్. ఆడియన్స్ చాలా మంచి సినిమా చూడబోతున్నారు అన్నారు. యాక్టర్ సత్య రాజ్ మాట్లాడుతూ, మోహన్ బాబు నాకు మంచి స్నేహితులు. మనోజ్ ఈ వేడుకకు రావడం ఆనందంగా ఉంది.

# 'కమిటీ కుర్రోళ్లు' 50డేస్ సెలబ్రేషన్స్

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం కమిటీ కుర్రోళ్లు. సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయంచేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఆడియెన్స్, విమర్శకులతో పాటు సినీ సెలబ్రిటీ నుంచి అభినందనలు అందుకుని బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కమిటీ కుర్రోళ్లు సినిమా 50డేస్ సెలబ్రేషన్స్ జరిగాయి. ఈ కార్యక్రమంలో నిర్మాతల్లో ఒకరైన ఫణి అడపాక మాట్లాడుతూ, కమిటీ కుర్రోళ్లు సినిమాకు వర్క్ చేసిన టీమ్ సభ్యులందరికీ ఈ సినిమా ప్రారంభమైన విజయం, ఇంకా గొప్ప విజయాలతో కొనసాగాలని కోరుకుంటున్నాను. మా డైరెక్టర్ యదు వంశీ తొలి సినిమాతో చాలా మంచి సక్సెస్‌ను సొంతం చేసుకున్నారు అన్నారు. చిత్ర దర్శకుడు యదు వంశీ మాట్లా డుతూ, ఈరోజుల్లో 50 రోజులు సినిమా పూర్తి చేసుకోవడం అనేది అరుదుగా జరుగుతుంటుంది. మా తొలి సినిమాకే ఇలా జరుగుతుందని అనుకోలేదు. మంచి సినిమా చేస్తుందనే నమ్మకంతో అడుగు లేశాం. మా సినిమాలో వర్క్ చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు అభినందనలు అన్నారు. చిత్ర సమర్పకురాలు నిహారిక కొణిదెల మాట్లాడుతూ, కమిటీ కుర్రోళ్లు సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. ఈ క్షణాలను ఎప్పటికీ మరచిపోలేం. ఓ మంచి సినిమాను తీస్తున్నామని అనుకున్నాం. కానీ 50 డేస్ సక్సెస్‌ఫుల్ రన్ ఉంటుందని అనుకోలేదు. మంచి సినిమాను ఆడియెన్స్ చాలా పెద్ద సక్సెస్ చేశారు. మా సినిమాలో భాగమైన నటీనటులు, టెక్నీషియన్స్‌కు థాంక్స్. భవిష్యత్తులో మంచి కలిసి ఇంకా మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, నాగబాబు ప్రొడ్యూస్ చేసిన రుద్ర వీణ చిత్రానికి ప్రేక్షకుడిని, గుడుంబా శంకర్ చిత్రానికి డిస్ట్రిబ్యూటర్‌ని. ఇప్పుడుఆయన కుమార్తె నిహారిక నిర్మించిన సినిమాకు ఆహ్వానం అందుకుని రావడం ఆనందంగా ఉంది అన్నారు. నాగబాబు మాట్లాడుతూ, కమిటీ కుర్రోళ్లు సక్సెస్‌లో భాగమైన టీమ్ అందరికీ అభినందనలు. ముందు ఈ కథను ఏదైతే నెరేట్ చేశాడో దానికన్నా సినిమా ఇంకా చక్కగా తెరపై ప్రజెంట్ చేశాడు. సినిమాటోగ్రఫీ అద్భుతంగాఉంది. ఎడిటింగ్, మ్యూజిక్, విజయ్ ఫైట్స్ అన్నీ బావున్నాయి. సినిమాను చూశాను. డైరెక్టర్ యదు వంశీ సినిమాను అద్భుతంగా తెరకెక్కించాడు అన్నారు. కమిటీ కుర్రోళ్లు చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ 50 డేస్ మెమొంటోని బహూకరించారు.



# 'శ్వాగ్' ఇంటిల్లిపాది చూడదగ్గ సినిమా

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ శ్వాగ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**శ్వాగ్ సినిమా గురించి, ఇందులో మీ రాజ్యం గురించి చెప్పండి?**

శ్వాగ్ అంటే శ్వాగనిక వంశానికి సుస్వాగతం. అంత పెద్ద టైటిల్‌ని పలకడానికి ఇబ్బందిగా ఉంటుందని షార్ట్‌గా శ్వాగ్ అని టైటిల్ పెట్టాం.

**రాజ రాజ చోర తర్వాత మీరు, హసిత్ గోలి, పీపుల్ మీడియా కలిసి సినిమా చేయాలన్నప్పుడు ఎలాంటి డిస్కర్షన్ జరిగింది?**

రాజ రాజ చేస్తున్నప్పుడు సెకండ్ సినిమా చేద్దామని ఫిక్స్‌అయ్యాం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కూడా మీరు ఎప్పుడు ఫ్రీ అయితే అప్పుడు ప్రాజెక్ట్ చేసుకోమని చెప్పారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మమ్మల్ని నమ్మి రాజ రాజ చోర సినిమా ఇచ్చింది.

**శ్వాగ్ టైటిల్‌లో డాగ్స్ కనిపిస్తాయి.. దాని గురించి చెప్పండి?**




శ్వాగనిక వంశ రాజులు సింహాసనాలపై కూర్చున్నప్పుడు పక్కన డాగ్స్‌ని పెట్టుకుంటారు. డాగ్స్‌ని గుంపులు వేసుకొని వస్తుంటారు. అదొక సింబాలిక్‌గా టైటిట్‌లో పెట్టాం.

**ఇందులో మీకు కష్టమైన క్యారెక్టర్ ఏదీ?**

సింగ క్యారెక్టర్ కొంచెం ఈజీ అనిపించింది. మిగతా మూడు కష్టమైనవే. వాటి గెటప్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డిక్షన్ దేనికవే ప్రత్యేకం.

**శ్వాగ్‌లో నాలుగు తరాలని చూపించారు కదా? స్క్రీన్‌ప్లే ఎలా ఉంటుంది?**

ఒక కుటుంబం కథ చెప్పినప్పుడు స్క్రీన్‌ప్లే అందరికీ అర్థమయ్యేలా ఉండాలి. ఎలాంటి కన్ఫ్యూజన్ ఉండకూడదు. శ్వాగ్‌లో స్క్రీన్‌ప్లే అందరికీ అర్థవయ్యేలా చాలా ఎంగేజింగ్‌గా ఉంటుంది. సింపుల్‌గా ఉంటూనే చాలా కొత్తగా ఉంటుంది.

# 'ఏ హేట్ మ్యారేజ్' ప్రారంభం

కంటెంట్ ఈజ్ కింగ్‌గా నమ్ముతూ సినిమాలు తీస్తున్నారు నేటి యువ దర్శకులు. వినూత్నమైన కాన్సెప్ట్‌లతో, వైవిధ్యమైన సినిమాలు తీస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఇప్పుడు ఈ కోవలోనే యువ దర్శకుడు పరమేష్ రేణుకుంట్ల ఓ విభిన్నమైన కాన్సెప్ట్‌తో ఓ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఐ హేట్ మ్యారేజ్ పేరుతో పరమేష్ రేణుకుంట్ల దర్శకత్వంలో ఆర్య సినిమా పతాకంపై ఎం.దయానంద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. సుగి విజయ్, జుప్పీ భద్ర హీరో హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం ముహూర్తపు



సన్నివేశానికి నిర్మాత శ్రీనివాస్ రాజు క్లాప్‌నివ్వగా, ప్రముఖ దర్శకుడు సుకుమార్ అన్నయ్య, రచయిత, నిర్మాత విజయ్‌కుమార్ కెమెరా స్విచ్చాన్ చేశారు. చిత్ర సంగీత దర్శకుడు వరికుప్పల యాదగిరి ముహూర్తపు సన్నివేశానికి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, నేటి యువతరంతో పాటు కుటుంబ ప్రేక్షకులు నచ్చే భావోద్వేగాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నాం. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రంలో అన్ని వర్గాల వారికి కావాల్సిన అంశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్ అందరిని కడుపుబ్బ నవ్విస్తుంది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ ఏకధాటిగా డిసెంబర్ వరకు జరిగే షెడ్యూల్‌తో చిత్రీకరణ పూర్తవుతుంది. రొటిన్‌కు భిన్నంగా ఓ కొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు అందించబోతున్నాం అని అన్నారు. సుగి విజయ్, జుప్పీ భద్ర, పృథ్వీ, ఆశ్రిత, లోహిత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: విజయ్ .సి. కుమార్, సంగీతం: వరికుప్పల యాదగిరి,అడిషనల్ డైలాగ్స్: శ్రీనివాస్ తేజ, నిర్మాత: ఎం. దయానంద్, కథ-స్క్రీన్‌ప్లే-మాటలు-దర్శకత్వం: పరమేష్ రేణుకుంట్ల.

# 'రామ్ నగర్ బన్నీ' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా రామ్‌నగర్ బన్నీ. విస్మయశ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్. ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 4వ తేదీన రామ్ నగర్ బన్నీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్ రాము మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమాలో చంద్రహాస్ మంచి యాక్షన్ సీక్వెన్సులు చేశాడు. అతనిలో నేర్చుకోవాలనే తపన ఉంది. ఏదైనా స్టంట్ సరిగ్గా రాకుంటే నా వెంటపడి మరీ పర్ఫెక్ట్‌గా వచ్చేవరకు ట్రై చేసేవాడు. చంద్రహాస్ హీరోగా గొప్ప పేరు తెచ్చుకుంటాడు అన్నారు. లిరిక్ రైటర్‌సాగర్ మాట్లాడుతూ, ఓ రియాల్టీషో సందర్భంగా ప్రభాకర్‌ని కలిశాను. అప్పుడు చాలాసేపు మాట్లాడుకున్నాం. ఆ పరిచయంతో ఒకరోజు రామ్ నగర్ బన్నీ సినిమాకు పాట రాయమని అడిగారు. ఈ మూవీకి వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. సినిమా పెద్ద హిట్ అయి, చంద్రహాస్‌కు మంచి పేరు తేవాలి అన్నారు. లిరిక్ రైటర్ సాగర్ మాట్లాడుతూ, ముద్దుబిడ్డ సీరియల్ టైమ్‌లో ప్రభాకర్ చంద్రహాస్‌ను, దివిజను భుజాలపై ఎత్తుకుని వచ్చేవారు. ఈ రోజు చంద్రహాస్ హీరోగా ఎదగడం సంతోషంగా ఉంది అన్నారు. డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ రామ్ నగర్ బన్నీ సినిమా మంచి కంటెంట్‌తో వస్తున్నట్లు టీజర్, ట్రైలర్‌తో తెలుస్తోంది. చంద్రహాస్ ప్రామిసింగ్‌గా, ఎనర్జిటిక్‌గా కనిపిస్తున్నాడు. బాగా పర్‌ఫార్మ్ చేస్తున్నాడు అన్నారు. నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమా ట్రైలర్ సాంగ్స్ బాగున్నాయి. చంద్రహాస్ ప్రామిసింగ్‌గా ఉన్నాడు. ప్రభాకర్ కంటే చంద్రహాస్ ఇంకా ఎక్కువ గుర్తింపు, పేరు తెచ్చుకోవాలి అన్నారు. నటుడు సలీమ్ ఫేకు మాట్లాడుతూ, రామ్ నగర్ బన్నీ సినిమాలో నేను గౌలిగూడ గణేష్ క్యారెక్టర్‌లో నటించాను. ఈ సినిమాలో నటిస్తున్నప్పుడు చంద్రహాస్‌ను అబ్జర్వ్ చేశాను. అతను ఫైట్స్, డ్యాన్సులతో మిమ్మల్ని ఆకట్టుకుంటాడు.



# బంగారు బతుకమ్మ ఉయ్యాలో..



తంగేడుతో తన్మయం..
గునుగుపూలతో గుండె సందడి
చామంతితో చప్పట్ల సవ్వడి
ముద్దబంతితో మురిపాలు
పారిజాత పరిమళాలు..
మల్లెలతో మధురిమలు
ఎన్నో ఇంకెన్నో పువ్వులతో
నడిమిట్ల తామర పువ్వులో
పసుపు ముద్ద గౌరమ్మగా!
పువ్వులన్ని కలకాలం వర్ధిల్లాలని
కథలు-కథలుగా ఆట పాటలతో
ఎలుగెత్తిన గొంతుకలు అంబరాన్ని
తాకేలా ఆరాధనతో పూజలు.. !
పువ్వులు వికసించాలంటే
చెరువులు తాజాగా ఉండాలని
ప్రకృతి పదిలంగా ఉంటేనే
భావితరాలకు భవిష్యత్తు అన్న
సత్యాన్ని బతుకమ్మతో ప్రపంచానికి
చాటి చెప్పడం మన తెలంగాణ
అదృష్టంగా ఈ బతుకమ్మ!
కట్టు, బొట్టు, పసుపు, పారాణి, పట్టు
వస్త్రాల ముస్తాబుతో మహిళలు
సంబరంగా జరుపుకునే పండగ
తెలంగాణ జరుపుకునే పండగ
తెలంగాణ సంప్రదాయాలను
మారుమోగించే పండగ మన బతుకమ్మ!

ఎంగిలిపూలతో మొదలై..
సద్దుల బతుకమ్మ దాకా ముచ్చటైన
ఈ తొమ్మిది రోజుల పండగలో
నువ్వుల, పిండిల నైవేద్యాలతో ఎత్తుకుని
ఊరేగి ఒక్కోచోట గుమిగూడి
ఒక్కేసి పువ్వేసి చందమామా..
లాలించి, బుజ్జిగించి ఆటపాటలతో
ఆరాధించి, ఆనందించి ప్రకృతికి
నీరాజనం అందించే పండగ
మన తెలంగాణ బతుకమ్మ!

- న్యాలకంటి నారాయణ

# ఆడపడుచుల పూల పండుగ

వర్షాకాలం వెళ్లిపోతూ చలికాలం తొలి రోజుల్లో చెరువులు, కాలువలు నీటితో నిండి ఉంటాయి. చెరువులు, కాలువలు నీటితో నిండి ఉంటాయి. చెరువుల్లో కలువలు, తామరలు విరబూసి, ప్రకృతి అంతా రంగురంగుల పూలతో అలంకరించినట్లు రమణీయంగా ఉంటుంది. ఆ సమయంలో వస్తుంది బతుకమ్మ పండుగ. బతుకమ్మను ఆడపడుచులు గౌరమ్మకు ప్రతిరూపంగా పూజిస్తారు. రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ చేరి మహిళలు పాటలు పాడుతూ, ఆటలు కోలాటాలు ఆడుతుంటే ఎంతో కోలాహలంగా, ఆహ్లాదంగా ఉంటుంది.

బతుకమ్మ వేదికలు సప్తవర్ణశోభితంగా మారుతాయి.





పూలసంద్రాలవుతాయి. పూలకు ఎంతో రాజసం వస్తుంది. ఇది పూవులకు దక్కే గౌరవం. పూవులనే పూవులతో పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ. ఊర్లన్నీ రంగులతో పరిచిన తివాచీల మాదిరిగా, భూదేవికి చేసిన గొప్ప అలంకరణగా చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రాంతంలో ఒకవైపు బతుకమ్మ పండుగ, ఆంధ్రప్రాంతంలో కనకదుర్గాదేవి ఆలయంలో నవరాత్రులు, దసరా ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుపుతారు. తెలంగాణలో పండుగ సందర్భంగా ఇంటికి చేరే ఆడబిడ్డలతో కుటుంబాలు సందడిగా ఉంటాయి. మహాలయ అమావాస్య మొదలుకొని దుర్గాష్టమి వరకు బతుకమ్మ తొమ్మిదిరకాల పేర్లతో తొమ్మిది రకాల నైవేద్యాలు సమర్పించి కొలుస్తారు. అదేవిధంగా శుక్లపాడ్యమితో మొదలయ్యే నవరాత్రులు దశమితో పూర్తవుతాయి. ఆలయాలలో, వీధుల్లో అమ్మవారి విగ్రహాలు ఏర్పాటుచేసి పూజలు జరుపుతారు. వీటినే 'శరన్నవరాత్రులు' అంటారు. ఆశ్వయుజ మాసంలో వచ్చే అమావాస్యను ఎంగిలిపూల అమావాస్యగా, పితృ అమావాస్యగా పిలుస్తారు. బతుకమ్మకు సంబంధించి ఒక కథ వాడుకలో ఉంది. చోళదేశాన్ని ధర్మాంగదుడు అనే రాజు. అతని భార్య సత్యవతి. ఆమె నూరు నోములు నోచి నూరుగురు పుత్రుల్ని సంతానంగా పొందుతుంది సత్యవతి. కానీ వారంతా శత్రువుల చేతుల్లో చనిపోతారు. ఆ ఘోరాన్ని భరించలేని ఆ దంపతులు అరణ్యానికి వెళ్లి తపస్సు చేస్తారు. లక్ష్మీదేవి సాక్షాత్కరించి ఏం కావాలో కోరు కొమ్మంటుంది. లక్ష్మీదేవినే తమకు కూతురుగా జన్మించమని కోరతారు ఆ దంపతులు. వారి కోరిక మేరకు సత్యవతి గర్భంలో లక్ష్మీదేవి కూతురుగా జన్మిస్తుంది. వశిష్ఠాది మహర్షులు ఆ బాలికను 'బతుకమ్మ' అని దీవిస్తారు. ఆ తరువాత కాలంలో శ్రీహరి చక్రాంగదుడుగా వచ్చి ఆమెను వివాహం చేసుకుంటాడు. ఆ విధంగా బతుకమ్మ ప్రాచుర్యంలోకి వచ్చినట్లు చెబుతారు. బతుకమ్మను పేర్చడం ఒక కళ. ఒక పళ్లెంలో బీర ఆకులు పరిచి చుట్టూ తంగేడు పూలు పెట్టుకుంటూ మధ్యలో చిక్కుడు ఆకులు, గుమ్మడి ఆకులు నింపుతూ ఒక్కొక్క వరుస పేరుస్తూ శిఖరంలా వచ్చేంత వరకు పేర్చి పైన పసుపు ముద్దతో గౌరమ్మను చేసి పెడతారు. తొమ్మిదిరోజులపాటు జరిగే ఈ బతుకమ్మ వేడుక మొదటి రోజు అమావాస్యనాడు



చేసే బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. ఈ రోజున బతుకమ్మను గునుగుపూలు, బంతిపూలతో పేరుస్తారు. నైవేద్యంగా నువ్వుపిండి ప్రసాదం పెడతారు. రెండవరోజు తంగేడు, బంతి, అడవి గడ్డిపూలతో పేర్చి సప్పడిపప్పు, బెల్లం, అటుకులు నివేదిస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మగా పిలుస్తారు. చామంతి, మందారం, సీతజడ, రామబాణం పూలతో పేర్చుతారు. ఈ రోజు నైవేద్యంగా పాలు, బెల్లం, ముద్దపప్పు పెడతారు. నాలుగవరోజు నానబియ్యం బతుకమ్మగా పిలుస్తారు. ఈ రోజున తంగేడు, గునుగు, తామరపూలతో పేరుస్తారు. ఇక నైవేద్యంగా నానబియ్యం, పాలు నివేదిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మ అంటారు. ఈ రోజున బతుకమ్మను తంగేడు, గునుగు, చామంతి, మందారపూలతో పేరుస్తారు. నైవేద్యంగా అట్లు, దోశలు పెడతారు. ఆరోరోజు అలిగిన బతుకమ్మ. ఈ రోజు బతుకమ్మ పేర్చరు. ఏడవరోజు వేపకాయల బతుకమ్మగా పిలుస్తారు. ఈ రోజు బతుకమ్మను తంగేడు, గునుగు, చామంతి, గులాబీ పూలతో పేరుస్తారు. బియ్యంపిండితో వేపకాయలు చేసి నైవేద్యంగా పెడతారు. ఎనిమిదోరోజు వెన్నముద్దల బతుకమ్మ. తంగేడు, గునుగు, చామంతి, బంతిపూలతో పేర్చి నైవేద్యంగా నువ్వులు, నెయ్యి, వెన్న, బెల్లం సమర్పిస్తారు. తొమ్మిదోరోజు చివరిరోజు సద్దుల బతుకమ్మ. ఎంతో వైభవంగా చేస్తారు. వీలైనంత ఎత్తుగా బతుకమ్మను పేర్చి రకరకాల వంటకాలతో నైవేద్యాలు పెట్టి అంతా కలిసి ఆటపాటలతో సంబరంగా పండుగను జరుపుకుంటారు.

డా॥ పులివర్తి కృష్ణమూర్తి



# మంచి మార్గంలో నడవాలన్నదే ..

గాంధీ తన జీవితంలో స్వయంగా మరియు ఇతరుల వలన జరిగిన విషయాల అనుభవం నుండి తీసుకున్న నిర్ణయాలే ఎవరికి, ఎందుకూ కూడా భయపడకుండా ఉండడం 'తల్లి తండ్రులకి అబద్ధం చెప్పి మోసం చేయొద్దు అనుకోవడం. ఎప్పుడు నిజమే చెప్పాలి అని సత్య మార్గంలో నడవడం మరియు తన తోటి వారిని కూడా ప్రోత్సహించడం, సత్యము పలకడం కోసం ఏమైనా చేయవచ్చు అని హరిశ్చంద్ర నాటకం ద్వారా తీసుకున్న నిర్ణయం, ట్రైన్‌లో తనకు జరిగిన అన్యాయం ఇంకా ఎవరికి జరుగొద్దు అని 'సత్యగ్రహ్' ఉద్యమాన్ని మొదలు పెట్టడం.. ఇవన్నీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీకి ఎవరు చెప్పలేరు తాను స్వయంగా తీసుకున్న నిర్ణయాలే.. మనం ఇప్పుడు ఇలా స్వాతంత్ర్యంగా జీవించడానికి కారణం. ఇప్పటికి తన మాటలు, మార్గాలు మనం అనుసరించేలా చేస్తున్నాయి. అందరు మంచి మార్గంలో నడవాలన్నదే గాంధీ కోరిక.

ఒకసారి గాంధీ యొక్క తరగతి గదికి ఎడ్యుకేషన్ ఆఫీసర్ వచ్చాడు. అపుడు ఇంగ్లీష్‌క్లాస్ జరుగుతుంది. ఆఫీసర్ నేను కొన్ని ఆంగ్ల పదాలు చెప్తాను వాటిని మీరు చూడకుండా రాయాలి అని చెప్పాడు. అక్కడే ఉన్న మాస్టారు ఆ మాట విని భయపడ్డాడు. ఏ విద్యార్థి అయినా తప్పుగా రాస్తే తన పరిస్థితి ఎలా అని..? ఆఫీసర్ కొన్ని పదాలు చెప్పాడు. ఒక్క గాంధీ తప్ప మిగతా అందరు కరెక్ట్‌గా రాసారు. అది చూసిన మాస్టారు గాంధీకి పక్క వారి దాంట్లో చూసి కాపీ చేయమని సైగలు చేసాడు. కానీ గాంధీ అలా చేయలేదు. క్లాస్ నుండి ఆఫీసర్ వెళ్లిపోయాక మాస్టారు గాంధీ దగ్గరికి వెళ్లి, నేను చెప్పాను కదా..! కాపీ చేసి రాయమని ఎందుకు చేయలేవు? అని కోపగించుకున్నాడు. అపుడు గాంధీ, సారీ మాస్టారు నేను కాపీ చేయలేను నేను ఎంతవరకు రాయగలనో అంతే రాస్తాను. అని చెప్పాడు. అంత చిన్న వయసులోనే గాంధీజీ పక్క వారి దాంట్లో చూసి కాపీ చేయమని సైగలు చేసాడు. కానీ గాంధీ అలా చేయలేదు. క్లాస్ నుంచి ఆఫీసర్ వెళ్లిపోయాక మాస్టారు గాంధీ దగ్గరికి వెళ్లి, నేను చెప్పాను కదా..! కాపీ చేసే రాయమని ఎందుకు చేయలేవు? అని కోపగించుకున్నాడు. అపుడు గాంధీ, సారీ..! మాస్టారు నేను కాపీ చేయలేను నేను ఎంత వరకు రాయ గలనో అంతే రాస్తాను. అని చెప్పాడు. అంత చిన్న వయసు లోనే గాంధీజీ యొక్క నిజాయితీని చూసి మాస్టారు ఆశ్చర్య పోయాడు.

# చిట్టి రైతులు సాగు చేస్తున్నారు !



పప్పులు, కూర గాయలు, పండ్లు ఎక్కడి నుంచి వస్తాయని పిల్లల్ని అడగండి! చాలామంది సమాధానం 'దుకాణం నుంచి' అనే వస్తోంది. నష్టాలు వస్తున్నాయని ఇప్పటికే చాలామంది వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. ఇలాగైతే రాబోయ్యే తరాల భవిష్యత్తేంటి? ఇదే ఆలోచించారు మాయా గణేష్. అందుకే బుజ్జి రైతులను తయారుచేస్తున్నారామె. ఎలాగంటే.. మాయా గణేష్‌కి పర్యావరణంపై ప్రేమెక్కువ. సంబంధిత చదువులే చదవాలనుకుంటే ఇంట్లోవాళ్లు ఒప్పుకోలేదు. దీంతో ఎంబిఎలో చేరాల్సి వచ్చింది. ఆపై కార్పొరేట్ కొలువులో కుదురుకున్నారు. ఈమెది చెన్నై. సంపాదన బాగున్నా.. ఏదో అసంతృప్తి. అప్పుడు వాళ్లమ్మ 'ఓసారి నీకు నచ్చింది ప్రయత్నించు. ఉద్యోగానుభవం ఉంది కాబట్టి, అక్కడ విఫలమైనా తిరిగి ఉద్యోగం చేసుకోవచ్చు. అని సలహానిచ్చారు. ఆ ప్రోత్సాహంతో ఉద్యోగం నుంచి విరామం తీసుకుని యుకెలో ఎన్విరాన్ మెంట్ అండ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్‌లో మాస్టర్స్ చేశారు. అక్కడ ప్రభుత్వ స్థలాల్లో స్థానికులు ఇంటి అవసరాలకు పంటలు పండించుకోవడం ఆమెను ఆకర్షించింది. భారత్‌కి తిరిగొచ్చాక ఇక్కడా కొద్దపాటి స్థలాల్లో సాగు ప్రారంభించారు. కానీ యువత వ్యవసాయానికి దూరమవడం, అరుదైన వంగడాలు కనుమరుగవ్వడం ఆమెను బాధించింది. రాబోయే తరాల భవిష్యత్తేంటని ఆందోళ కలిగింది.

అప్పుడే 'పిల్లలకే వ్యవసాయం పరిచయం చేస్తే' అన్న ఆలోచన వచ్చింది. తెలిసిన వారి సాయంతో 2018లో ఒక పాఠశాలలో 'స్కూల్ గార్డెన్' ప్రారంభించింది. ఒకవైపు కంపోస్ట్, మరోవైపు తను సేకరించిన వంగడాలతో సేంద్రియన సాగు మొదలు పెట్టింది. పనులన్నీ పిల్లలే చేస్తారు. భిన్నరకాల కాయగూరలు, ఆకుకూరలు, పత్తి వంటివి పండిస్తున్నారు. వీటిని స్కూల్ కమ్యూనిటీలో అమ్ముతారు. వచ్చిన ఆదాయాన్ని పరికరాలు సమకూర్చుకోవడానికీ, సాగుకు పెట్టుబడిగానూ ఉపయోగిస్తున్నారు.




ఒక ఎకరం స్థలంలో 30 రకాల పంటలు వేయిస్తాం. ప్రతి ఒక్కరితో సాగుకు సంబంధించి అన్ని పనులూ చేయిస్తాం. ఇప్పుడు వాళ్ల ప్లేట్‌లోకి ఎంత కష్టపడితే ఆహారం వస్తుందో వాళ్లకి తెలుసు. తొలిరోజుల్లో ఏడో తరగతి, ఆపై క్లాసుల వారితో సాగు చేయించేవాళ్లం. ఇప్పుడు ఒకటో తరగతి నుంచీ అనుమతిస్తున్నాం. కేవలం సాగు విషయాలే కాదు.. నలుగురితో కలిసి పనిచేయడం, వాతావరణ ప్రాధాన్యం వంటివెన్నో విషయాలు తెలుస్తాయి. అంటోన్న మాయ ప్రయత్నాన్ని అభినందించాల్సిందే కదూ!

**చెలి చిట్కా**

ఓ రాత్రంతా కమలా, బత్తాయి పళ్ళతొక్కలు నీటిలో నాన వేసి ఆ నీటితో స్నానం చేస్తే ఘుమఘుమ లాడుతూ ఒళ్ళు మిల మిలా మెరుస్తుంది.

# షాంపూలో ఇవీ కలపొచ్చట !

షాంపూను నేరుగా కాకుండా కొన్ని నీళ్లలో కలుపుకొని తలస్నానం చేయడం మనకు తెలిసిందే. అయితే కేవలం నీటిలోనే కాకుండా కొన్ని పదార్థాలనూ షాంపూలో కలుపుకొని తలస్నానం చేయచ్చంటున్నారు నిపుణులు. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు.



1. రోజ్‌వాటర్‌లో షాంపూను కలిపి తలస్నానం చేస్తేకుదుళ్లలో దురద, అలర్జీ, ఇన్ఫెక్షన్.. వంటివి దూరమవుతాయి. అంతేకాదు.. జుట్టు మెత్తగా, పట్టుకుచ్చులా మెరుస్తుంది.
2. షాంపూలో కాస్త ఎసెన్షియల్ ఆయిల్ కలిపి చూడండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గి మరింత ఒత్తుగా పెరుగుతుంది.
3. జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంటే.. షాంపూలో నిమ్మరసం కలిపి చూడండి. వెంట్రుకలు నిగనిగలాడుతూ పట్టుకుచ్చులా మెరుస్తాయి.
4. షాంపూలో కాస్త తేనె కలిపితే జుట్టు పొడిబారకుండా తేమను సంతరించుకుంటుంది. తేనె కుదుళ్లను ఆరోగ్యంగా మారుస్తుంది.



# కడుపురబ్బరం బాధిస్తుంటే..

కొన్ని రకాల పదార్థాలు తీసుకున్నప్పుడు కడుపుబ్బరంగా అనిపిస్తుంది. చాలా అసౌకర్యంగా ఉంటుంది.



మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నప్పుడు, కొన్నిసార్లు నెలసరి సమయంలో కూడా ఇలా అనిపించడం సహజం. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు.

✦ తక్కువ ఆహారం ఎక్కువసార్లు తినడం వల్ల కడుపుబ్బరం రాకుండా జాగ్రత్తపడచ్చు.

✦ శరీరంలో సోడియం స్థాయులు పెరిగినా, డీ హైడ్రేషన్‌కి గురైనా, టీ-కాఫీలు ఎక్కువగా తాగినా కడుపుబ్బరం బారిన పడే అవకాశాలెక్కువ. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగడం (గోరువెచ్చటి నీళ్లైతే మరీ మంచిది), వంటకాల్లో ఉప్పు తగ్గంచడం మంచిదంటున్నారు నిపుణులు.

✦ కొన్ని రకాల శీతల పానీయాలు తాగినప్పుడు కూడా కడుపు ఉబ్బరానికి గురవుతుంది. కాబట్టి వీటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఒకవేళ తాగాలనిపిస్తే మితంగా తీసుకోవాలి.

✦ కొంతమంది పాస్తా, వైట్ బ్రెడ్ వంటివి తీసుకున్నప్పుడు కూడా కడుపుబ్బరానికి గురవుతుంటారు. కాబట్టి ఈ పదార్థాల్ని మితంగా తీసుకోవడం మంచిది.

✦ స్మూతీస్, పండ్ల రసాలు తాగేటప్పుడు స్ట్రా ఉపయోగించ కుండా.. నేరుగా గ్లాస్‌తోనే తాగడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా గాలి కడుపులోకి చేరకుండా ఉబ్బరం రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

✦. కడుపుబ్బరం నుంచి ఉపశమనం పొందడానికి ఈ చిట్కాలు కొంతవరకు ఉపయోగిస్తాయి. అయితే ఈ సమస్య ఎప్పుడో ఒకసారి కాకుండా పదే పదే తలెత్తితే మాత్రం అశ్రద్ధ చేయకుండా డాక్టర్‌ని సంప్రదించడం మంచిదని చెబుతు న్నారు నిపుణులు. తద్వారా ఇతర అనారోగ్యాల బారిన పడే ప్రమాదం తప్పుతుందంటున్నారు.

# మూడ్ బాలేదా? ఇలా చేయండి..




మన మనసు రోజూ ఒకేలా ఉండదు. ఒక రోజు ఉత్సాహంగా మొదలై పనులన్నీ చకచకా పూర్తి చేస్తే.. మరో రోజు డల్‌గా ప్రారంభమై..దాని ప్రభావం చేసే పనిపై, ఉత్పాదకతపై పడుతుంది. ఇందుకు వ్యక్తిగతంగా, వృత్తిపరంగానే కాదు ఇతర విషయాలూ కారణం కావచ్చు. ఏదేమైనా రోజు ప్రారంభంలోనే మనసు బాగోకపోవడం వల్ల ప్రతికూల ఆలోచనలు ఆవహిస్తాయి. పని పైనా దృష్టి పెట్టలేం. కాబట్టి ఇలాంటప్పుడు మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవాలంవటేకొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..

**ప్రకృతికి దగ్గరగా...** మనసు బాగోకపోయినా.. సమయానికి పని పూర్తి చేయాలని బలవంతంగా డెస్క్‌కే పరిమితమవుతుంటారు చాలామంది. నిజానికి దీనివల్ల పని ముందుకు కదలకపోగా.. మనసుపై మరింత ఒత్తిడి పడుతుంది. ఇలా పైపైన చేసే పని ద్వారా ఆశించిన ఉత్పాదకతనూ పొందలేం. కాబట్టి ఇలాంటప్పుడు పని నుంచి కాస్త విరామం తీసుకొని ప్రకృతితో గడపమంటున్నారునిపుణులు. మనసు బాగోకపోయినప్పుడు పది నిమిషాలు ప్రకృతితో మమేకమైతే ఒత్తిళ్లన్నీ మాయమై..తిరిగి పునరుత్తేజితం కావచ్చని ఓ అధ్యయనంలో కూడా తేలింది. కాబట్టి మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవడానికి ఈ చిట్కా పాటించవచ్చు. ఒకవేళ పచ్చటి ప్రకృతి తమ చుట్టూ లేతనుకఉంటే.. ఆఫీస్‌లో మీకు నచ్చిన ప్రదేశం అంటూ ఒకటి ఉండే ఉంటుంది. కాబట్టి కాసేపు అక్కడ గడిపినా సమాన ఫలితాన్ని పొందచ్చంటున్నారు నిపుణులు. మీ బాస్ ఒప్పుకుంటే ఆ రోజంతా అక్కడే కూర్చొని పనిచేయచ్చు.

**సరిగ్గా నిద్రపోయారా? ..** వృత్తిరీత్యా ఇప్పుడు చాలా సమయం కంప్యూటర్, ల్యాప్‌టాప్ ముందు గడపాల్సి వస్తోంది. అయితే దాన్నుంచివెలువడే బ్లూ లైట్ మన శరీరంలో మెలటోనిన్ అనే హార్మోన్ విడుదలను నియంత్రిస్తుంది. మనల్ని సుఖనిద్రకు ప్రేరేపించే హార్మోన్ ఇది. ఈ హార్మోన్ స్థాయులు తగ్గడం వల్ల రాత్రుళ్లు సరిగ్గా నిద్ర పోక.. దాని ప్రభావం మరుసటి రోజు పనిపై పడుతుంది. కాబట్టి.. పని వేళల్లో కాకుండా మిగతా సమయాల్లో ఇలాంటి గ్యాడ్జెట్లను పూర్తిగా పక్కన పెట్టమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఇంట్లో వాళ్లతో, స్నేహితులతో సమయం గడపడం.. అభిరుచులపై దృష్టి సారించడం వల్ల మనసు మరింత ఉత్తేజితం అవుతుంది. అలాగే ఖాళీ సమయాల్లో వ్యాయామానికి సమయం కేటాయించినా శరీరంలో హ్యాపీ హార్మోన్ల స్థాయుల్ని పెంచుకోవచ్చు.

**వారితో మాట కలిపితే..** ఉదయం ఉత్సాహంగా పని ప్రారంభించినా.. ఉన్నట్లుండి మధ్యలో మూడ్ పాడవడం, పనిపై ఆసక్తి తగ్గిపోవడం..వంటివి మనలో చాలా మందికి అనుభవమే! ఇలాంటప్పుడు ఒక్కోసారి ఇంటికెళ్లిపోవాలనిపిస్తుంటుంది. కానీ దానివల్ల ఆరోజు మనం పూర్తిచేయాల్సిన పనిలో మధ్యలోనే ఆగిపోతుంది. కాబట్టి ఇలాంటప్పుడు సానుకూల దృక్పథం నింపే వ్యక్తులతో మాట కలపడం మంచిదంటున్నారు నిపుణులు. మనం పనిచేసే బృందంలో మనతో స్నేహంగా, పాజిటివ్‌గాద మాట్లాడే సహోద్యోగి ఎవరో ఒకరు ఉండే ఉంటారు. వారితో కాసేపు మాట్లాడి చూడండి. వీలైతే మీ సమస్యను వారితో పంచుకోండి. వారిచ్చే సలహాలు మీ సమస్యకు పరిష్కారం చూపడమే కాదు. మీ మనసును పునరుత్తేజితం చేస్తాయి. ఇక ఆపై తిరిగి పని మొదలుపెడితే.. ఇక మీకు తిరుగే ఉండదు.



**పనే జీవితం కాకూడదు!** మన జీవితం ఎన్నో అంశాలతో ముడిపడి ఉంటుంది. అందులోపని కూడా ఒకటి. అయితే కొంతమంది పనే జీవితం భావిస్తారు. సమయమంతా దానికే కేటాయిస్తారు. ఆఫీస్ వేళలు ముగిసినా, ఆ రోజు పని పూర్తైనా.. ఇంకా అదే వాతావరణంలో గడపడం, అదనపు పని స్వీకరించడం వంటివి చేస్తుంఆరు. ఆ ఆసక్తి మొదట్లో కొంతవరకు ఆహ్లాదాన్ని పంచినా కొన్నాళ్లకు మనకు తెలియకుండానే మనలో ఒత్తిడి, ఆందోళనలకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. దీనివల్ల కూడా రోజంతా మనసుపై ప్రతికూల ప్రభావం పడుతుందింటు న్నారు. కాబట్టి పనికే అంకితమవకుండా. కాసేపు కుటుంబ సభ్యులతో కాలక్షేపం చేయడం, ఇంకా సమయం మిగిలితే మీకు ఆసక్తి ఉన్న అంశాలపై దృష్టి సారించడం వల్ల మనసు పునరుత్తేజితమవుతుంది. ఇటు కంటి పైనా ప్రతికూల ప్రభావం పసడకుండా జాగ్రత్తపడచ్చు.

# టెస్టు సిరీస్ భారత్ కైవసం

## 2-0తో క్లీన్‌స్వీప్

## బంగ్లాదేశ్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం



**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. 7 వికెట్ల తేడాతో పర్యాటక జట్టుపై జయభేరి మోగించింది. తద్వారా మంగళవారం జరిగిన రెండు మ్యాచ్ టెస్టు సిరీస్‌తో 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. ఫలితంగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ జట్టు అగ్రస్థానాన్ని మరింత పదిలపరచుకుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజనులో భాగంగా టీమిండియా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టులు ఆడింది. చెన్నై మ్యాచ్‌లో 280 పరుగులతో బంగ్లాను మొదటి టెస్టులో మట్టికరిపించి శుభారంభం అందుకున్న టీమిండియాను, ఐదు రోజుల పాటు జరగాల్సిన రెండో టెస్టుకు కాన్పూర్‌లో వరుణుడు వెంటాడాడు. వర్షం కారణంగా కాన్పూర్‌లోని గ్రీన్ పార్కు స్టేడియంతో తొలిరోజు కేవలం 35 ఓవర్లలో ఆట సాగగా, రెండు, మూడో రోజు ఒక్క బంతి కూడా పడకుండానే రెండు మ్యాచ్‌లు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో భారత్-బంగ్లా రెండో టెస్టు డ్రాగా ముగిసిపోతుందనుకునే సమయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆ అంచనాలను తల్లకిందులు చేస్తూ టీమిండియా బజ్‌బాల్ క్రికెట్‌ను తలదన్నే పార్ములాతో అద్భుతం చేసింది. వర్షం లేకపోవడం, మైదానం పొడిగా ఉండటంతో నాలుగో రోజును పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. కాగా బాంగ్లాదేశ్ సోమవారం తమ తొలి ఇన్నింగ్స్ స్కోరు 107/3ను మొదలుపెట్టగా, ఆది నుంచే భారత్ బౌలర్లు విజృంభించారు. బంగ్లాను 233 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత్ యువ పేసర్ ఆకాశ్ దీప్ బాంగ్లా ఓపెనర్లను ఔట్ చేయగా, పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రామా 3 వికెట్లు, మహ్మద్ సిరాజ్ 2 వికెట్లు కూల్చారు. స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్ 2 వికెట్లు, రవీంద్ర జడేజా 1 వికెట్‌ను దక్కించుకున్నారు. ఇక ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన రోహిత్ సేన ఆకాశమే హద్దుగా బంగ్లా బౌలింగ్‌ను చితకొట్టింది. సమయం లేదు మిత్రమా అన్నట్లుగా బజ్‌బాల్ క్రికెట్‌కే వణుకు పుట్టించే వేగంతో 50, 100, 200 పరుగుల మైలురాళ్లను దాటింది. వచ్చిన ప్రతీ బ్యాటరూ దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి జట్టు బౌలర్లపై వత్తిడి పెంచి వీలనైనన్ని పరుగులు పిండుకున్నారు. ఈ క్రమంలో 34.4 ఓవర్లలోనే 9 వికెట్లు నష్టానికి టీమిండియా 285 పరుగులు ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. బంగ్లాదేశ్ మీద 52 పరుగుల ఆధిక్యత సంపాదించింది. ఈ క్రమంలో బంగ్లా నాలుగో రోజే తమ రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టి సోమవారం నాటి ఆట పూర్తయ్యే సరికి రెండు వికెట్ల నష్టానికి 26 పరుగులు చేసింది. ఇక ఆఖరి రోజు ఆలస్యానికి తావిస్తే మొదటికే మోసం వస్తుందని భావించిన టీమిండియా ఆది నుంచే వికెట్ల వేట మొదలుపెట్టింది. నైట్ వాచ్‌మన్ మొమినుల్ హక్ 2 వికెట్లు తీసి శుభారంభం అందించగా, క్రీజులో పాతుకుపోయిన ఓపెనర్ షాద్‌మన్ ఇస్లాం 50 పరుగులు చేసే టప్పటికి ఆకాశ్ దీప్ పెవిలియన్‌కు పంపాడు. ప్రమాదికారిగా మారే అవకాశం ఉన్న ముష్ఫికర్ రహీం 37 పరుగుల వద్ద బుమ్రా ఔట్ చేశాడు. మొత్తంగా బుమ్రా, అశూ, జడ్డూ 3 వికెట్లు కూల్చగా, ఆకాశ్ దీప్ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. అంతా కలిసి రెండో ఇన్నింగ్స్‌లో బాంగ్లాదేశ్‌ను 146 పరుగులకే కుప్పకూల్చారు. దీంతో టీమిండియా తొలి న్నింగ్స్ మీద బంగ్లాదేశ్ ఆధిక్యం 94 పరుగులు కాగా, రోహిత్ సేన విజయ లక్ష్యంగా 95 పరుగులుగా మారింది. ఇక త్వరితగతిన మ్యాచ్‌ను ముగించాలని భావించిన టీమిండియా దూకుడుగానే ఛేంజింగ్ మొదలుపెట్టింది. దీంతో రోహిత్ శర్మ 8 పరుగులకే ఇనప్ష్కమించగా, యశస్వి జైస్వాల్ 51 పరుగులతో మరోసారి ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. శుభ్‌మన్ గిల్ 6 పరుగులకే పరిమితం కాగా, కోహ్లీ 29 పరుగులతో అజేయంగా నిలిచాడు. రిషబ్ పంత్ ఫోర్ బాది విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో డ్రా అవుతుందని అందరూ ఊహించిన ఈ మ్యాచ్ టీమిండియా పక్కా ప్రణాళికతో గెలుపొందింది.




## మురుగప్ప గోల్డ్ కప్ హాకీ విజేతగా ఇండియన్‌నరైల్వేస్

**ఢిల్లీ:** భారత్‌లో అతి పురాతన హాకీ టోర్నమెంట్‌లలో ఒకటైన ఎంసీసీ-మురుగప్ప గోల్డ్ కప్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియన్ రైల్వేస్ జట్టు టైటిల్ విజేతగా నిలిచింది. ఫైనల్లో రైల్వేస్ జట్టు 5-3 గోల్స్ తేడాతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జట్టుపై ఘన విజయం సాధించింది. 1901లో తొలిసారి మొదలైన ఈ టోర్నీ ఇప్పటి వరూ 95 సార్లు జరిగింది. ఈ నేపథ్యంలో జరిగిన తదుపరి టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఇండియన్ రైల్వేస్ తరపున యువరాజ్ వాల్మీకి 18వ, 58వ నిముషంలో రెండు గోల్స్ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోసించాడు. ముందుగా గుర్‌సామిబ్‌జిత్ సింగ్ 7వ నిముషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచి జట్టుకు శుభారంభమిచ్చాడు. రెండు నిముషాల వ్యవధిలోనే సిమ్రన్‌జ్యోత్ సింగ్ 9వ నిముషంలో ఫీల్డ్ గోల్ చేసి రైల్వేస్ ఆధిక్యాన్ని డబుల్ చేశాడు. తర్వాత కాసేపటికి యువరాజ్ చేసిన గోల్‌తో 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఎట్టకేలకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన ఆటగాడు తల్వీందర్ సింగ్ 23వ నిముషంలో చేసిన గోల్‌తో జట్టు కాతా తెరిచింది. ఆరు నిముసాల వ్యవధిలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను గుజిందర్ సింగ్ మలచడంతో రెండు క్వార్టర్లు ముగిసే సరికి ఇండియన్‌నఆయిల్ కార్పొరేషన్ 2-3తో ఇండియన్ రైల్వేస్ ఆధిక్యానికి గండికొట్టింది. అయితే మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే ముకుల్ శర్మ 35వ నిముషంలోను, చివరి క్వార్టర్‌లో యువరాజ్ చేసిన గోల్స్‌తో రైల్వేస్‌కు విజయం ఖాయమైంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తరపున రాజ్‌బిర్ సింగ్ 58వ నిముషంలో గోల్ చేసినా లభాం లేకపోయింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్‌కు మరో 2 కాంస్యాలు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్ యువ షూటర్లు పతకాల మోత మోగిస్తున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ షూటింగ్ పోటీల్లో మంగళవారం భారత్‌కు మరో రెండు కాంస్య పతకాలు దక్కాయి. ఇప్పటికే జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ యువ షూటర్లు 2 స్వర్ణ పతకాలు, ఒక కాంస్య పతకాన్ని గెలిచింది. తాజాగా మరో 2 కాంస్య పతకాలు భారత్ ఖాతలో జమ అయ్యాయి. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ యువ షూటర్లు గౌతమి భానోత్, అజయ్ మాలిక్ మూడో స్థానంలో నిలవడంతో వారు కాంస్య పతకాలను సంపాదించారు.

## ఆస్ట్రేలియా అండర్ 19ను మెరుగ్గా ఆరంభించిన ఇండియా

ఢిల్లీ: ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో తొలి అనధికారిక టెస్టును ఇండియా అండర్-19 టీమ్ మెరుగ్గా ఆరంభించింది. చెన్నైలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో 13 ఏండ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 47 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 81 పరుగులు చేశాడు. దీనికి తోడు బౌలర్లు మహ్మద్ ఇనాన్ 3/48, సమర్థ్ నాగరాజ్ 3/49తో సత్తా చాటారు. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన ఆస్ట్రేలియా 71.4 ఓవర్లలో 293 పరుగులు స్కోరుకే ఆలౌట్ అయింది. ఐడన్ ఒకొనో 61 పరుగులు, రిలీ కింగ్‌సెల్ 53 పరుగులు, క్రిస్టియన్ హోవె 48 పరుగులతో రాణించారు. తర్వాత బ్యాటింగ్‌కు ఇండియా 14 ఓవర్లలో 103 పరుగుల స్కోరుతో తొలి రోజు ఆటను ముగించింది. సూర్యవంశీతో పాటు, విహాన్ మల్హోత్ర బ్యాటింగ్‌లో 21 పరుగులతో క్రీజులో ఉన్నాడు.

## అన్‌క్యాప్డ్ కోటాలో సీనియర్లు


### కోట్లు కురిపిస్తున్న ప్లేయర్లు



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించిన మెగా వేలం త్వరలో జరగనుంది. కొత్త నిబంధనల మేరకు ఐపీఎల్ ఫ్రాంచైజీలు తమ టీముల్లోని ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు అనుమతినిచ్చింది. ఇందులో ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టిఎం) కలిసి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో క్యాప్డ్ ప్లేయర్లు, అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా ఆడటానికి అవకాశం కల్పించింది. 2021లో రద్దు చేసిన అన్‌క్యాప్డ్ ప్లేయర్ల విధానాన్ని ఈ ఐపీఎల్ సీజను నుండి మళ్లీ అమల్లోకి తెచ్చింది. ఇలా అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా వేలంలోకి వస్తే అటువంటి ఆటగాళ్లకు కనీసం కోటి రూపాయలుగా ఉంటుంది. గతఐదేళ్లుగా ఐపీఎల్ ఆడుతూ, ఆ సమయంలో టీమిండియాకు ఆడని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కాంట్రాక్ట్‌లోని ప్లేయర్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. ఈ రూల్ టీమిండియాలోని ఆటగాళ్లకు మాత్రమే వర్తిస్తుంది. ఇలా అటువంటి వారిలో లెజండరీ ఎంఎస్ ధోనితో పాటు, పలువురు ప్లేయర్లు కూడా అన్‌క్యాప్డ్ కోటాలో బరిలో దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ధోనీ చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. చెన్నైను ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిపాడు. చివరిసారిగా 2019లో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచ కప్ సెమీ ఫైనల్లో టీమిండియా తరపున ఆఖరి మ్యాచ్ ఆడాడు. తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పడంతో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించి ఐదేళ్లు దాటిపోయింది. ఈ క్రమంలో ధోనీని చెన్నై సూపర్ కింగ్స్ అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా రిటైన్ చేసుకోనుంది. అలాగే టిమిండియా పేసర్ మోహిత్ శర్మ ఐపీఎల్ సీజన్ 2023 నుండి గుజరాత్ టైటాన్స్‌స తరపున ఆడాడు. ఆ సీజనులో డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థి టీమ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు ముఖ్యంగా మోహిత్ వేసిన స్లో బంతులకు బ్యాటర్లు పెద్ద షాట్లను ఆడేందుకు ఇబ్బందిపడ్డారు. ఈ పేసర్ టిమిండియా తరపున 2015లో ఆడినా ఆ తర్వాత భారత్ జట్టు జెర్సీ ధరించ లేదు. ఇక రైట్ ఆర్మ్ పేసర్ సందీప్ శర్మ ఐపీఎల్‌లో గత కొన్నేళ్లుగా కీలకంగా రాణిస్తున్నాడు. కొత్త బంతిని స్వింగ్ చేసి ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తున్నాడు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన సందీప్ అదరగొట్టాడు. ఈ ప్లేయర్ కూడా టీమిండియాకు ప్రాతినిధ్యం వహించి ఐదేళ్లు దాటింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ సందీప్‌ను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా తీసుకోనుంది. టీమిండియా తరపున లెగ్ స్పిన్నర్ పీయూశ్ చావ్లా గత రెండు ఐపీఎల్ సీజన్లలో ముంబాయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే టిమిండియా తరపున 2012లో తన చివరి మ్యాచ్ ఆడాడు. ఇతరు కూడా అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కోటాలో బరిలో దిగనున్నాడు. కాగా ఆల్ రౌండర్ విజయ్ శంకర్ గుజరాత్ టైటాన్స్‌లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. 2019లో టీమిండియా తరపున చివరిసారిగా మ్యాచ్ ఆడాడు. తర్వాత అతడికి టీమిండియాలో చోటు దక్కలేదు. దాదాపు విజయ్ ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడి 5 ఏళ్లు దాటిపోయింది. దీంతో అతను గుజరాత్ అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కేటగిరి కింద ఉంచుకోనుంది.

## ఐటి నియామకాలు రెట్టింపు!

**ముంబై, అక్టోబర్ 1:** ఐటి రంగంలో తాజా నియామకాలు జోరందుకొనే అవకాశం ఉంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 100శాతం పెరిగే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎంట్రీ లెవల్‌లోనే 1,50,000 మందికిపైగా ఫ్రెషర్లను నియమించుకొనే అవకాశం ఉందని ఒక కథనంలో వెల్లడైంది. దీంతో పాటు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో ఐటి నిపుణులకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఐటీలో నియామకాలు రెట్టింపు అయ్యే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2000 తర్వాత అంత తక్కువగా ఫ్రెషర్ల నియామకాలు 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే జరిగాయని కథనం పేర్కొంది. అయితే 2024-25లో మాత్రం ఈ నియామకాలు జోరందుకున్నాయని, మరీ ముఖ్యంగా ఈ యేడాది మూడో త్రైమాసికం నుంచి నియామకాలు అధికంగా ఉండే అవకాశం ఉందన నివేదిక చెబుతోంది. దేశీయంగా ఐటి నియామకాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలోనే పెరిగాయి. చాలా త్రైమాసికాల తర్వాత వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ ఐటి దిగ్గజ సంస్థ యాక్సెంచర్ జూన్ - ఆగస్టు త్రైమాసికాల్లో ఇదే అత్యధికం అని తెలిపింది. ఐటి సంస్థ ఇన్ఫోసిస్ రెండేళ్లుగా ప్లేస్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న వెయ్యి మందికి పైగా అభ్యర్థులను ఆన్‌బోర్డింగ్ మెయిల్స్ పంపింది. యేడాది విరామం తర్వాత క్యాంపస్ నియామకాలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఇన్ఫోసిస్, విప్రో సంస్థలు వెల్లడించింది.



## పెట్రోల్‌పై రూ.15, డీజిల్‌పై రూ.12 లాభం!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గడంతో భారతీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు భారీగా లాభాలు పొందుతున్నాయి. కానీ చమురు వినియోగదారులకు మాత్రం ఆ మేరకు వెసులుబాటు ఇవ్వడం లేదు. ఇప్పటికే ఆహార ధరలు, ఇతర నిత్యావసరాల ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. క్రూడాయిల్ ధరలు తగ్గిన మేరకు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెట్రోల్‌పై లీటరుకు దాదాపు రూ.15, డీజిల్‌పై రూ.12చొప్పున లాభాలను ఆర్జిస్తున్నాయని ఇటీవల ఇక్రా నివేదికలో తెలిపింది. ముడి చమురు ధరలు తగ్గడమే ఇందుకు కారణమని పేర్కొంది. మార్చి 15, 2024లో పెట్రోల్, డీజిల్ లీటరుపై రెండు రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అప్పటి నుంచి క్రూడాయిల్ ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. కానీ అందుకు అనుగుణంగా చమురు ధరలు మాత్రం తగ్గించడం లేదు. దేశంలో ఇప్పటికే పెట్రోల్ లీటరుకు రూ.100, డీజిల్ రూ.90 పైనే ఉంది. ఈ ధరలు ద్రవ్యోల్బణంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి. రవాణా నుంచి విమానయానం వరకు, పరిశ్రమల నుంచి సరుకుల వరకు రోజువారీ అవసరాలను ప్రభావితం చేస్తున్నాయి.



## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

**ముంబై, అక్టోబర్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచగా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు దన్నుగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 84,257.17 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ, కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 84,648.40 పాయింట్ల వద్ద గరిష్టానికి తాకిన సూచీ, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొంది. చివరికి సెన్సెక్స్ 33.49 పాయింట్ల నష్టంతో 84,266.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 13.95 పాయింట్ల నష్టంతో 25,796.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.82గా ఉంది. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 70.77 డాలర్ల వద్ద ట్రేడయింది.



## ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఎఐఎక్స్ కనెక్ట్ విలీనం పూర్తి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థలైన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్-ఎఐఎక్స్ కనెక్ట్ విలీన ప్రక్రియ పూర్తయ్యింది. పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించింది. విలీనానికి కావాల్సిన నియంత్రణపరమైన ఆమోదాన్ని తెలిపింది. అక్టోబర్ 1 నుంచి ఎఐఎక్స్ కనెక్ట్ కింద నమోదైన విమానాలన్నీ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పేరుతో నడవనున్నాయి. విలీనం అనంతరం కార్యకలాపాలను పరిశీలిస్తామని డిజిసిఎ తెలిపింది. ప్రస్తుతం ఎయిరిండియా, విస్తారా విలీన ప్రక్రియ జరుగుతోందని డిజిసిఎ చీఫ్ విక్రమ్ దేవ్‌దత్ తెలిపారు. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, విస్తారా, ఎఐఎక్స్ కనెక్ట్ ఈ నాలుగూ టాటా గ్రూపునకు చెందిన విమాన సంస్థలే. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఎఐఎక్స్ కనెక్ట్‌ను, ఎయిరిండియాలో విస్తారాను విలీనం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ప్రస్తుతం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఎఐఎక్స్ కనెక్ట్‌లు రోజువారీగా సుమారు 400 విమాన సర్వీసులు నడుపుతున్నాయి. విలీన సంస్థలో సుమారు 6వేల మంది ఉద్యోగులు ఉంటారు. ఇక ఎయిరిండియాలో విస్తారా విలీన ప్రక్రియ నవంబర్ నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది.



# వాణిజ్యం


## అజాక్స్ ఇంజినీరింగ్ లిమిటెడ్ ఐపిఒ!

**ముంబై, అక్టోబర్ 1:** అజాక్స్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒకు రాబోతోంది. ఐపిఒని ఫ్లోట్ చేసేందుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి వద్ద ఇప్పటికే కంపెనీ డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తోన్న కంపెనీ తాజా ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కింద 2.28 కోట్ల షేర్లను విక్రయిస్తునట్లు తెలిసింది. అంటే ఐపిఒ నుంచి కంపెనీకి ఎలాంటి ఆదాయం అందుకోదు. కంపెనీ తన ఐపిఒను ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఏకకాలంలో లిస్టింగ్ చేయనుంది. ఈ ఒఎఫ్ఎస్‌లో కేద్రా కేపిటల్‌కు చెందిన 74,36,800 ఈక్విటీ షేర్లను విక్ర యించనుందని వెల్లడైంది. ఇదే క్రమం లో ఆఫర్ ఫర్ సేల్ కింద వాటాలు విక్రయిస్తున్న వారి జాబితాను పరిశీలిస్తే, 28,60,170 ఈక్విటీ షేర్లను కృష్ణస్వామి విజయ్, కళ్యాణి విజయ్ విక్రయించనున్నారు. జాకబ్ జిటెన్ జాన్ ద్వారా 22,88,136 ఈక్విటీ షేర్లు, జాకబ్ హాన్సెన్ ఫ్యామిలీ ట్రస్ట్ 60,06,357 ఈక్విటీ షేర్లు, సుసీ జాన్ ద్వారా 14,30,085 ఈక్విటీ షేర్లను విక్రయిస్తున్నాయి. అజాక్స్ ఇంజినీరింగ్ కంపెనీ 1992లో ప్రారంభించబడింది. కంపెనీ సెల్ఫ్ లోడింగ్ కాంక్రీట్ మిక్సర్లు, కాంక్రీటు ఉత్పత్తికిబ్యాచింగ్ ప్లాంట్లు, కాంక్రీటు రవాణా కోసం ట్రాన్సిట్ మిక్సర్‌లు, బూమ్‌పంపులు, కాంక్రీట్ పంపులు పరికరాల తయారీవిక్రయంలో ఉంది. కాంక్రీట్‌ను ఉంచడానికి ఆటోమేటెడ్-చోదక బూమ్ పంపులు, కాంక్రీటు వేయడానికి స్లిప్-ఫారమ్ పేవర్‌లు, కాంక్రీటును డిపాజిట్ చేయడానికి 3డి కాంక్రీట్ ప్రింటర్లు కూడా కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఉన్నాయి. ప్రముఖ కాంక్రీట్ పరికరాల తయారీ సంస్థకు కర్ణాటకలో నాలుగు అసెంబ్లింగ్, తయారీ సౌకర్యాలు కలిగి ఉన్నాయి.




## వీటికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి: గడ్కరీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నాగ్‌పూర్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విదర్భలో పెట్టుబడులు పెట్టవలసిన అవసరాన్ని గురించి వివరించారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు లేకపోవడం వల్ల రూ.500 కోట్ల నుంచి రూ.1000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్న పెట్టుబడిదారులు లేకపోవడాన్ని పేర్కొన్నారు. జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియాలో 35శాతం వాటాను కలిగి ఉన్న సజ్జన్ జిందాల్ ఇటీవల తన నివాసాన్ని సందర్శించినట్లు గడ్కరీ పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కుల ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని తాను చెప్పినట్లు వెల్లడించారు. వ్యాపారాలకు ప్రభుత్వ రాయితీల సమస్యను ప్రస్తావిస్తూ, పారిశ్రామికవేత్తలు కూడాకొంత ఓపికతో ఉండాలని గడ్కరీ చెప్పారు. లడ్కీ బహిన్ యోజన కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉన్నందున పెట్టుబడిదారులు తమ సబ్సిడీ చెల్లింపును అందుకోవడానికి కొంత సమయం ఎదురుచూడాల్సి ఉంటుందని అన్నారు. కాబట్టి విదర్భలోని వ్యాపారులు, తమ వ్యాపారాలను స్వతంత్రంగా చేసుకోవాలని, ప్రభుత్వాల మీదే పూర్తిగా ఆధారపడకూడదని సలహా ఇచ్చారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.